www.trinetnews.com
# త్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
సంపుటి 01 సంచిక 29 ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు ఆదివారం సెప్టెంబర్ 06, 2026 పేజీలు:12 వెల.10/-

కాంగ్రెస్‌లో కీలక మార్పులు.. పలు రాష్ట్రాలకు కొత్త ఇన్‌చార్జ్‌లు



2లో

ఏపీ పెన్షనర్ల ఆరోగ్య సేవల సమన్వయ సమావేశం



12

## కల్వకుంట్ల కుటుంబమా..
# కాసోక్కండి
### బీఆర్ఎస్ తెలంగాణను బందిపోట్లలా దోచుకుంది

- బీఆర్ఎస్ ఎగవేసిన ?36 వేల కోట్లు రైతులకు వేశాం
- ఏడాదిలో 70 వేల ఉద్యోగాల భర్తీ
- 1.06 కోట్ల రేషన్ కార్డులు ఇచ్చాం
- 3.48 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ
- రేవంత్ ఉన్నంతకాలం బీఆర్ఎస్ ఎదగనివ్వం
- కేసీఆర్ అసెంబ్లీకి రావాలి.. లేదంటే రాజీనామా చేయాలి
- గజ్వేల్‌లో తేల్చుకుందాం: సీఎం సవాల్
- సిరిసిల్ల, సిద్దిపేటలో కాంగ్రెస్ గెలుస్తుంది
- వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 90--117 సీట్లు: రేవంత్



**నకిరేకల్:**
బీఆర్ఎస్ అన్ని రకాలుగా రాష్ట్రాన్ని ముంచి గద్దె దిగిపోయిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ప్రజా ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న వారి చరిత్రను ప్రజలు గమనించాలని కోరారు. నల్గొండ జిల్లా నకిరేకల్‌లో వివిధ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. 100 పడకల ఆస్పత్రిని సీఎం ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని రాజీవ్‌గాంధీ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

**బందిపోట్లలా తెలంగాణను దోచుకున్నారు**
"బీఆర్ఎస్ నేతలు తెలంగాణను బందిపోటుల్లా దోచుకున్నారు. ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులు అనేక రకాలుగా మోసపోయారు. చివరి విడత రైతు భరోసా నిధులు వేయకుండానే గద్దె దిగిపోయారు. బీఆర్ఎస్ ఎగవేసిన రూ.36వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం. మా ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో 70వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. నల్గొండ జిల్లాకు మూడు ఎమ్మెల్సీ పదవులు ఇచ్చాం. కేసీఆర్ సీఎం అయితే వారి కుటుంబసభ్యులకు పదవులు ఇచ్చారు. మా ప్రభుత్వంలో ఉద్యమకారుల పిల్లలకు ఇచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 1.06 కోట్ల రేషన్‌కార్డులు ఇచ్చాం. 3.48 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం. బీఆర్ఎస్ కార్యకర్తలకూ వాటిని అందిస్తున్నాం. వారి ఇళ్లలో ఉచిత కరెంట్ వస్తోందంటే మా ప్రభుత్వం కృషి కాదా?మేం ఇచ్చిన రైతుభరోసా నిధులను ఎవరైనా బీఆర్ఎస్ కార్యకర్తలు తీసుకోలేదా?పేదలకు సహాయం చేసినందుకు ఇందిరమ్మ పాలన పోవాలా?"

**కేసీఆర్ సభకు రావాలి.. లేదంటే రాజీనామా చేయాలి**
"సంపాదన పోయిందని బావ, బామ్మర్ది ఏడుస్తున్నారు. నాకు చదువు లేదని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు.

2లో




## 'ధురంధర్' కాకపోయినా.. 'ధూమ్' మచాయియా హై: మోదీ

- జెన్ జీని ఆకట్టుకున్న మోదీ స్పీచ్
- ఎస్ఆర్‌సీసీ పూర్వ విద్యార్థులు ప్రత్యేకం
- ప్రతి రంగంలో ఎస్ఆర్‌సీసీ ప్రతిభావంతులు
- 2013 ప్రసంగం ఇప్పటికీ ప్రభావం చూపుతోంది
- అప్పుడూ చెప్పింది.. ఇప్పటికీ ఆచరణలో పెట్టా: మోదీ
- దేశం కోసం సంపూర్ణ అంకితభావం
- పాక్ దుస్సాహసానికి సైన్యంతో సమాధానం
- ఉగ్రవాదులపై భారత సైన్యం దూకుడు
- జమ్మూకశ్మీర్ నుంచి ఈశాన్యం వరకు శాంతి
- మావోయిస్టు ఉగ్రవాదం వెన్ను విరిచాం
- భారత్ విధాన చైతన్యంపై ప్రపంచం దృష్టి

**న్యూఢిల్లీ:**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి జెన్ జీని ఆకట్టుకునేలా ప్రసంగించారు. శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ (ఎస్ఆర్‌సీసీ) శతాబ్ది వేడుకల్లో శనివారం మోదీ పాల్గొని మాట్లాడారు. "ధురంధర్ కాకపోయినా, ధూమ్ మాత్రం మచాయియా హై" అని అన్నారు. ప్రతి రంగంలోనూ ఎస్ఆర్‌సీసీ పూర్వ విద్యార్థులు తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని చెప్పారు "ఎస్ఆర్‌సీసీ పూర్వ విద్యార్థులు కూడా చాలా ప్రత్యేకమైనవారు. మీ భాషలో చెప్పాలంటే, ఇక్కడి పూర్వ విద్యార్థులు ఒరిజినల్ గ్యాంగ్ సభ్యులు. వారు ఎస్ఆర్‌సీసీ పేరును ప్రపంచవ్యాప్తంగా చాటారు. వివిధ రంగాల్లో తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. మన అరుణ్ జైట్లీ జీ ఇక్కడ చదువుకున్నారు. ఆయనతో జరిగిన సమావేశాల్లో బహుశా ఎస్ఆర్‌సీసీ రోజులకు సంబంధించిన ఒక సంఘటనను చెప్పని సమావేశం ఉండేది కాదు.

2లో



## జమ్మూకశ్మీర్‌లో లష్కరే కమాండర్ హతం

పాకిస్థాన్ కేంద్రంగా పని చేస్తున్న నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తయ్యిబా కమాండర్ ను జమ్మూకశ్మీర్‌లో భద్రతాబలగాలు మట్టుబెట్టాయి. కొంతకాలంగా ఉగ్రవాది యాసిర్ కదలికలపై నిఘా పెట్టిన భద్రతా బలగాలు శుక్రవారం యూస్‌మార్గ్ లో అతడిని గుర్తించాయి.

2లో



## కాగితం రంగు మారితే.. ఆహారం నాణ్యత మారినట్టే!

'స్మార్ట్ ఫ్రెష్‌నెస్' స్టిక్కర్‌పై పరిశోధనలు

పాలు, పెరుగు, పనీర్, మాంసం, చేపలు, పండ్లు, వండిన ఆహారం... ఏదైనా సరే నిల్వ ఉండే కొద్దీ వాటిలో జీవ రసాయన మార్పులు జరుగుతాయి. సూక్ష్మజీవులు

## కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్లే
## విస్తరణపై ఢిల్లీలో చర్చ జరగలేదు




మిగతాది 2లో

- ఎప్పుడు విస్తరించాలో సీఎం రేవంత్ ఇష్టమే
- సురేఖను కాపాడేందుకు తీవ్రంగా ప్రయత్నించాం
- సురేఖ విషయంలో ఏఐసీసీ ఒప్పుకోలేదు
- సురేఖ, చిన్నారెడ్డి అంశాలపైనే ఢిల్లీలో చర్చ
- మంత్రి పదవిపై ప్రచారం.. అవన్నీ ఊహాగానాలే
- రాబోయే 100 రోజులు బీసీ హక్కుల గర్జన
- కుల సర్వేను శాస్త్రీయంగా నిర్వహించాం
- బీసీ హక్కుల కోసం ఉద్యమం: మహేష్ గౌడ్
- బీసీల అంశంపై బీజేపీ నేతలు స్పందించాలి: పొన్నం
- ఓబీసీల జనాభాను ఎందుకు లెక్కించడం లేదు?

## మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అనుచరులపై అథ్లెట్ ఫిర్యాదు

**హైదరాబాద్:**
మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్‌పై ఆరోపణలు చేసిన అంతర్జాతీయ అథ్లెట్ తక్కళ్లపల్లి ప్రతిభ శుక్రవారం బంజారాహిల్స్ పోలీసులను ఆశ్రయించారు.



2లో..



## రెవెన్యూ వ్యవస్థ క్షీణించింది: రామచందర్‌రావు

- 22ఏ జాబితాలో లక్షల ఎకరాల భూములు
- భూములు తొలగించాలంటే 30% కమీషన్?
- భూభారతిలో అవినీతి, అక్రమాలు: బీజేపీ ఆరోపణ
- 22ఏ భూములను తక్షణమే తొలగించాలి
- హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి
- లేకుంటే పెద్దఎత్తున ఆందోళన
- కాంగ్రెస్, బీఆర్ఎస్ దొందూదొందే
- కాంగ్రెస్ ప్రజల్లో విశ్వాసం కోల్పోయింది
- తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తుంది

2లో



## ఎవరినిపడితే వారిని భాజపాలోకి చేర్చుకోం: మురళీధర్‌రావు

**హైదరాబాద్:**
మాజీ మంత్రి కొండా సురేఖ (ఖశీఅఝ ాబతీవఎక్షు)ను భాజపాలో చేర్చుకుంటారనే ప్రచారంపై ఆ పార్టీ సీనియర్ నేత మురళీధర్‌రావు స్పందించారు. ఎవరినిపడితే వాళ్లను పార్టీలో చేర్చుకోబోమని వ్యాఖ్యానించారు. "కాంగ్రెస్‌లో సంక్షోభం ప్రారంభమైంది. దాన్ని పక్కదారి పట్టించేందుకే ఇలాంటి కథనాలు వస్తున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం భాజపానే" అని మురళీధర్‌రావు అన్నారు.

## భూములు దోచుకోవడానికే 22ఏ: కిషన్‌రెడ్డి

- రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం భూములు అమ్మడమే
- 60 లక్షల ఎకరాలకు పైగా 22ఏలో పెట్టారు
- అనుమతులున్న భూములకూ 22ఏ సెగ
- 22ఏ పేరుతో ప్రజల భూములపై కన్ను
- కమీషన్ల కోసమే నిషేధిత జాబితా: కిషన్‌రెడ్డి
- బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్: కేంద్ర మంత్రి
- రాష్ట్రాన్ని రియల్ ఎస్టేట్ సంస్థగా మార్చారు
- 22ఏలోని పేదల భూములు తొలగించాలి
- దోచుకున్న ప్రతి రూపాయి వసూలు చేస్తాం
- 22ఏపై ఇంటింటికీ వెళ్లి పోరాటం చేయాలి



2లో..

**హైదరాబాద్:**
రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం భూములు అమ్మడమేనని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. మాజీ సీఎం కేసీఆర్ మాదిరిగానే ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి సైతం భూములను అమ్మే ప్రయత్నం

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసే రోజులు దగ్గర్లో ఉన్నాయి: కేటీఆర్



**కరీంనగర్:**
కేసీఆర్ రాజీనామాకు కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారని.. తెలంగాణ తెచ్చిన ఆయన రాజీనామా చేయాలా? అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. కరీంనగర్‌లోని డా.బి.ఆర్ అంబేడ్కర్ స్టేడియంలో నిర్వహించిన యువ సమరభేరీ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఒక్క మంత్రిని బర్తరఫ్ చేయడం కాదని.. కాంగ్రెస్ ప్రభుత్వాన్నే ప్రజలు బర్తరఫ్ చేసే రోజులు దగ్గరలో ఉన్నాయని పేర్కొన్నారు. "నిరుద్యోగులను కాంగ్రెస్ నిండా ముంచింది. ఈ ప్రభుత్వ పాలనలో విజన్ కాకుండా విధ్వంసమే ఉంది. ఉద్యోగాలు అడిగితే ఇబ్బందులకు గురిచేస్తున్నారు. నోటిఫికేషన్ గురించి అడిగితే లూటిఫికేషన్ చేస్తున్నారు" అని కేటీఆర్

## తీజ్ వేడుకల వివాదం.. జేఎన్టీయూహెచ్‌లో కర్రలతో దాడులు

- ఇరువర్గాలుగా విడిపోయిన విద్యార్థులు
- పరస్పర దాడులు.. పలువురికి గాయాలు



2లో..

**హైదరాబాద్:**
జేఎన్టీయూహెచ్‌లో గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత విద్యార్థులు రెండు వర్గాలుగా విడిపోయి కర్రలతో కొట్టుకున్నారు. హాస్టల్ గదుల్లో దాక్కున్న విద్యార్థులను తలుపులు విరగ్గొట్టి లోపలికి వెళ్లి దాడి చేశారు. బుధవారం రాత్రి తీజ్ వేడుకల్లో మధ్య తలెత్తిన వివాదంతో విద్యార్థులు రెండు వర్గాలుగా విడిపోయారు. ఓ విద్యార్థి మరో విద్యార్థిని ప్రవర్తన మార్చుకోవాలని చెప్పడంతో వారిద్దరి మధ్య తోపులాట జరిగింది. వీరికి మిగతా విద్యార్థులు సర్ది చెప్పి పంపించారు.

# భూములు దోచుకోవడానికే 22ఏ: కిషన్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి
చేస్తున్నట్లు దుయ్యబట్టారు. నిషేధిత భూసమస్యలపై ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద భాజపా ఆధ్వర్యంలో చేపట్టిన మహాధర్నాలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. "కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చి దోచుకుంటోంది. భూములు దోచుకోవడానికే 22ఏ తీసుకొచ్చారు. 22ఏ కింద తమ భూములు ఉన్నాయని చాలామందికి తెలియదు. ధరణి పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలా దోచుకుందో అందరికీ తెలుసు. రాష్ట్రాన్ని స్థిరాస్తి వ్యాపారంగా మార్చారు. అన్ని రకాల అనుమతులు ఉన్న భూములను 22ఏ జాబితాలో పెట్టారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం భూములు అమ్మడమే. భూములు అమ్మకపోతే ప్రభుత్వం నడవలేని పరిస్థితి ఉంది.
వక్ఫ్‌భూములపై తప్ప అన్ని భూములపై సీఎం రేవంత్ కన్నేశారు. రాష్ట్రాన్ని ఆర్ఆర్ రియల్ ఎస్టేట్ సంస్థగా మార్చారు. ఉద్యోగులకు జీతాలు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వలేని పరిస్థితికి తెచ్చారు. 60 లక్షల ఎకరాలకు పైగా భూమిని 22ఏలో పెట్టారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రజాస్వామ్యం ఉందా?కాంగ్రెస్ నాయకులను, అధికారులను హెచ్చరిస్తున్నా.. మీరు దోచుకున్న ప్రతి రూపాయి వసూలు చేసి ప్రజలకు పంచుతాం. బీఆర్ఎస్ మాదిరిగా కాంగ్రెస్ కూడా 30 శాతం కమీషన్ అడుగుతోంది. కమీషన్ల కోసమే ప్రజల భూములను నిషేధిత జాబితాలో పెట్టారు. రానున్న రోజుల్లో 22ఏపై ఇంటింటికీ వెళ్లాలి.. రేవంత్ ప్రభుత్వంపై పోరాటం చేయాలి. 22ఏలో పెట్టిన పేదల భూములను తొలగించాలి" అని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.
భూభారతి, 22ఏ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, అక్రమాలకు పాల్పడిందని ఆరోపిస్తూ హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మాట్లాడుతూ.. "తెలంగాణలోని లక్షలాది ఎకరాల భూమిని 22ఏ నిషేధిత జాబితాలో చేర్చారు. పేద, మధ్యతరగతి ప్రజల భూములను చేర్చడంతో వారు అల్లాడిపోతున్నారు. నిషేధిత జాబితాలో నుంచి భూమి తీసేయాలంటే 30 శాతం కమీషన్ అడుగుతున్నారు. రెవెన్యూ వ్యవస్థ మొత్తం క్షీణించిపోయింది. ఈ వ్యవహారంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి.
కాంగ్రెస్, బీఆర్ఎస్ దొందూదొందే. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ కుటుంబం దోచుకుంది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి బ్రదర్స్ దోచుకుంటున్నారు. 22ఏ నిషేధిత జాబితాలో చేర్చిన భూములను తక్షణమే తొలగించాలి. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తాం. కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో విశ్వాసం కోల్పోయింది. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తుంది" అని అన్నారు. నిరసన కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు రామారావు పటేల్, కాటిపల్లి వెంకట రమణారెడ్డి, పైడి రాకేశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య పాల్గొన్నారు.

# కాగితం రంగు మారితే.. ఆహారం నాణ్యత మారినట్టే!

మొదటిపేజీ తరువాయి
పెరగడంతో ప్రొటీన్లు, కొవ్వులు, కార్బోహైడ్రేట్లు విచ్ఛిన్నమవుతాయి. మన కంటితో గుర్తించేసరికి ఆహారం నాణ్యత కోల్పోతుంది. వాటిని తింటే అనారోగ్య సమస్యలు చుట్టుముడతాయి. మరి ఆహారం నాణ్యతను గుర్తించేదెలా? దీనికోసం 'స్మార్ట్ ఫ్రెష్‌నెస్' స్టిక్కర్ అందుబాటులోకి వస్తోంది. ఈ సాంకేతికతపై ప్రస్తుతం పరిశోధనలు జరుగుతున్నాయి. ఎర్ర క్యాబేజీ ద్రావణం, వడపోత కాగితం లేదా సెల్యులోజ్ కాగితం ఉంటే చాలు.. ఆహార పదార్థాల నాణ్యతను తెలుసుకునే అవకాశాలున్నాయి.

**ఎలా సాధ్యమంటే...**
రైతు బజార్లు, సూపర్‌మార్కెట్లలో ఎర్ర క్యాబేజీ దొరుకుతుంది. దాన్ని శుభ్రంగా కడిగి.. నాలుగైదు పొరలు తీసుకోవాలి. ఒక గిన్నెలో శుద్ధమైన నీరు (డిస్టిల్డ్ వాటర్), సిట్రిక్ ఆమ్లం వేసి కలపాలి. తర్వాత నాలుగు పొరల ఎర్ర క్యాబేజీ ఆకులను వేయాలి. కొద్దిసేపటి తర్వాత ఆ పొరలను తీసేస్తే.. ఆంథోసైనిన్ అనే రసాయనం గిన్నెలో ఉంటుంది. ఈ రసాయనాన్ని ఒక సీసా లేదా గాజు గ్లాసులో నిల్వ చేసుకోవాలి. అనంతరం ఒక సెల్యులోజ్ పేపర్ లేదా బయో డీగ్రేడబుల్ పాలిమర్లను తీసుకుని ఆ రసాయనంలో ముంచాలి. అనంతరం పనీర్ సహా ఆహార పదార్థాలపై పెడితే చాలు. వాటి నాణ్యతను 'స్మార్ట్ ఫ్రెష్‌నెస్' స్టిక్కర్ కొద్ది నిమిషాల్లో చెప్పేస్తుంది. అదెలా అంటే...

తాజాగా ఉన్న పదార్థమైతే... స్టిక్కర్ పసుపు/ఆకుపచ్చ రంగుగా మారుతుంది.
నాణ్యత తగ్గుతున్న దశకు వెళ్తుంటే... స్టిక్కర్ నారింజ/గులాబీ రంగుకు మారుతుది.
పాడవుతున్న స్థితికి చేరుకుంటుంటే.... స్టిక్కర్ ఎరుపు రంగు/ముదురు రంగుకు మారుతుంది.
చైనాలోని పలు రాష్ట్రాల్లో 'స్మార్ట్ ఫ్రెష్‌నెస్' స్టిక్కర్లను వ్యాపారులు వినియోగిస్తున్నారు. భవిష్యత్తులో వీటిని సెల్‌ఫోన్‌కు అనుసంధానం చేయడం ద్వారా ఆహార పదార్థాల నాణ్యతను గుర్తించేందుకు వీలుంటుంది. ఈ స్టిక్కర్ ప్రయోజనాలను వంటగదుల్లోకి కూడా తీసుకెళ్లాలని పరిశోధకులు ప్రయత్నాలు చేస్తున్నారు.

**వ్యర్థాలను తగ్గించడమే లక్ష్యం...**
మన ఇంట్లో రెండు, మూడురోజులు నిల్వఉన్న పండ్లు, బ్రెడ్లు, ఆహార పదార్థాలను చాలామంది పారేస్తున్నారు. పండ్లు, బ్రెడ్లు పాడుకావు కదా అని మరికొందరు నాణ్యత లేనివాటిని తింటున్నారు. ఈ రెండిటినీ బ్యాలెన్స్ చేసేందుకు శాస్త్రీయంగా ధ్రువీకరించిన 'స్మార్ట్ ఫ్రెష్‌నెస్' స్టిక్కర్ పనిచేస్తుంది. ఆహారపదార్థాలపై దీన్ని అతికించిన కొద్ది నిమిషాలకే బాగుందా? పాడవబోతుందా?అని చెప్పేస్తుంది. ఆహారం సురక్షితమని తుది నిర్ధారణ చేసే పరికరంగా ఈ స్టిక్కర్‌ను పరిగణించకూడదు. ఒక

# తీజ్ వేడుకల వివాదం.. జేఎన్టీయూహెచ్‌లో కర్రలతో దాడులు

మొదటిపేజీ తరువాయి
ఈ క్రమంలో గురువారం అర్ధరాత్రి దాటిన తర్వా గౌతమి, మంజీరా హాస్టళ్ల వద్ద విద్యార్థులు పెద్ద ఎత్తున చేరి పరస్పర దాడులకు తెగబడ్డారు. దీంతో మిగతా విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ వేరే హాస్టళ్ల గదులకు వెళ్లిపోయారు. వర్సిటీ సిబ్బంది సమాచారంతో కేపీహెచ్‌బీ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఘర్షణలో గాయపడిన విద్యార్థులను ఆస్పత్రికి తరలించారు. శుక్రవారం ఎటువంటి అవాంఛనీయమైన ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఘర్షణకు కారకులైన విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకుంటామని జేఎన్టీయూహెచ్ ప్రిన్సిపాల్ జీవీ నరసింహారెడ్డి చెప్పారు.

**విచారణ చేస్తున్నాం: డీసీపీ**
జేఎన్టీయూహెచ్‌లో గొడవకు కారణమైన ఇరువర్గాల విద్యార్థులపై కేసులు నమోదు చేయడంతో పాటు పలువురిని అదుపులోకి తీసుకున్నట్లు కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ తెలిపారు. శుక్రవారం ఏసీపీ రవికిరణ్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్‌తో కలిసి వివరాలు వెల్లడించారు. వర్సిటీలో ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందన్నారు. యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్, హాస్టల్ నిర్వాహకులను, ఇతర సిబ్బందితో విచారణ చేపట్టినట్టు తెలిపారు. ర్యాగింగ్ కారణంగా గొడవ జరిగిందనే విషయం వాస్తవం కాదన్నారు.

**కేసులు ఇలా..**
కాట్రావత్ నవీన్ నాయక్ ఫిర్యాదు మేరకు రాజు, ఆనంద్, వసంత్, దుర్గా ప్రసాద్, ఆదిత్య, సాగర్‌లపై పోలీసులు కేసులు నమోదు చేశారు. అదే విధంగా వసంత్‌నాయక్ ఫిర్యాదు మేరకు నవీన్ నాయక్, ప్రశాంత్, సందీప్, ఇస్మాయిల్, వెంకట్, చక్రి, సాత్విక్, ప్రకాష్‌లపై కేసులు నమోద య్యాయి. పోలీసుల విధులకు ఆటంకం కలిగించారంటూ కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు ప్రశాంత్, సందీప్, పూజిత్, రాజేబ, సన్నీ, ఇస్మాయిల్, ఇమ్మాన్యుయేల్‌లపై కేసులు నమోదు చేశారు.

# 'ధురంధర్' కాకపోయినా.. 'ధూమ్' మచాయా హై: మోదీ

మొదటిపేజీ తరువాయి
కొన్నిసార్లు నాకు విసుగు వచ్చేది. ఎందుకంటే ఆయన అదే సంఘటనను పదేపదే చెప్పేవారు. ఇప్పటికీ నా బృందంలో ఉన్న సంజీవ్ సన్యాల్ ఎస్ఆర్‌సీసీ పూర్వ విద్యార్థే. ఇక్కడ చదువుకున్న మరెంతో మంది సహచరులు మనతో ఉన్నారు. ఎస్ఆర్‌సీసీ నుంచి ఆర్థిక రంగానికి చెందినవారు మాత్రమే వచ్చినట్లు కాదు. కళాకారుల నుంచి రాజకీయ నాయకులు, న్యాయవాదులు, న్యాయమూర్తుల వరకు ప్రతి రంగానికి చెందినవారు ఇక్కడి నుంచి వెలుగులోకి వచ్చారు.

గత కొన్ని రోజులుగా ఈ కార్యక్రమం గురించి విస్తృతంగా చర్చ జరిగింది. ముఖ్యంగా నా 2013 ప్రసంగం గురించి మాట్లాడుకున్నారు. ప్రజలు దానిని గుర్తు చేసుకున్నారు, మళ్లీ విన్నారు, మళ్లీ చదివారు. కొత్త తరానికి చెందినవారు కూడా దానిని మరోసారి చూసి ఉండవచ్చు. ఒక విధంగా చెప్పాలంటే, ఆ ప్రసంగం ఒక అలను సృష్టించింది. ఒక అల ఉప్పొంగి వెళ్లింది. ఇప్పటికీ, 13–14 ఏళ్ల తర్వాత కూడా, ఆ సమావేశం, ఆ ప్రసంగం ప్రభావం కొనసాగుతోంది" అని అన్నారు.

**2013లో అలా ఉండేది.. మీకు తెలియదు**
గతంలోని విషయాలను నరేంద్ర మోదీ చెప్పారు. "2013లో మీ సీనియర్లు ఇక్కడ కూర్చున్నారు. ఆ సమయంలో నేను ముఖ్యమంత్రిగా ఉన్నాను. అయితే దేశంలోని ప్రధాన ప్రతిపక్ష పార్టీలో సభ్యుడిగా కూడా ఉన్నాను. అప్పటి కేంద్ర ప్రభుత్వంపై సుదీర్ఘంగా, తీవ్రంగా దాడి చేస్తానని, ఆరోపణల వర్షం కురిపిస్తానని బహుశా ప్రజలు ఆశించి ఉంటారు. కానీ నేను ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ, అప్పటి ప్రభుత్వాన్ని విమర్శించినప్పటికీ, ఆ వేదికను ఆ ఉద్దేశం కోసం ఉపయోగించలేదు. ఒక దార్శనికతను వివరించాను. సానుకూలంగా మాట్లాడాను. అప్పుడు నేను చెప్పినదంతా నా నమ్మకం. ఆ ఆలోచనలు, కలలను నేను ఎప్పుడూ ఆచరణలో పెట్టాను. ఆ మార్గంలోనే కొనసాగాను. దేశానికి నా సంపూర్ణ అంకితభావాన్ని కొనసాగించాను. దేశం కోసం జీవించాలనే తపనను కలిగి ఉన్నాను. ఆ సమయంలో మీలో చాలామంది పాఠశాలలో ఉండి ఉండవచ్చు. కానీ ఈ రోజు మీరు ఇంటర్నెట్‌లోకి వెళ్లి 2013లో, ఆ కాలానికి సమీపంలోని రోజుల్లో వచ్చిన వార్తలను చదివితే, అప్పటి పరిస్థితి ఎలా ఉండేదో మీకు అర్థమవుతుంది" అని అన్నారు.

**పాకిస్థాన్ ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే..**
ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేస్తున్నవారు ఇప్పుడు వెనకడుగు వేస్తున్నారని మోదీ అన్నారు. "పాకిస్థాన్ ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే, భారత సాయుధ దళాలు వారి భూభాగంలోకి ప్రవేశించి దాడి చేస్తున్నాయి. జమ్మూకశ్మీర్ నుంచి ఈశాన్య రాష్ట్రాల వరకు శాంతి పెరిగింది. మావోయిస్టు ఉగ్రవాదం, నక్సలిజం వెన్ను విరిచాం. ఒకప్పుడు భారత విధాన స్తబ్ధత గురించి ఆందోళన చెందిన ప్రపంచం.. ఈ రోజు భారత విధాన చైతన్యం గురించి మాట్లాడుతోంది" అని అన్నారు.

# కాంగ్రెస్‌లో కీలక మార్పులు.. పలు రాష్ట్రాలకు కొత్త ఇన్‌చార్జ్‌లు

కాంగ్రెస్ పార్టీ పలు రాష్ట్రాల సంస్థాగత బాధ్యతల్లో కీలక మార్పులు చేసింది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌గా పీవీ మోహన్, మహారాష్ట్ర ఇన్‌చార్జ్‌గా సిరివెళ్ల ప్రసాద్, పంజాబ్ ఇన్‌చార్జ్‌గా సచిన్ పైలట్, అస్సాం ఇన్‌చార్జ్‌గా భూపేష్ బఘేల్, ఛత్తీస్‌గఢ్ ఇన్‌చార్జ్‌గా సుఖ్‌దేవ్ భగత్ నియమితులయ్యారు. పంజాబ్‌లో భూపేష్ బఘేల్ స్థానంలో సచిన్ పైలట్‌ను నియమించడం ప్రాధాన్యత సంతరించుకుంది.
సచిన్ పైలట్ రాజస్థాన్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత. కేంద్ర మంత్రిగా, రాజస్థాన్ పీసీసీ అధ్యక్షుడిగా, ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఇప్పటివరకు ఛత్తీస్‌గఢ్ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా ఉన్న ఆయనకు తాజాగా పంజాబ్ బాధ్యతలు అప్పగించారు.
భూపేష్ బఘేల్ ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. పంజాబ్



ఇన్‌చార్జ్‌గా పనిచేసిన ఆయనకు తాజాగా అస్సాం బాధ్యతలు అప్పగించారు. 2026 అస్సాం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ సీనియర్ పరిశీలకుడిగానూ వ్యవహరించారు.
పీవీ మోహన్ కర్ణాటకకు చెందిన కాంగ్రెస్ నేత. AICCలో కీలక సంస్థాగత బాధ్యతలు నిర్వహించారు. గతంలో కేరళ, లక్షద్వీప్ వ్యవహారాల బాధ్యతలు చూశారు. సిరివెళ్ల ప్రసాద్ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కాంగ్రెస్ నేత కాగా, AICC కార్యదర్శిగా జార్ఖండ్ వ్యవహారాల్లో పనిచేశారు. సుఖ్‌దేవ్ భగత్ ఝార్ఖండ్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత. గతంలో లోక్‌సభ సభ్యుడిగా, ఝార్ఖండ్ పీసీసీ అధ్యక్షుడిగా, ఎమ్మెల్యేగా

# సురేఖ ఎపిసోడ్, కేబినెట్ విస్తరణపై మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి
తెలంగాణలో కేబినెట్ విస్తరణ అంశం, కొండా సురేఖ ఎపిసోడ్‌పై పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సురేఖను కాపాడేందుకు తీవ్రంగా ప్రయత్నించినట్లు ఆయన చెప్పుకొచ్చారు. అలాగే, కేబినెట్ విస్తరణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇష్టానుసారం జరుగుతుందని తెలిపారు.
మీడియా చిట్ చాట్‌లో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ..'కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్లే. ఢిల్లీలో కేబినెట్ విస్తరణపై చర్చ జరగలేదు. కేవలం కొండా సురేఖ, చిన్నా రెడ్డి అంశంపై మాత్రమే చర్చ జరిగింది. కేబినెట్ విస్తరణపై హై కమాండ్ నుండి ఎలాంటి సమాచారం లేదు. మంత్రివర్గ విస్తరణ ఎప్పుడు చేయాలనేది సీఎం రేవంత్ రెడ్డి ఇష్టం. నాకు మంత్రి పదవి అనే ప్రచారంపై నాకు మాత్రం సమాచారం లేదు. అవన్నీ ఊహాగానాలే.
అలాగే, కొండా సురేఖను కాపాడేందుకు తీవ్రంగా ప్రయత్నించాం. సురేఖ విషయంలో అందరం మా వంతు ప్రయత్నం చేశాం. సురేఖ విషయంలో ఏఐసీసీ ఒప్పుకోలేదు అంటూ వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ ఆశయాన్ని రేవంత్ నెరవేర్చారు. కుల సర్వే శాస్త్రీయంగా చేశాం. రాబోయే వంద రోజులు దేశవ్యాప్తంగా బీసీ హక్కుల గర్జన చేస్తాం. బీసీ హక్కుల కోసం జరిగే గర్జనను విజయవంతం చేయండి' అని పిలుపునిచ్చారు.
మరోవైపు.. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బండి సంజయ్, అరవింద్, ఈటల, లక్ష్మణ్ బీసీల అంశంపై స్పందించాలి. అడిగితే పదవులు పోతాయని బీజేపీ బీసీ నేతలు భయపడుతున్నారా?. తెలంగాణలో బీజేపీ ఉండాలా వద్దా తేల్చుకోండి. కుల గణనలో దేశానికి రోల్ మోడల్‌గా ఉన్నాం. తెలంగాణ చేసిన కులగణనలో అన్ని విషయాలు పొందుపరిచాం. మేం పంపిన ఫైల్‌పై కేంద్రం ఇప్పటికీ నిర్ణయం తీసుకోలేదు. ఓబీసీల జనాభాను ఎందుకు లెక్కించడం లేదు? అని ప్రశ్నించారు.

# కల్వకుంట్ల కుటుంబమా.. కాస్కోండి

మొదటిపేజీ తరువాయి
చదువు లేకపోయినా సంస్కారం ఉంది. అందుకే మీరు రోడ్లపై తిరుగుతున్నారు. నాకు సంస్కారం ఉంది కాబట్టే కొండా సురేఖ, సీతక్కతో రాఖీ కట్టించుకున్నా. ఎక్కడ ఆస్తి ఇవ్వాల్సి వస్తుందోనని చెల్లిని బయటకు గెంటేశారు. నాలుగు ఇంగ్లీష్ ముక్కలు వస్తే సరిపోదు.. ఆడబిడ్డను చూసుకోవాలి. మీ సంస్కారం ఏంటో.. నా సంస్కారం ఏంటో అసెంబ్లీకి రండి.. చూసుకుందాం. రాసిపెట్టుకోండి.. మీకు భవిష్యత్ లేదు. మీ బతుకులు చీకటిమయమే. రేవంత్ ఉన్నంతకాలం.. బీఆర్ఎస్ అనే మొక్కను ఎదగనివ్వం. తెలంగాణ తులసి వనంలో గంజాయి మొక్కను పీకుతాం. కాస్కోండి కల్వకుంట్ల కుటుంబమా. వచ్చేసారి సిరిసిల్ల, సిద్దిపేటలోనూ కాంగ్రెస్ గెలుస్తుంది. ఈనెలాఖరుకు సిరిసిల్ల వెళ్తాం. వచ్చేనెల సిద్దిపేటపై దండయాత్ర చేస్తాం. బావ బావమరుదులు ఎవరిని తెచ్చుకుంటారో తెచ్చుకోండి. వచ్చే ఎన్నికల నాటికి సీట్లు పెరిగితే 117, ప్రస్తుతం ఉన్నవే కొనసాగితే 90 స్థానాలతో కాంగ్రెస్ విజయం సాధిస్తుంది. కేసీఆర్ అసెంబ్లీకి రావాలి. లేదంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తే గజ్వేల్‌లోనే తేల్చుకుందాం" అని రేవంత్ సవాల్ విసిరారు.

# మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అనుచరులపై అథ్లెట్ ఫిర్యాదు

మొదటిపేజీ తరువాయి
శ్రీనివాస్ గౌడ్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్న కొందరు వ్యక్తులు సోషల్ మీడియాలో తనను ఉద్దేశపూర్వకంగా ట్రోల్ చేస్తూ, కించపరిచేలా పోస్టులు, సందేశాలు పెడుతున్నారని ఆరోపించారు. తనను అవమానించేలా వ్యాఖ్యలు చేయడంతో పాటు బెదిరించే ధోరణిలోనూ సందేశాలు పెడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు అనంతరం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ వద్ద ఆమె మీడియాతో మాట్లాడారు. ఇటీవల శ్రీనివాస్ గౌడ్‌పై తాను చేసిన ఆరోపణల నేపథ్యంలోనే సోషల్ మీడియాలో తనను లక్ష్యంగా చేసుకుని ట్రోలింగ్ చేస్తున్నారని ప్రతిభ ఆరోపించారు.

# జమ్మూకశ్మీర్‌లో లష్కరే కమాండర్ హతం

మొదటిపేజీ తరువాయి
ఇరువర్గాల మధ్య జరిగిన కాల్పుల్లో యాసిర్ హతమైనట్లు అధికారులు వెల్లడించారు.
శుక్రవారం యూస్‌మార్గ్‌లోని పర్వత ప్రాంతాల్లో గాలింపు చేపట్టిన భద్రతా బలగాలపై ఓ ఉగ్రవాది కాల్పులు జరిపాడు. దీంతో కొనసాగిన ఎదురు కాల్పుల్లో అతడు మరణించాడు. హతమైన ఉగ్రవాదిని యాసిర్‌గా గుర్తించినట్లు శనివారం కశ్మీర్ పోలీసులు వెల్లడించారు. యాసిర్ గతంలో లష్కరే తయ్యిబాకు చెందిన ఓ ఉగ్రముఠాలో సభ్యుడిగా ఉండేవాడు. ఏడాది క్రితం ఆ బృందం నుంచి విడిపోయి, స్వతంత్రంగా ఉగ్ర కార్యకలాపాలు కొనసాగిస్తున్నాడు. పహల్గాంలో ఉగ్రదాడికి పాల్పడిన ముగ్గురు లష్కరే ఉగ్రవాదుల తో అతడికి సంబంధాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఆ సమయంలో సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఉగ్రవాదుల ఫొటోలో యాసిర్ కూడా ఉండడం గమనార్హం. దీంతో కొంత కాలంగా అతడి కదలికలపై భద్రతా బలగాలు నిఘా ఉంచాయి.

**శత్రువులపై నిఘాకు సరికొత్త అస్త్రం**
మే 2024లో పూంఛ్‌లో భారత వైమానిక దళం కాన్వాయ్‌పై దాడి.. అదే ఏడాది అక్టోబరులో సోనామార్గ్ సమీపంలో కార్మికులపై దాడి, 2024 డిసెంబర్‌లో బోటా పత్రిలో సైన్యంపై దాడి వంటి ఘటనల్లో అతడి ప్రమేయం ఉంది. పూంఛ్ నుంచి యూస్‌మార్గ్ మీదుగా పుల్వామాలోని పఖేర్‌పోరా వైపు ఉగ్రవాదుల కదలికలు ఉన్నట్లు నిఘా వర్గాలు తెలపడంతో ఈ ఆపరేషన్ చేపట్టినట్లు సైనికాధికారులు వెల్లడించారు. ఉగ్రవాదుల కోసం వారం రోజులుగా మాటువేసినట్లు తెలిపారు. యాసిర్‌తో పాటు మరికొందరు ఉగ్రవాదులు కూడా ఉన్నారని, మిగతా వారికోసం గాలింపు కొనసాగుతోందన్నారు.

# చిన్నారి ఎక్కడ? అని అడిగితే.. భార్యపై భర్త పైశాచికం!




అదనపు కట్నం కోసం వేధిస్తూ.. ఓ భర్త...భార్యపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. మేడిపల్లి పోలీసులు తెలిపిన మేరకు.. మల్లాపూర్‌కు చెందిన లాలుతో 2023లో చెంగిచెర్లకు చెందిన రత్నావత్ అనిత (21)కు ప్రేమవివాహం జరిగింది.వీరికి రెండేళ్ల కుమార్తె ఉంది. రెండు నెలలుగా అదనపు కట్నం కోసం వేధిస్తుండటంతో అనిత నెలరోజుల క్రితం ఆర్టీసీ కాలనీలోని తన పుట్టింటికి వెళ్లింది. ఈ నెల 2న లాలు వచ్చి కుమార్తెను తీసుకెళ్లాడు. మళ్లీ 3న చెంగిచెర్లకు వచ్చాడు. అయితే కూతురిని తీసుకురాలేదు.మనవరాలు ఎక్కడ ఉందని అనిత తండ్రి లాలుని ప్రశ్నించడంతో ఆగ్రహానికి గురై ఇంట్లో ఉన్న పెట్రోల్‌ను అనితపై పోసి నిప్పంటించాడు. కుమార్తెను రక్షించేందుకు అనిత తల్లి ప్రయత్నించే క్రమంలో ఆమెకు కూడా మంటలు అంటుకున్నాయి. బయట ఉన్న అనిత తండ్రి కేకలు విని వెంటనే వచ్చి మంటలను ఆర్పి, అనంతరం 108 వాహనంలో గాంధీ ఆసుపత్రికి తరలించారు.

# కూటమి ప్రభుత్వం సారధ్యంలో వేలాదిమందికి జీవనోపాధి

**కూటమి ప్రభుత్వం సారధ్యంలో వేలాదిమందికి జీవనోపాధిగా ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ భవిషత్లో మరింత పటిస్థాశీ కానుంది - కొన్ని కారణాలవల్ల అన్ బ్లాక్ అయిన కార్మికుల ఆధార కార్డ్స్ తిరిగి పునరుద్ధరణ - టీడీపీ చీఫ్ పల్లా శ్రీనివాస్ రావు**

(బై రాజా పెంట పాటి ఏపీ బ్యూరో చీఫ్)

అమరావతి సెప్టెంబర్ 5 ట్రైనెట్

విశాఖ స్టీల్‌ప్లాంట్ కేవలం ఒక పరిశ్రమ మాత్రమే కాదని, ఉత్తరాంధ్ర ఆర్థికాభివృద్ధి, వేలాది కుటుంబాల జీవనోపాధితో ముడిపడి ఉన్న కీలక సంస్థ అని ఏపీ టీడీపీ చీఫ్ , గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ రావు పేర్కొన్నారు.

ఈరోజు ఉదయం విశాఖ స్టీల్‌ప్లాంట్ అడ్మినిస్ట్రేటివ్ భవనంలో ఎంపీ శ్రీభరత్, ప్లాంట్ సీఎండీ ఎం.ఎన్.వి.ఎస్. ప్రభాకర్‌లతో కలిసి పల్లా శ్రీనివాసరావు కీలక సమీక్షా సమావేశంలో స్టీల్ ప్లాంట్ అభివ్రుది పై జరిగిన చర్చలో పాల్గొన్నారు.

ప్రస్తుతం లాభాల బాటలో పయనిస్తున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను మరింత బలోపేతం చేసి, పూర్తి సామర్థ్యంతో అభివృద్ధి పథంలో నడిపించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్టీల్ ప్లాంట్ అభివ్రుది కి



అంకితభావంతో కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతూ స్టీల్‌ప్లాంట్ మరింత బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందనీ

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్లాంట్ పునరుద్ధరణకు రూ.14 వేల కోట్లు కేటాయించడం, ప్లాంట్ కార్యకలాపాలు తిరిగి సాధారణ స్థితికి చేరుకోవడం శుభపరిణామమని పేర్కొన్నారు.

ప్లాంట్ భవిష్యత్తుపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, స్పష్టం చేశారు. ఉత్పత్తి, ఆర్థిక పరిస్థితులు, కార్మికుల సమస్యలు, నిర్వాసితుల అంశాలపై సీఎండీతో సమగ్రంగా చర్చించినట్లు తెలిపారు. యాజమాన్యం చేపడుతున్న చర్యలకు అధికారులు, కార్మికులు సమష్టిగా సహకరించాలని పిలుపునిచ్చారు.

ప్లాంట్ నిర్మాణం కోసం భూములు ఇచ్చిన దాదాపు 8 వేల మంది ఆర్-కార్డు నిర్వాసితులకు రిక్రూట్‌మెంట్‌లో తొలి ప్రాధాన్యత కల్పించి న్యాయం చేయాలని సమావేశంలో ప్రతిపాదించినట్లు పల్లా తెలిపారు.

గతంలో సమ్మె సమయంలో కొన్ని కారణాలతో కార్మికుల ఆధార్ కార్డులు బ్లాక్ అయిన అంశాన్ని సీఎండీ దృష్టికి తీసుకెళ్లగా, వాటిని తక్షణమే అన్‌బ్లాక్ చేసేందుకు సుముఖత వ్యక్తం చేసిందని తెలిపారు.

ఆర్ అండ్ బీ రోడ్డు పరిధిలోని భూ వివాదాలు, కోర్టు ఉత్తర్వుల మేరకు రైతులకు ప్రత్యామ్నాయ భూముల కేటాయింపు అంశాలపై సమావేశంలో చర్చించినట్లు పల్లా వెల్లడించారు.

ప్లాంట్‌పై ఉన్న ఆర్థిక భారాన్ని అధిగమిస్తూ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచి, భవిష్యత్తులో మరింత పటిష్టమైన సంస్థగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం, యాజమాన్యం కలిసి పనిచేస్తున్నాయని పల్లా శ్రీనివాస్ రావు తెలిపారు.

ట్రై నెట్ రాజా పెంట పాటి అమరావతి ఏ పి

# ఎస్సీ/ఎస్టీ (అత్యాచారాల నివారణ) చట్టం కేసులలో

**చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా, నేరాలకు పాల్పడిన వారికి శిక్ష పడేలా వ్యవస్థ పనిచేయాలి - క్షేత్రస్థాయిలో ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకుని, పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలి - ముఖ్య మంత్రీ ఆదేశాలు.**


(బై రాజా పెంట పాటీ బ్యూరో చీఫ్ ఏపీ)

అమరావతి సెప్టెంబర్ 5 ట్రై నెట్ (ఏపీ)

ఎస్సీ/ఎస్టీ (అత్యాచారాల నివారణ) చట్టం కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, దోషులకు వీలైనంత త్వరగా శిక్ష పడేలా చూడాలని ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా, నేరాలకు పాల్పడిన వారికి సక్రమంగా శిక్ష పడేలా వ్యవస్థ పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు.

ఎస్సీ/ఎస్టీ (అత్యాచారాల నివారణ) చట్టం అమలు, ఎస్సీ, ఎస్టీల సంక్షేమంపై ముఖ్యమంత్రి అధ్యక్షతన రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారుల కమిటీ నేడు ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో సమావేశమైంది.

గుంటూరు, అనంతపురం, తూర్పు గోదావరి, ప్రకాశం జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీలపై నమోదవుతున్న అధిక సంఖ్యలోని అఘాయిత్య కేసులపై ప్రత్యేక అధ్యయనం చేయాలని



ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

ఇంకా పెండింగ్‌లో ఉన్న 131 జిల్లా స్థాయి సమావేశాలపై ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకుని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన వారిని ఆదేశించారు.

జస్టిస్ పున్నయ్య కమిషన్ తన నివేదికను సమర్పించి రెండున్నర దశాబ్దాలు గడిచిన నేపథ్యంలో, ఆనాటి పరిస్థితులు, అప్పటి నుంచి వచ్చిన మార్పులపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఎస్సీ, ఎస్టీ వర్గాల విద్యార్థుల విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఐఐటీలు, ఐఐఎంల వంటి ప్రతిష్టాత్మక సంస్థలలో ప్రవేశానికి పోటీపడేలా వారిని సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి నొక్కి చెప్పారు.

ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ప్రభుత్వం భారీగా ఖర్చు చేస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. పీ4, ఎంబీకే 10-20 వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా ఎస్సీ, ఎస్టీల జీవన ప్రమాణాలను మరింత మెరుగుపరచవచ్చని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన వర్గాల ఆదాయాలను పెంచడానికి కాఫీ, అటవీ ఉత్పత్తుల వంటి వాణిజ్య పంటల ద్వారా అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలని ఆయన వివరించారు.

ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల వసతి గృహాలలో నెట్ జీరో విధానాన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మంత్రులు డి.బి.వి. స్వామి, వి. అనిత, జి. సంధ్యారాణి, ఎంపీలు కృష్ణ ప్రసాద్, డి. ప్రసాద్, ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు హాజరయ్యారు.

రాజా పెంట పాటీ అమరావతి ఏపీ

## కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై ఓయూ లో బీఆర్ఎస్వీ నిరసన



హైదరాబాద్,ఉస్మానియా యూనివర్సిటీ, ట్రైనెట్ న్యూస్ సెప్టెంబరు 5:

కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో అన్ని రంగాల్లో విఫలమైందని ఆరోపిస్తూ ఉస్మానియా యూనివర్సిటీలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఎన్‌సీసీ గేట్ వద్ద చేపట్టిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్ మాట్లాడుతూ.. "1000 రోజులు.. 1000 దరిద్రాలుగా పాలన సాగుతోంది" అని విమర్శించారు.

జాబ్ క్యాలెండర్ జాబ్‌లెస్ క్యాలెండర్‌గా మారిందని, రెండు లక్షల ఉద్యోగాల భర్తీకి సంబంధించిన ఊసే లేదని ఆరోపించారు. రాజీవ్ యువ వికాసం అమలు కు నోచుకోలేదన్నారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందడం లేదని, విద్యాదీవెన పథకం హామీగానే మిగిలిందని విమర్శించారు. మహిళా విద్యార్థులకు ఇస్తామన్న స్కూటీల పంపిణీపై కూడా స్పష్టత లేదన్నారు.

విద్యాశాఖకు 15 శాతం బడ్జెట్ కేటాయిస్తామని చెప్పి కనీసం ఏడు శాతం కూడా కేటాయించడం లేదని దశరథ్ ఆరోపించారు. 'మాట్లాడితే కేసులు.. కొట్లాడితే జైళ్లు" అన్న చందంగా కాంగ్రెస్ పాలన సాగుతోందని విమర్శించారు.

విద్యార్థుల హక్కులు, యువత భవిష్యత్తు, మహిళా విద్యార్థుల గౌరవం కోసం ప్రశ్నించే గొంతుకగా బీఆర్ఎస్వీ పోరాటం కొనసాగిస్తుందని దశరథ్ స్పష్టం చేశారు.

## నాచారం నుండి ఉప్పల్ వెళ్ళే వాహనాలకు ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు చేయాలి



**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

హైదారాబాద్,నాచారం, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 5:

నాచారం నుంచి ఉప్పల్ వైపు వెళ్లే వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని హబ్సిగూడ చౌరస్తాలో ప్రత్యేక ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. ఈ మేరకు ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డిని కలిసి సమస్యను వివరించారు. నాచారం నుంచి ఉప్పల్, తార్నాక వైపు నిత్యం పెద్ద సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో హబ్సిగూడ చౌరస్తా వద్ద తీవ్ర ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతోందని ఎమ్మెల్యే తెలిపారు. సిగ్నల్ వద్ద వాహనదారులు 10 నుంచి 12 నిమిషాల వరకు వేచి ఉండాల్సి వస్తోందన్నారు. రద్దీ సమయాల్లో హబ్సిగూడ నుంచి హెచ్‌ఎంటీ నగర్ కమాన్ వరకు వాహనాలు బారులు తీరుతున్నాయని పేర్కొన్నారు. ఉప్పల్ వైపు వెళ్లే వాహనాలకు ప్రత్యేక ఫ్రీ లెఫ్ట్ లేకపోవడం వల్ల సిగ్నల్ కోసం వేచి ఉండాల్సి వస్తోందన్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారంగా ఫ్రీ లెఫ్ట్‌కు అవసరమైన మేర రహదారిని విస్తరించాలని కోరారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఫ్రీ లెఫ్ట్‌లు ఆక్రమణలకు గురైనట్లు తమ దృష్టికి వచ్చిందని, వాటిని పరిశీలించి ఆక్రమణలు తొలగించి వాహనదారులకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు.

ఎమ్మెల్యే విజ్ఞప్తిపై కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి సానుకూలంగా స్పందించి, త్వరలో నియోజకవర్గంలోని ఫ్రీ లెఫ్ట్‌లను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, విఠల్ యాదవ్, కట్ట బుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ఈ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని మాజీమంత్రి,

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,సెప్టెంబర్,5.

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ఈ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని మాజీమంత్రి, అసెంబ్లీలో బిఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. శనివారం పద్మారావు నగర్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఫీజు రీ యంబర్స్ మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని విద్యార్థులతో నిర్వహించిన భారీ ర్యాలీ లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. పద్మారావు నగర్ లోని స్రా కాలేజీ నుండి ఎన్ టి ఆర్ విగ్రహం వరకు నిర్వహించిన ర్యాలీ లో వివిధ కాలేజీ లకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 12 వేల కోట్ల రూపాయల ఫీజు రీ యంబర్స్ మెంట్ బకాయిలను చెల్లించకుండా లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ చర్యల వల్ల విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా మానసిక వత్తిడులకు గురవుతున్నారని అన్నారు. చదువు పూర్తయిన ప్పటికీ ఫీజు రీ యంబర్స్ మెంట్ ను ప్రభుత్వం చెల్లించని కారణంగా విద్యా సంస్థల యాజమాన్యాలు సర్టిఫికెట్ లను ఇవ్వడం లేదని, దీంతో విద్యార్థులు పై చదువులకు వెళ్లలేకపోతున్నారని వివరించారు. పేద విద్యార్థులు ఉన్నత చదువులకు ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశం తో స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి ఫీజు రీ యంబర్స్ మెంట్ ను తీసుకొచ్చారని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం సకాలంలో ఫీజు రీ యంబర్స్ మెంట్ లను చెల్లించి విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చూసిందని చెప్పారు. పేద, మధ్య తరగతి విద్యార్థులు విదేశాలలో ఉన్నత విద్యను చేసేందుకు కేసీఆర్



ప్రభుత్వం ఓవర్సీస్ కార్యక్రమం క్రింద ఒక్కో విద్యార్థికి 20 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. దీంతో అనేకమంది విద్యార్థులు చదువును మధ్యలోనే నిలిపివేయాల్సిన పరిస్థితులు వచ్చాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి వలనే లక్షలాది మంది విద్యార్థులు రోడ్లపైకి వచ్చారని అన్నారు. ఎన్నికల ముందు ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు అయినా అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం లో చేపట్టిన అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రిబ్బన్ లు కట్ చేస్తూ తమ ప్రభుత్వం గొప్పలుగా చెప్పుకోవడాన్ని ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. సనత్ నగర్ టిమ్స్ హాస్పిటల్ తమ ప్రభుత్వ హయాంలో పనులు చేపట్టి 60 శాతం పనులు జరిగిన విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. ముసారాంబాగ్ బ్రిడ్జి, సైదాబాద్ బ్రిడ్జి కేసీఆర్ ప్రభుత్వం లో పనులు ప్రారంభించామని చెప్పారు. కానీ తమ ప్రభుత్వమే నిర్మించిందని సాక్షాత్తు ముఖ్యమంత్రి పచ్చి అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ని పాలిటెక్నిక్ కాలేజీల ఆస్తులపై కన్నేసిన ముఖ్యమంత్రి వాటిని ప్రయివేట్ వ్యక్తులు, సంస్థలకు దారాదత్తం చేయాలని కుట్రలు చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం తీసుకొచ్చిన జిఓ 97 తో పాలిటెక్నిక్ విద్య భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారనున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. పాలిటెక్నిక్ కాలేజీలను ప్రభుత్వ, ప్రయివేట్ భాగస్వామ్యం తో నడిచే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ కి అనుసంధానం చేయాలని చూస్తున్నారని అన్నారు. జిఓ97 ను వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేయడమే కాకుండా వెయ్యి రోజుల పాలనలో బ్రహ్మాండమైన అభివృద్ధి చేశామని సిగ్గు లేకుండా ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. మీ దోపిడీ, అవినీతి పై మీ పార్టీ నాయకులు, మంత్రులు విమర్శిస్తున్నారని, ప్రజాపాలన అని ఎలా చెప్పుకుంటారని ప్రశ్నించారు. పాలన చేతగాక మీ అంతర్గత కుమ్ములాటలతో ఢిల్లీలో రాష్ట్ర పరువును తీస్తున్నారని మండిపడ్డారు. విద్యార్థినీలకు స్కూటీలు ఇస్తామని, నిరుద్యోగ భృతి ఇస్తామని, వికలాంగుల పెన్షన్ ను ఇస్తామని మేనిఫెస్టో లో ప్రకటించలేదా అని ప్రశ్నించారు. బూతు మాటలు మాని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రభుత్వం పై బిఆర్ఎస్ ప్రజల పక్షాన అసెంబ్లీ లో, బయట పోరాడతామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై విసిగిపోయారని, మీ ప్రభుత్వం దిగిపోయే రోజులు దగ్గరలోనే ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మారావు నగర్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ఏసూరి మహేష్, అంబులెన్స్ సురేష్, వెంకటరమణ, మహేందర్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, కొత్తూరు వెంకట్, అశ్విన్, జగ్గయ్య, రవి, ముక్కా శ్రీనివాస్, శ్రీనివాస్, అనిత, నాగలక్ష్మి,

## ఏపీ పెన్షనర్ల ఆరోగ్య సేవల సమన్వయ సమావేశం

హైదరాబాద్, సెప్టెంబర్ 5 (ట్రైనెట్ న్యూస్):

అసోసియేషన్ ఫర్ ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ సెటిల్డ్ ఎట్ హైదరాబాద్ ఆధ్వర్యంలో "ఏపీ పెన్షనర్స్ హెల్త్ సర్వీసెస్ కోఆర్డినేషన్ మీటింగ్" శనివారం చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన మందిరంలో నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగిన ఈ సమావేశంలో పెన్షనర్లకు అందుతున్న ఆరోగ్య సేవలు, వైద్య సదుపాయాలు, వాటి సమన్వయం తదితర అంశాలపై చర్చించారు.





ఈ కార్యక్రమానికి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ డీజీఎం కె. సుధాకర్ రెడ్డి, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల జిల్లా కోఆర్డినేటర్ డా. టి. రంగస్వామి రెడ్డి, ప్రైమ్9 టీవీ ఛానల్ సీఈఓ పి. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కార్పొరేట్ ఆసుపత్రులకు చెందిన మార్కెటింగ్ విభాగాల ప్రతినిధులు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. గౌరవ అతిథిగా ఈజీలైఫ్ మొబిలిటీ ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకురాలు, డైరెక్టర్ డా. హిమ బిందు నల్లూరి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పెన్షనర్లకు మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వ వైద్య పథకాలు, కార్పొరేట్ ఆసుపత్రుల సహకారం, వైద్య సేవల వినియోగంలో ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై సమావేశంలో చర్చించారు. పెన్షనర్ల ఆరోగ్య భద్రతకు సంబంధించి సంబంధిత సంస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని వక్తలు ప్రస్తావించారు.

అసోసియేషన్ అధ్యక్షుడు కె. నళినీ మోహన్ కుమార్, ప్రధాన కార్యదర్శి టి.ఎం.బి. బుచ్చిరాజు, కార్యవర్గ సభ్యులు, పెన్షనర్లు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఫస్ట్ మైల్, లాస్ట్ మైల్ కనెక్టివిటీపై ఆటో, క్యాబ్ సంఘాల జేఏసీ ఆగ్రహం..

**ఆర్టీసీ భవన్‌లో చర్చలు రసాభాస.. సమావేశాన్ని బహిష్కరించిన పలు కార్మిక సంఘాలు..**

ముషీరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 5 :

ఫస్ట్ మైల్, లాస్ట్ మైల్ కనెక్టివిటీ పేరుతో ఆర్టీసీ, మెట్రో సేవలకు ఆటోలు, క్యాబ్‌లను అనుసంధానం చేసే ప్రతిపాదనను ఆటో, యాప్ ఆధారిత రవాణా సంఘాల జేఏసీ తీవ్రంగా వ్యతిరేకించింది. శనివారం ఆర్టీసీ భవన్‌లో రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, మీసేవ కమిషనర్ రవికిరణ్ లతో జరిగిన సమావేశంలో దీనిపై వాగ్వాదం చోటుచేసుకుంది. మీసేవ ద్వారా ఒకే టికెట్‌తో బస్సు, మెట్రో, ఆటోలో ప్రయాణించే విధానాన్ని ఆర్టీసీ ఎండీ ప్రతిపాదించగా, రవాణా శాఖ కమిషనర్ దాని వివరాలను వెల్లడించారు. అయితే జేఏసీ నాయకుడు రవిశంకర్ మాట్లాడుతూ.. ఆగస్టు 23న రవాణా శాఖ మంత్రి, కమిషనర్‌తో జరిగిన చర్చల్లో ఆర్టీసీలో ఆటో కనెక్టివిటీ ప్రతిపాదన లేదని లిఖితపూర్వకంగా తెలిపి, ఇప్పుడు ప్రతిపాదన ఎలా వచ్చిందని ప్రశ్నించారు. ఆటో డ్రైవర్ల జీవనోపాధి విషయంలో మూడో వ్యవస్థ మధ్యవర్తిత్వం



అవసరం లేదని స్పష్టం చేశారు.

జేఏసీ నాయకులు మారయ్య, వెంకటేశం మాట్లాడుతూ ఆటో మీటర్ ఛార్జీల పెంపు, సంక్షేమ బోర్డు జీఓపై చర్చించాల్సి ఉండగా కనెక్టివిటీపై సమావేశం నిర్వహించడం సరికాదన్నారు. ఓలా, ఊబర్, ర్యాపిడో వైట్‌ప్లేట్ బైక్‌లను సీజ్ చేయాలని మల్లేష్ గౌడ్, ప్రవీణ్ సలీం డిమాండ్ చేశారు. ప్రభుత్వ ద్వంద్వ వైఖరిని నిరసిస్తూ బీఎంఎస్, బీఆర్‌టీయూ, ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, సీఐటీయూ, టీయూసీఐ, ఐఎఫ్‌టీయూ, బీఆర్ఎస్ నాయకులు సమావేశాన్ని బహిష్కరించారు.

అనంతరం జేఏసీ నేతలు ధర్నా నిర్వహించారు. సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆటో, ప్రైవేట్ రవాణా కార్మికుల సమ్మె చేపడతామని జేఏసీ నేతలు హెచ్చరించారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

ఆదివారం సెప్టెంబర్ 06, 2026

www.trinetnews.com

# హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద AI డేటా సెంటర్

**రూ.70 వేల కోట్ల పెట్టుబడి -- 7 వేల మందికి ఉద్యోగాలు**
**టీసీఎస్ --హైపర్ వాల్ట్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశం**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 5:** హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద (ఏఐ) డేటా సెంటర్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయనున్నట్లు టీసీఎస్? అనుబంధ సంస్థ హైపర్ వాల్ట్ ప్రకటించింది. అందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. టీసీఎస్? ప్రతినిధుల బృందం ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డితో శనివారం సచివాలయంలో సమావేశమైంది. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మంత్రులు ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,
టీసీఎస్? సీఈఓ కె. కృతివాసన్, సీఓఓ ఆర్తి సుబ్రమణియన్, హైపర్? వాల్ట్ ప్రెసిడెంట్ వి. రాజన్న, హైపర్? వాల్ట్ సీఈఓ, ఎండీ దీపేష్ నందా అమెరికా నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఒపెన్? ఏఐ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ఉదయ్ రుద్రరాజు,
ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రభుత్వ సలహాదారు కె. రామకృష్ణారావు, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ బి. అజిత్‌రెడ్డి, టీజీఐఐసీ ఎండీ కె. శశాంక, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణాదిత్య, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ నిఖిల్ చక్రవర్తి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. హైదరాబాద్‌లో 250 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో 1 గిగావాట్ (1,000 మెగావాట్లు) సామర్థ్యంతో ఈ అత్యాధునిక ఏఐ డేటా సెంటర్ క్యాంపస్‌ను అభివృద్ధి చేయనున్నారు. హైపర్? వాల్ట్ తో పాటు భాగస్వామ్య సంస్థలు ఈ ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణకు దాదాపు రూ.70 వేల కోట్లు పెట్టుబడి పెట్టనున్నాయి. ఈ ప్రాజెక్టుతో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 7 వేల ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఏఐ కంపెనీలు, హైపర్‌స్కేలర్లు, గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్‌కు అవసరమైన భారీ కంప్యూటింగ్ మౌలిక వసతులను ఈ క్యాంపస్ అందించనుంది.

అధిక సామర్థ్యమున్న కంప్యూటింగ్ వ్యవస్థలు, లిక్విడ్ కూలింగ్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ కేంద్రాన్ని తీర్చిదిద్దనున్నారు.

దేశంలోని అత్యంత అధునాతన, అతిపెద్ద ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్యాంపస్‌లలో ఇది ఒకటిగా నిలవనుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణకే కాకుండా దేశానికి ఇది చారిత్రాత్మక ప్రాజెక్టు అని అన్నారు.ఏఐ విప్లవంలో హైదరాబాద్ ప్రపంచస్థాయిలో అగ్రగామిగా ఎదుగుతోందని అభిప్రాయపడ్డారు.

ఏఐ మోడల్స్, కంప్యూటింగ్ సామర్థ్యం భవిష్యత్తులో కీలక ప్రజా మౌలిక వసతులుగా మారనున్న తరుణంలో ఆ సామర్థ్యం తెలంగాణలోనే అందుబాటులో ఉండటం రాష్ట్రానికి గొప్ప ప్రయోజనమని అన్నారు.

తెలంగాణలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన టీసీఎస్ ప్రతినిధులను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. ప్రభుత్వం తరఫున తగిన సహాయ సహకారాలు అందిస్తామని ప్రకటించారు. టీసీఎస్? తీసుకున్న ఈ నిర్ణయంతో తన కల నెరవేరిందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఆశించిన విధంగా ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి బలమైన పునాది పడిందని అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్-2047 ప్రకారం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని సాధించే దిశగా ఈ ప్రాజెక్టు కీలక ముందడుగు అని అభివర్ణించారు.

ఈ భారీ పెట్టుబడి ద్వారా ఏఐ, డేటా సెంటర్ల రంగంతో పాటు విద్యుత్, కూలింగ్, నెట్‌వర్కింగ్, నిర్మాణం, ఇంజినీరింగ్, ఆపరేషన్స్ వంటి అనుబంధ రంగాల్లో కొత్త అవకాశాలు ఏర్పడనున్నాయి.

పర్యావరణానికి అనుకూలంగా గ్రీన్ ఎనర్జీ, వాటర్-న్యూట్రల్ డిజైన్‌తో ఈ క్యాంపస్‌ను అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన చర్చలకు 2026 జనవరిలో దావోస్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టాటా సన్స్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ మధ్య జరిగిన సమావేశం నాంది పలికింది.

అనంతరం రాష్ట్ర ప్రభుత్వం, టీసీఎస్ ప్రతినిధులతో పలుమార్లు చర్చలు జరిపి కొద్ది నెలల్లోనే ప్రాజెక్టును కార్యరూపంలోకి తీసుకొచ్చాయి. దేశంలోని మరో ఐదు రాష్ట్రాల నుంచి పోటీ ఉన్నప్పటికీ తెలంగాణ ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును సాధించింది. ఈ ప్రాజెక్టుతో హైదరాబాద్‌ను గ్లోబల్ ఏఐ, డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యం మరింత చేరువైంది.

## గత కొంత కాలంగా పెండింగ్ బకాయిలు పై ఆందోళన చేస్తున్న ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు ముఖ్య మంత్రితో జరిపిన చర్చలు సఫలీకృతం కావడంతో సంతోషం వ్యక్తం చేసిన ఉద్యోగ సంఘాలు.

**(బై రాజా పెంట పాటీ బ్యూరో చీఫ్ ఏపీ)**
**అమరావతి సెప్టెంబర్ 5 ట్రై నెట్ (ఏపీ)**



ఉద్యోగులు ప్రభుత్వంలో అంతర్భాగమని, వారికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొంటూ, ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను పరిష్కరించడానికి ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు ఈరోజు పలు కీలక నిర్ణయాలను ప్రకటించారు.

ముఖ్యమంత్రి ఈరోజు ఉద్యోగుల సంఘాల నాయకులతో చర్చలు జరిపి పలు నిర్ణయాలను ప్రకటించారు. ఈ ప్రకటనలపై ఉద్యోగుల సంఘాల నాయకులు సంతృప్తి వ్యక్తం చేశారు.

12వ వేతన సవరణ కమిషన్ (పీఆర్‌సీ) ఏర్పాటుకు అంగీకారం. అక్టోబర్ 1, 2026 నుండి పెండింగ్‌లో ఉన్న రెండు కరువు భత్యాల (డీఏ) చెల్లింపు.

జూలై 1, 2024 మరియు జనవరి 1, 2025 నుండి రావలసిన డీఏల విడుదల. 2022 సంవత్సరానికి సంబంధించిన సరెండర్ లీవ్ మొత్తాన్ని రాబోయే సంక్రాంతి నాటికి ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయడానికి ఒప్పందం.

రాబోయే దసరా పండుగ సందర్భంగా పోలీసు సిబ్బందికి ఒక అదనపు సరెండర్ లీవ్ చెల్లింపు.

జనవరి 2027 నుండి అదనపు పెన్షన్ మొత్తాన్ని అమలు చేయడం.

70 ఏళ్ళ పైబడిన పెన్షనర్లు అదనంగా 10 శాతం పెన్షన్ పొందుతారు, అదే సమయంలో 75 ఏళ్ళ పైబడిన వారు అదనంగా 15 శాతం పొందుతారు.

ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్‌ఎస్) క్రమబద్ధీకరించబడుతుంది. వచ్చే నెల నుండి, ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్‌కు నెలవారీ చెల్లింపులు చేస్తుంది.

ముఖ్యమంత్రి ప్రకటించిన ఈ నిర్ణయాల వల్ల ప్రభుత్వ ఖజానాపై ఏటా రూ. 2,880 కోట్ల అదనపు భారం పడుతుంది. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి ఆచరణాత్మక చర్యలు తీసుకుంటూనే, వారి సంక్షేమం మరియు శ్రేయస్సు కోసం ప్రభుత్వం కృషి కొనసాగిస్తుందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. ఉద్యోగుల సంఘాల నాయకులతో చర్చలు జరిపి పలు నిర్ణయాలపై ఉద్యోగుల సంఘాల నాయకులు సంతృప్తి వ్యక్తం చేశారు.

రాజా పెంట పాటీ అమరావతి ఏపీ

# శాంతియుతంగా వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించాలి: ఏసీపీ గోపాలకృష్ణ మూర్తి..

**బేగంపేట, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 5 :** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని బేగంపేట ఏసీపీ గోపాలకృష్ణ మూర్తి నిర్వాహకులకు సూచించారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి, డీసీపీ శ్రీధర్ ఐపీఎస్ సూచనల మేరకు బేగంపేట పోలీసుల ఆధ్వర్యంలో ఉత్సవాల నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సుమారు 300 మంది వినాయక మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. మండపాల ఏర్పాటుకు సంబంధించిన సమాచారాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ లేదా మల్కాజిగిరి పోలీస్ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ముందుగానే అందించాలని సూచించారు. విద్యుత్, అగ్నిమాపక, పురపాలక శాఖల నుంచి అవసరమైన అనుమతులు పొందడంతో పాటు మండపాల ముఖ్య నిర్వాహకుల పేర్లు, ఫోన్ నంబర్లను పోలీసులకు నమోదు చేయాలన్నారు. ప్రధాన రహదారులు, రద్దీ కూడళ్లలో ట్రాఫిక్, పాదచారులకు ఇబ్బంది కలగకుండా మండపాలను




ఏర్పాటు చేయాలని తెలిపారు. మండపాల వద్ద ఇసుక బకెట్లు, నీరు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు అందుబాటులో ఉంచాలని, రాత్రివేళల్లో కనీసం ఇద్దరు వాలంటీర్లు ఉండేలా చూడాలని సూచించారు. భద్రత కోసం సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. లౌడ్‌స్పీకర్లను నిబంధనల మేరకే వినియోగించాలని, డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి



లేదన్నారు. మండపాల వద్ద భక్తి గీతాలు మాత్రమే ప్రసారం చేయాలని స్పష్టం చేశారు. నిమజ్జనం రోజు, సమయం, వాహనం, ఊరేగింపు రూట్ వివరాలను ముందుగానే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. మద్యం సేవించి ఊరేగింపులో పాల్గొనడం, అల్లర్లు చేయడం, ఇతర మతాలు, వర్గాల మనోభావాలను దెబ్బతీసే నినాదాలు, ఫ్లెక్సీల ఏర్పాటును పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించినా, అత్యవసర పరిస్థితుల్లో 100, 112కు సమాచారం ఇవ్వాలని కోరారు. సమావేశంలో బేగంపేట ఇన్‌స్పెక్టర్ సైదులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హమారా ప్రసాద్‌పై ఓయూ పీఎస్ లో ఫిర్యాదు చేసిన ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్

**హైదరాబాద్,ఓయూ,ట్రై నెట్ న్యూస్, సెప్టెంబర్05**




హమారా ప్రసాద్ రచించిన 'కల్పిత నాయకుడు' పుస్తకంలోని అంశాలపై దక్షిణ జనతా పార్టీ జాతీయ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్‌కుమార్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వ్యక్తిత్వాన్ని, సామాజిక సేవలను కించపరిచే విధంగా పుస్తకంలో అంశాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారం వెనుక ఆర్ఎస్ఎస్, బీజేపీ కుట్ర ఉందని విమర్శించారు.

ఈ మేరకు గాలి వినోద్‌కుమార్ ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్‌లో హమారా ప్రసాద్‌పై ఫిర్యాదు చేశారు. పుస్తకంలోని అంశాలను సమగ్రంగా పరిశీలించి, అభ్యంతరకరమైన విషయాలపై విచారణ చేపట్టాలని పోలీసులను కోరారు. జాతీయ నాయకుడు అంబేద్కర్ ప్రతిష్ఠను దెబ్బతీసేలా, సమాజంలో విభేదాలు సృష్టించేలా వ్యాఖ్యలు లేదా రచనలు ఉంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించడంతో పాటు సామాజిక అసమానతలు, కుల వివక్షకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడారని గాలి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. అలాంటి మహనీయుడి చరిత్రను వక్రీకరించడం, ప్రజల్లో అపోహలు కలిగించే ప్రయత్నాలు చేయడం సరికాదన్నారు. 'కల్పిత నాయకుడు' పుస్తకంలోని అంశాలపై సమగ్ర విచారణ జరిపి, అభ్యంతరకర విషయాలు ఉన్నట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నేతలు దర్శన్, ఉదయ్, నవీన్ లతో పాటు డిజెపి నేతలు పాల్గొన్నారు

## విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్న కాంగ్రెస్.....

**తలసాని శ్రీనివాస్ యాదవ్.**





**హైద్రాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్.5.** కాలేజీ ఫీజుల రీయింబర్స్మెంట్ చెల్లించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతోందని మాజీ మంత్రి,సనత్నగర్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ ధ్వజమెత్తారు.పద్మారావునగర్ లోని ఎస్ పి కళాశాల నుండి వందల సంఖ్య విద్యార్థులతో కలసి బి ఆర్ ఎస్ పద్మమారావునగర్ ఇంచార్జ్ గుర్రం పవన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కళాశాలకు బాకీ ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించాలని అధికార కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండు చేస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన ర్యాలీ కి ముఖ్య అతిథిగా హాజరైన తలసాని శ్రీనివాస్ యాదవ్ విద్యార్థులతో కలిసి ఎస్ పి కళాశాల నుండి పద్మారావునగర్ ఎన్ టి ఆర్ కూడలి వరకు భారీ నిరసన ర్యాలీ లో పాల్గొన్నారు. అనంతరం పద్మారావునగర్ కూడలి వద్ద ఏర్పాటుచేసిన వేదిక వద్ద తలసాని మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం కళాశాలకు బాకీ ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించకుండా ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యావ్యవస్థను నాశనం చేస్తున్నాడని అన్నారు.దీంతో రాష్ట్రంలోని విద్యార్థులు అనేక విధాలుగా ఇబ్బందులుపడుతున్నారని అన్నారు.ర్యాలీలో బీ ఆర్ ఎస్ నాయకులు,కార్యకర్తలు,మహిళలు,ఎస్ పి కళాశాల,విజ్ఞాన భారతి కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## త్వరలో ఆంధ్ర ప్రదేశ్ లో రాజమండ్రి తొ పాటు మరో 3 ప్రాంతాలలో పోలీస్ కమిషనరేట్లు రానున్నట్టు సమాచారం




**(బై రాజా పెంట పాటి ఏపీ బ్యూరో చీఫ్)**
**అమరావతి సెప్టెంబర్ 5 ట్రైనెట్ (ఏపీ )**

ఆంధ్ర ప్రదేశ్ లో శాంతి భద్రత లు మరింత బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక కమిషనరేట్ ను ఏర్పాటు చేయాలన్న ఆలోచనతో ప్రయత్నాలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో ప్రధానంగా కొన్ని అతిముఖ్యమైన కార్పొరేషన్ పరిధిలో ఈ కమిషనరేట్ రానున్నాయి.

వాటిలో ప్రధానంగా రాజమండ్రి, గుంటూరు, తిరుపతి, కర్నూలు నగరాల్లో పోలీస్ కమిషనరేట్ల ఏర్పాటుకు పోలీస్ శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది.

ఇవి ఆమోదం పొందితే విజయవాడ, విశాఖతో కలిపి 6 కమిషనరేట్లు అవుతాయి. దీనివల్ల సైబర్ క్రైమ్ కట్టడి, సీసీ కెమెరాల నెట్వర్క్, ట్రాఫిక్ శాంతిభద్రతల విభాగాల మధ్య సమన్వయం మెరుగుపడుతుందని, ప్రజలకు మెరుగైన భద్రత అందుతుందని అధికారులు భావిస్తున్నారు.

ట్రై నెట్ రాజా పెంట పాటి అమరావతి ఏ పి

## ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

**నెల్లూరు సీటీ ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 5:** డాక్టర్ కొండూరు హరినారాయణ రెడ్డి మరియు పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉదయం నెల్లూరు పోస్టల్ కాలనీ లోని హరినారాయణ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం నందు మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని



పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయులను సత్కారించడం జరిగింది. ఈసందర్భంగా కంచి డోమినిక్ రెడ్డి, డాక్టర్ చీదరాల చెన్నయ్య, చంద్రాయుడు లను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ కొండూరు హరినారాయణ రెడ్డి, కె.మురళీమోహన్ రాజు, జబి.గురుమూర్తి, డాక్టర్ గుంజి నరసింహారావు, పాయసం వెంకటేశ్వర రావు, నెల్లూరు సుధాకర్ రెడ్డి, ఎ.జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్టుగూడ డివిజన్ లో కాంగ్రెస్ 1000 రోజుల పాలన సంబరాలు.ర్యాల రాజేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుక కార్యక్రమం జరగబడింది

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 5 :**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే అదం సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు సికింద్రాబాద్ డీసీసీ జనరల్ సెక్రటరీ ర్యాల రాజేందర్ యాదవ్ ఆధ్వర్యంలో మెట్టుగూడ డివిజన్‌లో ఘనంగా సంబరాలు నిర్వహించారు.
మెట్టుగూడ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదం సంతోష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేసి, టపాసులు కాల్చి కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల



ప్రజాపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు.
ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు బెన్న, సీనియర్ నాయకులు జలందర్ రెడ్డి, గుంటి కృష్ణ, రఘుపతి రెడ్డి, ధీర్ సింగ్, నర్సింహ నాయక్, ప్రభాకర్, జాక్, శ్రీనివాస్, నర్సింగ్, జిత్తు, లక్ష్మీనారాయణ, లింగం, పొట్టి శ్రీను, కంటయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.
అలాగే మహిళా నాయకురాళ్లు రమణి, భారతి, ఎలిజబెత్, రూత్ క్లారి, సుజాత, నిర్మల, కస్తూరి, సంతోషి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జర్నలిస్టుల ప్రతిభకు రాష్ట్ర ప్రభుత్వ పురస్కారం

**2025 ఉత్తమ జర్నలిస్టు అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం**
**-- 12 విభాగాల్లో పురస్కారాలు**
**రూ.2 లక్షల నుంచి రూ.1 లక్ష వరకు నగదు పురస్కారాలు**
**-- సెప్టెంబరు 28లోగా దరఖాస్తులు కొరబడుతున్నాయి.**
**రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు**
**కె.ఎస్. విశ్వనాథన్**
**(బై రాజా పెంటపాటీ బ్యూరో చీఫ్ ట్రైనెట్ ఏపీ)**
**అమరావతి సెప్టెంబర్ 5 ట్రైనెట్**
జర్నలిజం రంగంలో విశేష సేవలందిస్తూ, వృత్తిపరమైన ప్రతిభను కనబరిచిన పాత్రికేయులను ప్రోత్సహించి, వారి సేవలను గుర్తించి గౌరవించేందుకు 2025 సంవత్సరానికి 12 విభాగాల్లో ఉత్తమ జర్నలిస్టు అవార్డులు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.
ఈ అవార్డులకు అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు ఆయా విభాగాలకు చెందిన జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ ఒక ప్రకటనలో తెలిపారు.
అర్హులైన జర్నలిస్టులు తమ దరఖాస్తులను 2026 సెప్టెంబరు 28వ తేదీ సాయంత్రం 5.00 గంటల్లోగా పంపవలసి ఉంటుంది.
డైరెక్టర్,
సమాచార పౌరసంబంధాల శాఖ,
2వ అంతస్తు, ఎన్టీఆర్ పరిపాలన భవనం,
పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్,
విజయవాడ -- 520013.
కింది మూడు పురస్కారాలకు జర్నలిస్టుల నుంచి ప్రత్యేకంగా దరఖాస్తులు స్వీకరించకుండా, ఎంపిక కమిటీ తన విచక్షణాధికారంతో పురస్కార గ్రహీతలను ఎంపిక చేస్తుంది.
1. వి.ఆర్. నార్ల జీవిత సాఫల్య పురస్కారం
2. కొక్కు అహోబలరావు ఉత్తమ ఫోటో జర్నలిస్టు అవార్డు
3. మద్దూరి అన్నపూర్ణయ్య పేరిట రాష్ట్రంలోని చిన్న, మధ్యతరహా వార్తాపత్రికల సంపాదకులకు అందించే అవార్డు
దరఖాస్తుల ఆధారంగా కమిటీ ఎంపిక చేసే అవార్డులు
1. కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు ఉత్తమ జర్నలిస్టు అవార్డు
నగదు పురస్కారం: రూ.2 లక్షలు
అర్హతలు:
జర్నలిజం వృత్తిలో కనీసం 10 సంవత్సరాల అనుభవం కలిగి, వృత్తిపరమైన ప్రతిభను కనబరిచిన పూర్తికాలపు జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రచురితమవుతున్న పేరొందిన తెలుగు, ఆంగ్ల వార్తాపత్రికలు లేదా పీరియాడికల్స్ కోసం ఆంధ్రప్రదేశ్‌లో లేదా రాష్ట్రం వెలుపల పనిచేస్తున్న జర్నలిస్టులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.



2. ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డులు
గ్రామీణ జర్నలిజంలో విశేష ప్రతిభ కనబరిచిన ముగ్గురు జర్నలిస్టులకు ప్రముఖ పాత్రికేయుల పేర్లతో మూడు అవార్డులు అందజేస్తారు.
- ఖాసా సుబ్బారావు ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డు
- ముట్నూరి కృష్ణారావు ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డు
- మద్దుకూరి చంద్రశేఖరరావు ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డు
ఒక్కో అవార్డు నగదు పురస్కారం: రూ.1 లక్ష
అర్హతలు:
ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రచురితమవుతున్న తెలుగు, ఆంగ్ల దినపత్రికల్లో గ్రామీణ ప్రాంతాల్లో కనీసం 3 సంవత్సరాల అనుభవం కలిగిన పాత్రికేయులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. గ్రామీణ రిపోర్టింగ్‌లో విశేష అనుభవం గడించిన మాజీ జర్నలిస్టులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
3. సావిత్రిబాయి పూలే ఉత్తమ మహిళా జర్నలిస్టు అవార్డు
నగదు పురస్కారం: రూ.1 లక్ష
అర్హతలు:
రాష్ట్రంలో వెలువడే తెలుగు, ఆంగ్ల వార్తాపత్రికలు లేదా పీరియాడికల్స్‌లో పనిచేస్తున్న మహిళా రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.
4. ఉత్తమ కార్టూనిస్టు అవార్డు
నగదు పురస్కారం: రూ.1 లక్ష
అర్హతలు:
ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రచురితమవుతున్న తెలుగు, ఆంగ్ల దినపత్రికల్లో పనిచేస్తున్న కార్టూనిస్టులు దరఖాస్తు చేసుకోవచ్చు. కనీసం 10 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి.
5. అబుల్ కలాం ఆజాద్ ఉత్తమ ఉర్దూ జర్నలిస్టు అవార్డు
నగదు పురస్కారం: రూ.1 లక్ష
అర్హతలు:
ఉర్దూ పత్రికల్లో జర్నలిస్టుగా పనిచేస్తూ కనీసం 10 సంవత్సరాల అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఉర్దూ జర్నలిజానికి అందించిన సేవలు, గ్రామీణ ప్రాంతాల సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై చేసిన రిపోర్టింగ్, మొత్తం వృత్తిపరమైన పనితీరును ప్రామాణికంగా తీసుకుని అవార్డు గ్రహీతను ఎంపిక చేస్తారు.
6. ఉత్తమ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు అవార్డు
నగదు పురస్కారం: రూ.1 లక్ష
అర్హతలు:
కనీసం 5 సంవత్సరాల అనుభవం కలిగి, ఆంధ్రప్రదేశ్‌లో ప్రసారమయ్యే ఎలక్ట్రానిక్ మీడియా ఛానళ్లు, కేబుల్ నెట్‌వర్క్‌లలో పనిచేస్తున్న జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవచ్చు. దూరదర్శన్, రేడియోలో పనిచేస్తున్న జర్నలిస్టులు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.
7. ఉత్తమ వీడియో జర్నలిస్టు అవార్డు
నగదు పురస్కారం: రూ.1 లక్ష
అర్హతలు:
కనీసం 5 సంవత్సరాల అనుభవం కలిగి, ఎలక్ట్రానిక్ మీడియా ఛానళ్లలో పనిచేస్తున్న వీడియో జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవచ్చు.
దరఖాస్తు విధానం -- ముఖ్య నిబంధనలు
జర్నలిస్టులు తాము పనిచేస్తున్న సంస్థ, ఉద్యోగ వివరాలు, తమ అర్హతలకు సంబంధించిన పూర్తి వివరాలతో వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకోవాలి.
దరఖాస్తుతో పాటు కనీసం 5 వ్యాసాలు, వార్తా కథనాలు, ఫోటోలు, కార్టూన్లు లేదా వీడియో క్లిప్పింగ్స్ జతచేయాలి. అవి 2025 క్యాలెండర్ సంవత్సరంలో (01-01-2025 నుంచి 31-12-2025 వరకు) ప్రచురితమైనవి/ప్రసారమైనవి అయి ఉండాలి.
వ్యాసాలు, వార్తా కథనాలు తదితర ఆర్టికల్స్‌ను ఫొటోకాపీల రూపంలో కూడా దాఖలు చేయవచ్చు.
అవార్డు గ్రహీతల ఎంపికకు సంబంధించి ఎంపిక కమిటీదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు అనుమతించబడవు.
ఏదైనా విభాగంలో తగిన సంఖ్యలో లేదా తగిన ప్రమాణాలతో దరఖాస్తులు అందలేదని కమిటీ భావించినట్లయితే, సంబంధిత అవార్డును ప్రకటించకుండా నిలిపివేసే అధికారం ఎంపిక కమిటీకి ఉంటుంది.
ఉత్తమ జర్నలిస్టు పురస్కారాలకు సంబంధించిన అర్హతలు, దరఖాస్తు విధానం, ఇతర నిబంధనలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలోని మీడియా రిలేషన్స్ వెబ్‌సైట్‌లో పరిశీలించవచ్చు: (https://mediarelations.ap.gov.in/media)
రాజా పెంటపాటీ ట్రైనెట్ అమరావతి

# "మహిళలు శక్తి స్వరూపిణిలు- నవశక్తులు మాలోనే""



అనే థీమ్ తో రాబోవు దసరాకు మహిళా సాంస్కృతి కోత్సవాలు అక్టోబర్ 4వ రాజమండ్రి ఆర్ట్స్ కళాశాలలో నిర్వహణకు భారీ ఏర్పాట్ల.
ఈ సదర్భంగా గోడ పత్రికను ఆవిష్కరించినఆర్ ఐ ఓ శారద
(బై రాజా పెంట పాటీ బ్యూరో చీఫ్ ఏపీ)
అమరావతి సెప్టెంబర్ 5 ట్రై నెట్ (ఏపీ)
మహిళలకు ప్రత్యేకంగా సాంస్కృతి కోత్సవాలు నిర్వహించడం మంచి నిర్ణయం అని ఆమె అన్నారు. అమ్మాయిలు మహిళలలో అనేక రకాల ప్రతిభా పాటవాలు ఉన్నాయని, వాటిని ప్రదర్శించడానికి తరుణీ తరంగిణి లాంటి వేదికలు ఉపయోగపడతాయని ఆమె అన్నారు.
ఈ సందర్భంగా జరిగే సాంస్కృతిక కార్యక్రమాలలో కాలేజీ విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఇలాంటి వేదికలను ఉపయోగించుకోవాలని అభిప్రాయపడ్డారు.
ఈ కార్యక్రమం నిర్వాహకులు పి తులసి మాట్లాడుతూ ఈ మహిళా ఉత్సవాలకు తరుణీ తరంగిణీ సెలబ్రేటింగ్ హెర్ పవర్ గ్రేస్ అండ్ గ్లోరీ అనే ట్యాగ్ లైన్ పెట్టామని "జవశ్రీవఎతీష్ఱఅస్త్ర ఎవతీ ాశీషవతీ, +తీఖఎవ ఢ +శ్రీశీతీఎ" అంటే కేవలం మహిళను పొగడటం కాదు --- ఆమె శక్తిని గుర్తించి, ఆమె వ్యక్తిత్వాన్ని గౌరవించి, ఆమె విజయాలను సంబరంగా జరుపుకోవడం అనే విస్తృతమైన భావం ఇందులో ఇమిడి ఉందని ఆమె తెలిపారు. """మేము ఆధునిక మహిళలం నవదుర్గలం మేము నవశక్తులు మాలోనే""" అనే థీమ్ తో ఈ దసరాకు మహిళా సాంస్కృతి కోత్సవాలు అక్టోబర్ 4వ తారీఖున ఆర్ట్స్ కళాశాలలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జరిగే సాంస్కృతిక కార్యక్రమాలలో అమ్మాయిలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు.
రాజా పెంటపాటీ ట్రై నెట్ అమరావతి ఏపీ

## వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రజా పాలన.. లాలాపేటలో కాంగ్రెస్ శ్రేణుల సందడి..

**ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం: అమర్నాథ్ గౌడ్..**

**తార్నాక, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 5 :**






టీపీసీసీ, డీసీసీ నాయకులు, సికింద్రాబాద్ ఇంచార్జ్, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా లాలాపేటలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించారు. టీపీసీసీ సెక్రెటరీ అమర్నాథ్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బాణసంచా కాల్చి, కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమర్నాథ్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేయడంతో పాటు, హామీల్లో ప్రస్తావించని మరికొన్ని సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రభుత్వం చేపడుతోందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు, తీసుకున్న తప్పుడు నిర్ణయాల ప్రభావాన్ని ప్రజల దృష్టి నుంచి మళ్లించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై ఆ పార్టీ నాయకులు విమర్శలు చేస్తున్నారని అమర్నాథ్ గౌడ్ ఆరోపించారు. విమర్శలకు మాటలతో కాకుండా సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనులతోనే సమాధానం ఇస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో నమ్మకం మరింత బలపడుతోందని అన్నారు. కార్యక్రమంలో అనిరుధ్, శేఖర్, బాబా అశోక్, రాజు, ప్రసాద్, శివ సుధాకర్, శైలేందర్, అన్వర్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 3 ఇరాన్ ట్యాంకర్లను ధ్వంసం చేసిన అమెరికా

ఇరాన్ చమురు నౌకలపై (×తీఖఅఖఅ శీఅశ్రీ ఖఅఎవతీం) అమెరికా మరోసారి భీకర దాడులు చేసింది. మూడు నౌకలను ధ్వంసం చేసినట్లు అమెరికా మిలిటరీ వెల్లడించింది. తమ యుద్ధనౌకలపై ఇరాన్ క్షిపణులు ప్రయోగించడంతో ప్రతీకారంగా ఈ దాడులు చేపట్టినట్లు తెలిపింది. అవసరమైతే ఇరాన్ చమురు నౌకా దళాన్ని సైతం నాశనం చేస్తామని హెచ్చరించింది.తాము ధ్వంసం చేసిన ఇరాన్ నౌకలు కీలకంగా పనిచేశాయని, ఐఆర్‌జీసీ (×=+జ)కి షాడో నెట్‌వర్క్‌లా వ్యవహరించాయని అమెరికా పేర్కొంది. ఆ ప్రాంతంలో గస్తీ కాస్తున్న సమయంలో అమెరికన్ యుద్ధ నౌకలు ఇరాన్ జరిపిన దాడుల నుంచి తప్పించుకున్నాయని తెలిపింది.

## భూగర్భ డ్రైనేజీ కోసం నిధులు మంజూరు

**బ్రహ్మపురి కాలనీ వాసుల హర్షం**



**హైదరాబాద్,నాచారం, సెప్టెంబర్05, ( ట్రైనెట్ న్యూస్)**
శక్తి సాయినగర్ డివిజన్ పరిధిలోని బ్రహ్మపురి కాలనీలో భూగర్భ డ్రైనేజీ ఏర్పాటుకు రూ.14 లక్షలు మంజూరు కావడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి సహకారంతో పనులు మంజూరైనట్లు తెలిపారు. డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్.వి. కృష్ణ కిట్టు ఆధ్వర్యంలో శనివారం డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
గత పదేళ్లుగా బ్రహ్మపురి కాలనీ అభివృద్ధికి నోచుకోలేదని పేర్కొన్నారు. కాలనీలో నెలకొన్న డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి దీపాలు, తాగునీటి సమస్యలను మార్చిలో నిర్వహించిన ప్రజాపాలన--బస్తీబాట కార్యక్రమంలో పరమేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. సమస్యలను పరిష్కరించాలని ఆయన అధికారులకు సూచించారని చెప్పారు. భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభం కావడంతో కాలనీవాసులు కొబ్బరికాయలు కొట్టి, మిఠాయిలు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చారి, నరసింహగౌడ్, రాజిరెడ్డి, బాలరాజు, ఉపేందర్, భాష, సత్యనారాయణగౌడ్, సలీం, మల్లికార్జున్, రామ్‌రెడ్డి, రవికుమార్, సామిగౌడ్, రామ్మూర్తి, తిరుపతి, చంద్రమ్మ, సోయల్, నదీమ్, ఫిరోజ్‌ఖాన్, ధనంజయ, విజయరెడ్డి, కుమారస్వామి, రవీందర్, రాంప్రసాద్, నరేష్‌గౌడ్, రాజుగౌడ్, షేక్‌నూర్, షబ్బీర్, చేతన్, లక్ష్మణ్, లలిత, రజినిరెడ్డి, స్వీటీ, సఖి, బబిత, ప్రమీల, సానియా తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ నినో ప్రభావానికి తోడుగా విద్యుత్ కోతలతో వరిపంటకు నీటి పారుదలలో సమస్యలు

**చేతికి అందివచ్చే సమయంలో నీటిలభ్యతలో అసౌకర్యాలు**
**24గంటల విద్యుత్ లేక రైతుల ఇబ్బందులు**
**ట్యాంకర్లతో వరిపంటకు నీటిని పొయిస్తున్నరైతు మహేందర్ రెడ్డి**
**ట్రై నెట్ న్యూస్, సెప్టెంబరు05/:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో బోరుబావులలో నీళ్లు తగ్గిపోవడం,విద్యుత్ లోవోల్టేజ్ వల్ల, విద్యుత్ కోతల వలన, వర్షాలు కురవక పోవడం వల్ల చేతికి అందివచ్చే సమయంలో నీళ్లు లేకపోవడంతో ట్యాంకర్లతో వరిపంటకు నీటిని పోయిస్తున్న రైతు తిమ్మాపురం గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ తుమ్మల మహేందర్ రెడ్డి. కనీసం రోజుకు 40-50 ట్యాంకర్ల నీటిని పోయిస్తున్నను అని రైతు మహేందర్ రెడ్డి ఆవేదనతో తెలిపారు.భుమిలో నీటి లెవల్ తగ్గిపోయింది. వ్యవసాయానికి ఇచ్చే 24 గంటల విద్యుత్ను 12గంటలకు తగ్గించారు,ఆ12 గంటల్లో వచ్చే విద్యుత్కు కోతలు విధించటం వలన, వచ్చినప్పటికీ విద్యుత్ లోవోల్టేజ్ వలన మోటార్లు సక్రమంగా నడవలేకపోవడం వలన వరికి నీరు సరిపోవడం లేనందున ట్యాంకర్లతో నీటిని వరిపంటకు తడపడం జరుగుతుందని అన్నారు. అయినను సరిపడా నీటిని అందించలేక పోతున్నామనీ బాధతో పత్రికల వారికి తెలిపారు.ప్రజాప్రభుత్వం అని చెప్పుకోవడమే తప్ప రైతులకు చేసింది ఏమీ లేదని రైతు మహేందర్ రెడ్డి ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

త్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
ఆదివారం సెప్టెంబర్ 06, 2026
www.trinetnews.com

# ఆంధ్రప్రదేశ్ దేశంలో నంబర్ వన్‌గా ఉండాలంటే దానికి పునాది పాఠశాలల్లోనే సాధ్యశీ , భారత్ మళ్లీ విశ్వగురు స్థానానికి రావాలంటే దానికి ఉపాధ్యాయులే కీలకం

**రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య మంత్రి చంద్రబాబు కీలక సందేశం**

**(త్రై రాజా పెంటపాటీ బ్యూరో చీఫ్ ఏపీ)**






**అమరావతి సెప్టెంబర్ 5 త్రైనెట్ (ఏపీ)**
విద్యార్థులను భవిష్యత్ ప్రపంచానికి సిద్ధం చేసే బాధ్యత ఉపాధ్యాయులదేనని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యా వ్యవస్థలో సమూల మార్పులు రావాలని ఆకాంక్షించారు.
పాఠశాల స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు కోర్సులను రీస్ట్రక్చరింగ్ చేయాల్సిన అవసరం ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఏఐ, క్వాంటం, రోబోటిక్స్, డేటా అనలటిక్స్ వంటి ఆధునిక రంగాల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. విజయవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొనరు.
దేశ భవిత అయిన విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సాంకేతికతతో పాటు విద్యార్థుల్లో విలువలు, సంస్కృతి, దేశభక్తి, ప్రకృతి పట్ల ప్రేమను పెంపొందించాలని సూచించారు.
పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై మరింత పెరిగిందన్నారు. విద్య కేవలం థియరీకి పరిమితం కాకూడదని, విద్యార్థులు బయటకు వెళ్లి అనుభవపూర్వకంగా నేర్చుకునేలా అవకాశాలు కల్పించాలని సూచించారు.
పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యా విధానం ఉండాలనీ భవిష్యత్తును ముందుగానే ఊహించి నిర్ణయాలు తీసుకోవడం వల్లే ఐటీ విప్లవాన్ని అందిపుచ్చుకున్నామని సీఎం చెప్పారు.
పాలనా సంస్కరణలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వంటి అంశాలు తెలుగు వారిని అగ్రస్థానంలో నిలిపాయని పేర్కొన్నారు.
వచ్చే 10-15 ఏళ్లలో విభిన్నమైన భారతదేశాన్ని చూడబోతున్నామని అన్నారు.ఏడో తరగతి చదివే విద్యార్థులు సైతం ఏఐలో ప్రావీణ్యం సాధించేలా తీర్చిదిద్దాలని అన్నారు. ప్రతి పాఠశాలా మోడల్ స్కూల్‌గా మారితే కుటుంబాలు, గ్రామాలు, చివరకు దేశం మారుతుందని చెప్పారు.
2027 నాటికి రాష్ట్రంలో వంద శాతం అక్షరాస్యత సాధించాలనీ, భారత్ ప్రపంచంలో అగ్రస్థానంలో నిలవాలని చంద్రబాబు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ దేశంలో నంబర్ వన్‌గా ఉండాలనీ ఆ లక్ష్యానికి పునాది పాఠశాలల్లోనే పడాలని, దాన్ని సాధించేది ఉపాధ్యాయులేనని అన్నారు.
ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో విద్యాబోధన సవాళ్లతో కూడిన అంశంగా మారిపోయిందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. దీనికి పరిష్కారంగా ఆధ్యాత్మికతను, యోగా, ధ్యానం లాంటి ఉత్తమ పద్ధతుల్ని అలవాటు చేయాలని సీఎం పిలుపునిచ్చారు.
భారత్ మళ్లీ విశ్వగురు స్థానానికి రావాలంటే అది ఉపాధ్యాయుల వల్లే సాధ్యమని... విద్యార్థులను భవిష్యత్ నాయకులుగా తీర్చిదిద్దాలని సీఎం ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.
రాష్ట్రవ్యాప్తంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 175 మంది ఉపాధ్యాయులను ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సత్కరించారు. వారికి ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు.
ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్, ఎమ్మెల్సీ వర్లరామయ్య,ఎంపీ కేశినేని శివనాథ్ సహా విద్యాశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.
రాజా పెంటపాటీ త్రై నెట్ అమరావతి

# రాసి పెట్టుకోండి.. మీకు భవిష్యత్ లేదు..మీ బతుకులు చీకటిమాయమే

**మీకు అధికారం కలే**
**ఈ నెలాఖరుకు సిరిసిల్లకు వస్తా.**
**మా పాలనను చూసి బావ, బామ్మర్దులు గుక్క పెట్టి ఏడుస్తున్నారు**
**సీఎం రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు**

**హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 5;**
రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో సీట్లు పెరిగితే 117 సీట్లలో గెలుస్తామని, సీట్లు పెరగకపోతే 97 సీట్లతో కాంగ్రెస్ గెలుస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. 2024 నుంచి 2034 వరకు పదేళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని.. ఇదే బీఆర్ఎస్, బీజేపీలకు తన సవాల్ అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అనే మొక్కను ఏ ఎన్నికల్లోనూ తాను మొలవనివ్వనని హెచ్చరించారు. ఈ నెలాఖరుకు సిరిసిల్లకు వస్తా... మూడు రంగుల జెండా ఎగురవేస్తా.. వచ్చేనెల సిద్దిపేటపై దండయాత్ర చేస్తా.. కాస్కోవాలని సవాల్ చేశారు. నల్లగొండ జిల్లాలోని నకిరేకల్ నియోజకవర్గంలో సీఎం రేవంత్‌రెడ్డి శనివారం పర్యటించారు. ఈ పర్యటనలో రూ.345 కోట్లతో 12 అభివృద్ధి పనుల శిలాఫలకాలను సీఎం ఆవిష్కరించారు. నకిరేకల్‌లో 100 పడకల ప్రభుత్వాస్పత్రిని ప్రారంభించారు. ఈ ఆస్పత్రిలో పలు విభాగాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలు రఘువీర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగించారు.



**మీరిచ్చిన రైతు రుణమాఫీ మిత్తిలకే సరిపోయింది..**
'కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనలో గొప్ప పథకాలు అమలు చేస్తే కొంతమంది జీర్ణించుకోలేక.. ఊరూరు తిరుగుతున్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన... మా హయాంలోని వెయ్యి రోజుల పాలనను బేరీజు వేసుకోండి. మీరిచ్చిన రైతు రుణమాఫీ మిత్తిలకే సరిపోయింది. చివరి రైతు భరోసా వేస్తానని మోసగించి కేసీఆర్ గద్దె దిగారు. మీరు ఎగ్గొట్టిన రైతు భరోసా 32 నెలల్లో రూ.36 వేల కోట్లను రైతులకు మేము చెల్లించాం. ధాన్యం కొనుగోళ్లు, రైతు భరోసా, రుణమాఫీ 30 నెలల్లో చెల్లించాం. కోటి మంది ఆడబిడ్డలకు ఒక్కొక్కరికీ నెలకు రూ.10 వేల చొప్పున ఖర్చులు మిగిలాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం ఇందిరమ్మ రాజ్యంలో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉంటుంది. ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడం కోసం అన్ని పథకాల్లో వారిని భాగస్వామ్యం చేశాం. కేసీఆర్ ఏనాడైనా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించారా.?, మేము ఇచ్చే పథకాలు ఏమైనా ఇచ్చారా.?. ఫాంహౌస్‌కు పరిమితమైన కేసీఆర్ పిల్లి శాపనార్థాలకు ఉట్టి తెగదు. మీరే నోటిఫికేషన్లు ఇస్తే ఎందుకు మీ హయాంలో నియామకాలు చేపట్టలేదు. 72వేల ఉద్యోగాలను మొదటి ఏడాదిలోనే.. దేశంలో ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది' అని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు.

**కాకుల్లా ఊరు మీద బడి దోచుకునేందుకు తిరుగుతున్నారు..**
'కేసీఆర్ సీఎం అయితే హరీశ్‌రావు, కేటీఆర్‌లను మంత్రులను చేశారు. నేను సీఎం అయితే అందరికీ మంత్రి పదవులు, ఎంపీ పదవులు, ఎమ్మెల్సీలను చేశా. కేసీఆర్ సీఎం అయితే ఆయన విగ్రహం కోసం ఐదెకరాలకు కాంపౌండ్ పెట్టారు. కాకుల్లా ఊరు మీదబడి దోచుకునేందుకు తిరుగుతున్నారు. మా పాలనను చూసి బావ, బామ్మర్దులు గుక్క పెట్టి ఏడుస్తున్నారు. నాకు చదువు లేదని అంటున్నారు.. సంస్కారం ఉంది. కాబట్టే మీరు ఇలా ఉన్నారు. రాఖీ కట్టడానికి వచ్చిన సొంత చెల్లిని మెడబట్టి కేటీఆర్ గెంటారు. గుంటూరులో చదివిన నువ్వు తెలంగాణ కోసం ఏం చేశావ్. రాష్ట్రంలో కేసీఆర్ దోచుకున్న లక్ష కోట్లలో పది వేల కోట్లు ఇవ్వాల్సి వస్తుందని.. పార్టీ నుంచి, ఇంటి నుంచి ఆడబిడ్డను గెంటేశారు. మీరు మా ఆడబిడ్డలకు పథకాలు అందిస్తారా.?. సొంత ఆడబిడ్డను చూసుకోలేని వారు.. సమాజంలోని ఆడబిడ్డల బాగోగులు చూస్తారా.?. ఏ అంశంపై అయినా అసెంబ్లీలో చర్చించడానికి మేము సిద్ధం. మీరు అసెంబ్లీకి రావాలి. చేతనైతే తండ్రి, కొడుకులు అసెంబ్లీకి రావాలని... అన్ని విషయాలపై చర్చిద్దాం. కేసీఆర్ అసెంబ్లీకి రాకుండా రూ.22.1 కోట్లు జీతం తీసుకుని ఫామ్ హౌస్‌లో ఉన్నారు' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# రూ.18,250 కోట్ల ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ప్రణాళిక

- **లోటుపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు చేయాలి: మంత్రి ఉత్తమ్ ఆదేశం**

**వానాకాలంలో 65 లక్షల మెట్రిక్ టన్నుల**
- **ధాన్యం సేకరణకు తెలంగాణ సన్నద్ధం**

**అక్టోబర్ 1 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 8,283 కొనుగోలు కేంద్రాలు**
- **దేశీయ, అంతర్జాతీయ డిమాండ్‌పై అధ్యయనం అనంతరం ఏడు సన్న రకాల ఎంపిక**
- **తెలంగాణ బియ్యానికి అంతర్జాతీయ ఎగుమతి మార్కెట్‌ను అభివృద్ధి చేయాలి**

**హైదరాబాద్,త్రై నెట్ న్యూస్, సెప్టెంబరు05/:**
రూ.18,250 కోట్ల అంచనా విలువతో చేపట్టనున్న వానాకాలం ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎక్కడా లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ కార్యాచరణను అమలు చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు నిరీక్షించాల్సిన పరిస్థితి రాకూడదని, ధాన్యం విక్రయించిన అనంతరం నగదు చెల్లింపుల్లోనూ ఎలాంటి జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు.వానాకాలం ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అదనపు కలెక్టర్లు, జిల్లా పౌర సరఫరాల అధికారులు, తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్లు, ఇతర ఉన్నతాధికారులతో శనివారం మట్టి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శనివారం రోజు నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్--2026-27లో రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు ప్రభుత్వం సన్నద్ధమవుతోందని వెల్లడించారు.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 8,283 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. వీటిలో 3,180 ఐకేపీ కేంద్రాలు, 4,372 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కేంద్రాలు, మరో 731 ఇతర కొనుగోలు కేంద్రాలు ఉంటాయని వివరించారు. అక్టోబర్ 15 నుంచి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం కానున్న నేపథ్యంలో అక్టోబర్ 1 నాటికే అన్ని కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.కేంద్ర ప్రభుత్వం గ్రేడ్--ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2,461, సాధారణ రకం ధాన్యానికి రూ.2,441 కనీస మద్దతు ధరగా నిర్ణయించిందని తెలిపారు. దీనికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన ఏడు ప్రాధాన్య సన్న రకాల ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లించనున్నట్లు చెప్పారు.బీపీటీ--5204, ఆర్ఎన్ఆర్--15048, కేఎన్ఎం--1638, జై శ్రీరామ్, హెచ్ఎంటీ--సోనా, డబ్ల్యూజీఎల్--44, కేఎన్ఎం--7715 రకాలకు ఈ బోనస్ వర్తిస్తుందని వెల్లడించారు. ఈ ఏడు రకాలను ఏకపక్షంగా ఎంపిక చేయలేదని, దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో ఉన్న డిమాండ్‌ను శాస్త్రీయంగా అధ్యయనం చేసిన అనంతరమే మెరుగైన ధర లభించే అవకాశమున్న రకాలను గుర్తించామని వివరించారు.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించినా, బహిరంగ మార్కెట్‌లో అమ్ముకున్నా రైతుకు గిట్టుబాటు ధర లభించాలన్నదే ప్రభుత్వ అంతిమ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ బియ్యానికి దేశీయ మార్కెట్‌తోపాటు అంతర్జాతీయ స్థాయిలోనూ స్థిరమైన ఎగుమతి మార్కెట్‌ను అభివృద్ధి చేసేందుకు దీర్ఘకాలిక వ్యూహాన్ని రూపొందించాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని కొన్ని సందర్భాల్లో కొనుగోలు ధర కంటే తక్కువకు విక్రయించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ బియ్యం ఎగుమతులను ప్రోత్సహించి, అంతర్జాతీయ మార్కెట్‌లో స్థిరమైన డిమాండ్‌ను సృష్టించగలిగితే రాష్ట్ర రైతులకు మెరుగైన ధర లభించడంతోపాటు ధరల వ్యత్యాసం కారణంగా ప్రభుత్వంపై పడుతున్న ఆర్థిక భారాన్ని కూడా తగ్గించవచ్చని అభిప్రాయపడ్డారు.తెలంగాణలో పంటల సాగు విధానంలో వస్తున్న సానుకూల మార్పులను మంత్రి ప్రస్తావించారు. సాధారణంగా వానాకాలం సాగు వర్షాలపై ఆధారపడి ఉండగా, యాసంగి వేసవి పంట కావడంతో గతంలో వానాకాలంతో పోలిస్తే యాసంగి ధాన్యం దిగుబడి తక్కువగా ఉండేదన్నారు. ప్రస్తుతం యాసంగి ధాన్యం ఉత్పత్తి వానాకాలం స్థాయికి చేరుకోవడమే కాకుండా, కొన్ని సందర్భాల్లో దానిని అధిగమించడం తెలంగాణ వ్యవసాయ రంగంలో చోటుచేసుకున్న సానుకూల పరిణామమని పేర్కొన్నారు.ప్రస్తుత వానాకాలంలో 57.70 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగిందని, 119.57 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని ప్రభుత్వం అంచనా వేసినట్లు తెలిపారు. ఇందులో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ద్వారా 45 లక్షల మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం, 20 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యం కలిపి మొత్తం 65 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.నవంబర్, డిసెంబర్ నెలల్లో ధాన్యం రాక గరిష్ఠ స్థాయికి చేరుతుందని మంత్రి తెలిపారు. నవంబర్‌లో 24.72 లక్షల మెట్రిక్ టన్నులు, డిసెంబర్‌లో 25.32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తుగానే గోదాములు, గన్నీ సంచులు, రవాణా వాహనాలు, హమాలీలు, తూకం మరియు నాణ్యత నిర్ధారణ పరికరాలను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.రవాణా వ్యవస్థలో ఎదురవుతున్న సమస్యలను ప్రత్యేకంగా ప్రస్తావించిన మంత్రి, టెండర్లలో పాల్గొనే రవాణా కాంట్రాక్టర్లకు అవసరమైన సంఖ్యలో లారీలు సొంతంగా ఉన్నాయా లేదా వాటిని సమకూర్చుకునే విశ్వసనీయ ఏర్పాట్లు ఉన్నాయా అనే విషయాన్ని ముందుగానే నిర్ధారించాలని సూచించారు. రవాణా లోపాల కారణంగా కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలింపు నిలిచిపోవడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వవద్దని స్పష్టం చేశారు.ఈ సీజన్‌కు మొత్తం 16.25 కోట్ల గన్నీ సంచులు అవసరమవుతాయని, ప్రస్తుతం 3.50 కోట్ల సంచులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మిగిలిన సంచుల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులు, రాష్ట్ర మరియు కేంద్ర గిడ్డంగుల సంస్థల గోదాములు, రైతు వేదికలు, ప్రభుత్వ భవనాలు, ఇతర అనుమతించబడిన ప్రదేశాలను పరిగణనలోకి తీసుకుని ప్రతి జిల్లా సమగ్ర నిల్వ ప్రణాళికను సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. ధాన్యం రవాణా వాహనాలకు జీపీఎస్ ఆధారిత ట్రాకింగ్‌ను తప్పనిసరిగా అమలు చేయడంతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి అనధికారికంగా ధాన్యం రాకుండా సరిహద్దు తనిఖీ కేంద్రాలను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు."ధాన్యం కొనుగోలు యంత్రాంగం అంతా రైతు ప్రయోజనాల పరిరక్షణే పరమావధిగా పనిచేయాలి. కొనుగోలు కేంద్రాలను నిరంతరం తనిఖీ చేయాలి. రైతుల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి. తూకం, నాణ్యత పరీక్షల్లో పూర్తి పారదర్శకత పాటించాలి. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలిస్తూ, రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలి" అని మంత్రి స్పష్టం చేశారు."రూ.18,250 కోట్ల విలువైన 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు ప్రక్రియకు ప్రతి స్థాయిలోనూ సూక్ష్మ ప్రణాళిక అవసరం. రైతుకు సరైన ధర లభించాలి. చెల్లింపులు సకాలంలో జరగాలి. ఏ దశలోనూ రైతుకు అసౌకర్యం కలగకూడదు" అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

# సికింద్రాబాద్ జిల్లా సెక్రెటరీ రాజేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో.రెండో ఫేస్ సార్ న్యూ ఓటర్లు ఫామ్ 6 డిస్ట్రిబ్యూషన్



**హైదరాబాద్, త్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 5 :**
ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి -- సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ శ్రీ ర్యాల రాజేందర్ యాదవ్
ఈరోజు రెండో ఫేస్ కార్యక్రమం లో భాగంగా
మెట్టుగూడ కాంగ్రెస్ పార్టీ హెల్ప్ డిస్క్ ఎరుపాటు చేసి ఓటర్లు కి ఫార్మ్ 6 పంపిన చేసారు
ఈ కార్యక్రమం కాంగ్రెస్ నాయకులు , తూప్రాన్ రఘు ,గడ్డం మహి ,రాజన్ ,మరియు మహిళా నాయకురాలు రూత్ క్లారి, కస్తూరి, సంతోషి నిర్మల, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 1000 రోజుల దగా పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

**పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి -- జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి -- యూత్ డిక్లరేషన్ హామీలు అమలు చేయాలి**

**త్రై నెట్ న్యూస్,సెప్టెంబరు05/:**






కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల దగా పాలనను నిరసిస్తూ, పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని, పక్కాగా జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని, యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి ఆదేశానుసారం ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ యువజన, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 2,000 మంది యువజనులు, విద్యార్థులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి,బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి, అన్ని మండలాల యూత్ అధ్యక్షులు,బిఆర్ఎస్వీ అధ్యక్షులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.యువత, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడకుండా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు.

# చలో ఇందిరా పార్క్

**ఇందిరా పార్క్ ధర్నాలో పాల్గొన్న మోత్కూరు మండల బీజేపీ నాయకులు**



**త్రై నెట్ న్యూస్, సెప్టెంబరు05/:**
కాంగ్రెస్ నిర్ణయం భూ యజమానుల పాలిట పెనుశాపం! 22-ఏ ఆంక్షల పేరుతో ప్రజల సొంత భూములను అమ్ముకోలేని పరిస్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకురావడం దారుణమని మోత్కూరు మండల బీజేపీ నాయకులు మండిపడ్డారు. అవసరాలకు ఉపయోగపడాల్సిన సొంత భూమిని విక్రయించుకోలేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఇది ప్రజా పాలనా? లేక ప్రజల హక్కులపై ఆంక్షలా? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ప్రజల భూములకు విముక్తి కల్పించాల్సిన ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుండా మరింత జటిలం చేస్తోందని విమర్శించారు. 22-ఏ సమస్యను తక్షణమే పరిష్కరించి భూ యజమానులకు హక్కులు కల్పించాలి. లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు జితేందర్ రెడ్డి, మోత్కూరు మండల బీజేపీ అధ్యక్షులు గుధే మధుసూదన్ యాదవ్, బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి కొంపెల్లి గణేష్, పనకబండ గ్రామ ఉపసర్పంచ్ రాధారపు మల్లేశం, మండల పార్టీ ఉపాధ్యక్షులు లేలెల బాలనరసింహ, గుంటి సతీష్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పైళ్ల సతీష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు భీముడి తిరుమల రెడ్డి, బీజేపీ నాయకులు నల్లపోగుల వెంకన్న, కడమంచి సైదులు, ముక్కముల గణేష్, లోతుకుంట ధర్మ, రాధారపు చెందు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాల బలోపేతానికి యువత, విద్యార్థులు ముందుండాలి

■- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈటీ నరసింహ

హైదరాబాద్, ట్రై నెట్ న్యూస్, సెప్టెంబరు05/: సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఈటీ నరసింహ పుట్టినరోజు వేడుకలను ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు, ఉస్మానియా యూనివర్సిటీ జాయింట్ రిజిస్ట్రార్ ఉప్పరి ఎల్లేష్ ఆధ్వర్యంలో శనివారం సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఈటీ నరసింహకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈటీ నరసింహ మాట్లాడుతూ, తన పుట్టినరోజును పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థి ఉద్యమంలో కలిసి పనిచేసిన పాత సహచరులు, మిత్రులు తనను గుర్తు చేసుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విద్యార్థి దశ నుంచే అన్యాయానికి వ్యతిరేకంగా, విద్యార్థుల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం పోరాటాలు నిర్వహించిన అనుభవం తన రాజకీయ జీవితానికి ఎంతో స్ఫూర్తినిచ్చిందన్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అసమానతలు, నిరుద్యోగం, విద్యా--ఉపాధి రంగాల్లో నెలకొన్న సమస్యలపై యువత, విద్యార్థులు ప్రశ్నించే గొంతుకగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజా సమస్యలను పక్కన పెట్టి రాజకీయ లబ్ధి కోసం ప్రజలను విభజించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, వాటిని తిప్పికొట్టేందుకు ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో ప్రజాస్వామ్య విలువలు, లౌకికవాదం, సామాజిక న్యాయం, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం వామపక్ష, ప్రజాతంత్ర శక్తులు ఐక్యంగా పోరాడాలని అన్నారు. యువతే దేశ భవిష్యత్తు అని, యువతలో ప్రశ్నించే తత్వాన్ని, పోరాట స్ఫూర్తిని పెంపొందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థి, యువజన ఉద్యమాలను గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు విస్తరించి, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ఉప్పరి ఎల్లేష్ మాట్లాడుతూ, విద్యార్థి ఉద్యమంలో ఈటీ నరసింహతో కలిసి పనిచేసిన రోజులను గుర్తు చేసుకున్నారు. విద్యార్థి సమస్యలపై నిరంతరం పోరాడుతూ, ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించిన ఈటీ నరసింహకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మరెన్నో సంవత్సరాలు ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహిస్తూ ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బాల నరసింహ, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్రి శ్రీమన్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రెహమాన్, ప్రేమ్ కుమార్, ఏఐటీయూసీ నాయకులు కిషన్, శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి బండి సంజయ్‌ను విమర్శించే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదు..

■కరీంనగర్‌లో కేటీఆర్ నిర్వహించిన 'యువ సమర భేరీ' పూర్తిగా అట్టర్ ఫ్లాప్

■పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో యువతకు చేసిందేంటి?

■కుటుంబ వారసత్వ రాజకీయాలకు, ప్రజా పోరాటాలకు చాలా తేడా ఉంది

■కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్....

కరీంనగర్ ట్రై నెట్ న్యూస్, సెప్టెంబరు05/: కరీంనగర్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిర్వహించిన 'యువ సమర భేరీ' కార్యక్రమం పూర్తిగా అట్టర్ ఫ్లాప్ అయిందని , పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు యువత సమస్యలు గుర్తుకురాని కేటీఆర్‌కు, అధికారం కోల్పోయిన తర్వాతే 'యువ సమర భేరీ' పేరుతో యువత గుర్తుకు వచ్చారా అనికరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రశ్నించారు. శనివారం కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో మేయర్ కొలగాని శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమార్‌పై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను మేయర్ కొలగాని శ్రీనివాస్ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బండి సంజయ్ గురించి మాట్లాడే ముందు కేటీఆర్ తన రాజకీయ చరిత్రను ఒకసారి పరిశీలించుకోవాలని హితవు పలికారు. కార్యకర్త స్థాయి నుంచి ప్రజల మధ్య నిరంతరం పోరాడుతూ ఎంపీగా, కేంద్ర మంత్రిగా ఎదిగిన నాయకుడు బండి సంజయ్ అయితే, కేటీఆర్ మాత్రం కుటుంబ రాజకీయ వారసత్వంతో అధికారంలోకి వచ్చిన వ్యక్తి అని విమర్శించారు. "ఒకరు ప్రజల మధ్య నుంచి ఎదిగిన జననేత అయితే.. మరొకరు కుటుంబ వారసత్వంతో రాజకీయాల్లోకి వచ్చిన వారసుడు" అని ఆయన ఎద్దేవా చేశారు. కరీంనగర్ ప్రజలు ఎవరు ప్రజల కోసం పనిచేస్తున్నారో, ఎవరు ఎన్నికల సమయంలో వచ్చి రాజకీయ డైలాగులు చెబుతున్నారో స్పష్టంగా గమనిస్తున్నారన్నారు..పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో యువతకు ఇచ్చిన హామీలు, చేసిన అన్యాయాలను కేటీఆర్ మరిచిపోయారా అని ప్రశ్నించారు. ఇంటర్ విద్యార్థుల సమస్యలు, ఆత్మహత్యలపై అప్పట్లో బీఆర్ఎస్ ప్రభుత్వ తీవ్ర విమర్శలకు గురైన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. యువకులకు ప్రతి నెల నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేసి, వారి జీవితాలతో చెలగాట మాడారని ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో ఉద్యోగ నియామకాలు, పోటీ పరీక్షలు, పేపర్ లీకేజీల వ్యవహారాలతో నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోయిందన్నారు. యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. 317 జీవో కారణంగా ఉద్యోగులు, వారి కుటుంబాలు ఎదుర్కొన్న ఇబ్బందులకు అప్పటి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణ విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యం తోనే యువత భవిష్యత్తు ప్రమాదకరంగా మారిందని ఆయన ఆరోపించారు."పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు యువత ను పట్టించుకోని కేటీఆర్ అధికారం పోయిన తర్వాతే 'యువ సమర భేరీ' తో మళ్లీ రాజకీయ డ్రామాలు మొదలుపెట్టారని " ఘాటుగా విమర్శించారు. ముఖ్యంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం బండి సంజయ్ కుమార్ చేసిన కృషి , కేంద్రం నుంచి తీసుకొచ్చిన నిధులు ప్రజలకు తెలుసన్నారు. శాతవాహన యూనివర్సిటీకి 12బీ హోదా, ఎస్ఆర్ఆర్ కళాశాలకు అటానమస్ హోదా సాధించడంలో బండి సంజయ్ కృషి కీలకమని తెలిపారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి, నగరంలోని మౌలిక వసతుల కల్పనకు కేంద్ర నిధులు అందేలా ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. సిరిసిల్ల అభివృద్ధికి కేటీఆర్ తెచ్చిన నిధులెన్ని? ఆయన ప్రశ్నించారు. కరీంనగర్ అభివృద్ధిపై మాట్లాడుతున్న కేటీఆర్.. ముందుగా తాను ప్రాతినిధ్యం వహించిన సిరిసిల్ల మున్సిపాలిటీ అభివృద్ధికి ఎంతమేరకు నిధులు తీసుకొచ్చారో ప్రజలకు చెప్పాలని సవాల్ విసిరారు. "పదేళ్లు అధికారంలో ఉన్న కేటీఆర్.. సిరిసిల్ల మున్సిపాలిటీ అభివృద్ధికి నయాపైసా తెచ్చినవా?" అని ఆయన నిలదీశారు. కేసీఆర్, బోయినపల్లి వినోద్ కుమార్ లాంటి వారు ఎంపీలుగా ఉన్నప్పుడు కరీంనగర్‌కు ఏవిధమైన నిధులు తెచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్ని సభలు పెట్టినా, ఎంత పెద్ద రాజకీయ నినాదాలు చేసినా యువతను మోసం చేసిన బీఆర్ఎస్ చరిత్రను కరీంనగర్ ప్రజలు మరిచిపోరన్నారు.. కేటీఆర్ రాజకీయ విమర్శలు మాని, పదేళ్ల పాలనలో ప్రజలకు యువతకు జరిగిన అన్యాయాలపై ముందుగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ అభివృద్ధికి ఎవరు కృషి చేస్తున్నారో, రాజకీయ ప్రయోజనాల కోసం ఎవరు వస్తున్నారో ప్రజలు ఇప్పటికే స్పష్టంగా అర్థమైందని మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు బోయిన్పల్లి ప్రవీణ్ రావు, బండ రమణారెడ్డి, చొప్పరి జయశ్రీ, మాసం గణేష్, భూపతి రవీందర్, మేకల వెంకటేష్, ఒంటెల సత్యనారాయణ రెడ్డి, ఎన్నం ప్రకాష్, గాజ శివరాం, కర్రె అనిల్, పొన్నం మొండయ్య, కొలిపాక శ్రీనివాస్, సాధినేని మునిందర్ పాల్గొన్నారు

# హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద AI డేటా సెంటర్

■రూ.70 వేల కోట్ల పెట్టుబడి -- 7 వేల మందికి ఉద్యోగాలు

■ఎజూ--ఎఎజూవతీఋబశ్రీ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశం

హైదరాబాద్ ట్రై నెట్ న్యూస్, సెప్టెంబరు05/: హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద ఏఐ (ూ×) డేటా సెంటర్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయనున్నట్లు టీసీఎస్? అనుబంధ సంస్థ హైపర్ వాల్ట్ ప్రకటించింది. అందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. టీసీఎస్? ప్రతినిధుల బృందం ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డితో శనివారం సచివాలయంలో సమావేశమైంది. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మంత్రులు ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. టీసీఎస్? సీఈఓ కె. కృతివాసన్, సీఓఓ ఆర్తి సుబ్రమణియన్, హైపర్? వాల్ట్ ప్రెసిడెంట్ వి. రాజన్న, హైపర్? వాల్ట్ సీఈఓ, ఎండీ దీపేష్ నందా సమావేశంలో పాల్గొన్నారు. అమెరికా నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓపెన్? ఏఐ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ఉదయ్ రుద్రరాజు సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రభుత్వ సలహాదారు కె. రామకృష్ణారావు, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ బి. అజిత్‌రెడ్డి, టీజీఐఐసీ ఎండీ కె. శశాంక, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణాదిత్య, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ నిఖిల్ చక్రవర్తి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. హైదరాబాద్‌లో 250 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో 1 గిగావాట్ (1,000 మెగావాట్లు) సామర్థ్యంతో ఈ అత్యాధునిక ఏఐ డేటా సెంటర్ క్యాంపస్‌ను అభివృద్ధి చేయనున్నారు. హైపర్? వాల్ట్ తో పాటు భాగస్వామ్య సంస్థలు ఈ ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణకు దాదాపు రూ.70 వేల కోట్లు పెట్టుబడి పెట్టనున్నాయి. ఈ ప్రాజెక్టుతో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 7 వేల ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఏఐ కంపెనీలు, హైపర్‌స్కేలర్లు, గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్‌కు అవసరమైన భారీ కంప్యూటింగ్ మౌలిక వసతులను ఈ క్యాంపస్ అందించనుంది. అధిక సామర్థ్యమున్న కంప్యూటింగ్ వ్యవస్థలు, లిక్విడ్ కూలింగ్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ కేంద్రాన్ని తీర్చిదిద్దనున్నారు. దేశంలోని అత్యంత అధునాతన, అతిపెద్ద ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్యాంపస్‌లలో ఇది ఒకటిగా నిలవనుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణకే కాకుండా దేశానికి ఇది చారిత్రాత్మక ప్రాజెక్టు అని అన్నారు. ఏఐ విప్లవంలో హైదరాబాద్ ప్రపంచస్థాయిలో అగ్రగామిగా ఎదుగుతోందని అభిప్రాయపడ్డారు. ఏఐ మోడల్స్, కంప్యూటింగ్ సామర్థ్యం భవిష్యత్తులో కీలక ప్రజా మౌలిక వసతులుగా మారనున్న తరుణంలో ఆ సామర్థ్యం తెలంగాణలోనే అందుబాటులో ఉండటం రాష్ట్రానికి గొప్ప ప్రయోజనమని అన్నారు. తెలంగాణలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన టీసీఎస్ ప్రతినిధులను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. ప్రభుత్వం తరఫున తగిన సహాయ సహకారాలు అందిస్తామని ప్రకటించారు. టీసీఎస్? తీసుకున్న ఈ నిర్ణయంతో తన కల నెరవేరిందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఆశించిన విధంగా ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి బలమైన పునాది పడిందని అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్-2047 ప్రకారం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని సాధించే దిశగా ఈ ప్రాజెక్టు కీలక ముందడుగు అని అభివర్ణించారు. ఈ భారీ పెట్టుబడి ద్వారా ఏఐ, డేటా సెంటర్ల రంగంతో పాటు విద్యుత్, కూలింగ్, నెట్‌వర్కింగ్, నిర్మాణం, ఇంజినీరింగ్, ఆపరేషన్స్ వంటి అనుబంధ రంగాల్లో కొత్త అవకాశాలు ఏర్పడనున్నాయి. పర్యావరణానికి అనుకూలంగా గ్రీన్ ఎనర్జీ, వాటర్-న్యూట్రల్ డిజైన్‌తో ఈ క్యాంపస్‌ను అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన చర్చలకు 2026 జనవరిలో దావోస్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టాటా సన్స్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ మధ్య జరిగిన సమావేశం నాంది పలికింది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం, టీసీఎస్ ప్రతినిధులతో పలుమార్లు చర్చలు జరిపి కొద్ది నెలల్లోనే ప్రాజెక్టును కార్యరూపంలోకి తీసుకొచ్చాయి. దేశంలోని మరో ఐదు రాష్ట్రాల నుంచి పోటీ ఉన్నప్పటికీ తెలంగాణ ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును సాధించింది. ఈ ప్రాజెక్టుతో హైదరాబాద్‌ను గ్లోబల్ ఏఐ, డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యం మరింత చేరువైంది.

# హైదరాబాద్‌లో ఎస్ఐఆర్ విచారణ కేంద్రాలను అదనపు ప్రధాన ఎన్నికల అధికారి తనిఖీ చేశారు

హైదరాబాద్, ట్రై నెట్ న్యూస్, సెప్టెంబరు05/: 2026: తెలంగాణ అదనపు ప్రధాన ఎన్నికల అధికారి, శ్రీ వాసం వెంకటేశ్వర్లు రెడ్డి, ఐఏఎస్, ఓటర్ల జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా నాగార్జున కమ్యూనిటీ హాల్ మరియు యూసుఫ్‌గూడలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్దేశించిన విచారణ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీ సందర్భంగా, అదనపు ప్రధాన ఎన్నికల అధికారి బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓలు), బిఎల్ఓ సూపర్‌వైజర్లు మరియు సహాయ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి (ఏఈఆర్ఓ)లతో మాట్లాడి, అన్‌మ్యాపింగ్ మరియు అవకతవకల పత్రాల ధృవీకరణ పురోగతి గురించి ఆరా తీశారు. ఓటర్లు సమర్పించిన పత్రాలను స్వీకరించడానికి మరియు పరిశీలించడానికి జరుగుతున్న ఏర్పాట్లను ఆయన సమీక్షించారు మరియు కేసుల పరిష్కారానికి సంబంధించిన వివరాలను కోరారు. విచారణ ప్రక్రియ సమయంలో ఓటర్లందరికీ సరైన సహాయం అందేలా చూడాలని మరియు నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పత్రాల ధృవీకరణ జాగ్రత్తగా జరిగేలా చూడాలని శ్రీ వాసం వెంకటేశ్వర్లు రెడ్డి ఎన్నికల అధికారులను ఆదేశించారు. సరైన రికార్డులను నిర్వహించడం, వాటిని సకాలంలో పరిష్కరించడం యొక్క ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు. అంతేకాకుండా, ఈఆర్ఓ-61లో ఎస్ఐఆర్ కింద ప్రత్యేక ప్రచారాన్ని నిర్వహించడానికి చేసిన సన్నాహాలను ఆయన సమీక్షించి, ఓటర్లలో అవగాహనను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు.

# రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో ఇచ్చిన నినాదంఉద్యమంలా మారింది

మహేష్ కుమార్ గౌడ్, పీసీసీ చీఫ్...

హైదరాబాద్ ట్రై నెట్ న్యూస్, సెప్టెంబరు05/:




రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో ఇచ్చిన నినాదం ఉద్యమంలా మారిందనీ పేర్కొన్నారు తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి శాస్త్రీయంగా కుల సర్వే చేశారనీ కుల సర్వేలో తెలంగాణ రోల్ మోడల్ గా మారిందిలి100 రోజుల పాటు బీసీ హక్కుల గర్జన కార్యక్రమం జరగబోతుందను తెలిపారు కొప్పుల రాజు, సిడబ్ల్యుసి సభ్యులు...

గత ఐదు ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ,రాహుల్ గాంధీ,ఖర్గే జనాభా లెక్కలతో పాటు కులగణన చేయాలని మోదీపై ఒత్తిడి తెస్తున్నారుఈ అంశాన్ని దేశ వ్యాప్తంగా ఉద్యమంగా తీసుకువెళ్లాలని కాంగ్రెస్ భావిస్తోందనీ అన్నారు జనాభా లెక్కలతో ఓబీసీ కులగణన జరుగుతుందని బీహార్ ఎన్నికల్లో ప్రధాన మంత్రి మోదీ చెప్పారుజనాభా లెక్కల సేకరణ రెండు దశల్లో జరుగుతుందనీ చెప్పారు కానీ జనాభా లెక్కల్లో ఓబీసీ కులగణనను కేంద్ర ప్రభుత్వం చేయడం లేదుదీనిపై పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీ కేంద్రాన్ని నిలదీసిందిఫ్యామిలీ సర్వేతో పాటు ఓబీసీ కులగణన చేస్తామని పార్లమెంట్ లో అమిత్ షా చెప్పారనీ గుర్తు చేశారు కానీ ఫామ్ లో ఓబీసీ ప్రస్తావన లేదుతెలంగాణలో కులగణన చేసినప్పుడు ఓబీసీ కుల సంఘాలతో మాట్లాడి 134 ఓబీసీ కులాలను గుర్తించారన్నారు

తెలంగాణలో పర్ఫెక్ట్ గా ఓబీసీ కులగణన జరిగిందిగతంలో కేంద్ర ప్రభుత్వం సోషియో ఎకనమిక్ సర్వే చేసినప్పుడు 46 లక్షల కులాలు వచ్చాయికేంద్ర ప్రభుత్వం చేసేది కచ్చితమైన ఓబీసీ జనగణన కాదనీ ఓబీసీలో ఎన్ని కులాలు ఉన్నాయి అనేది లెక్కించడం సాధ్యం కాదుఓబీసీ సామాజిక న్యాయ అజెండా పదేళ్లుగా నెరవేరడం లేదనీ సృష్టం చేశారు

రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు 50 శాతం సీలింగ్ విధించిందిరిజర్వేషన్లపై 50 శాతం సీలింగ్ ఎత్తివేయాలని సీడబ్ల్యూసీలో నిర్ణయం తీసుకున్నాంలిఅని తెలిపారు ఓబీసీ కులాల డేటా ఖరారు అయితే రిజర్వేషన్లలో 50 శాతం సీలింగ్ ఎత్తివేయవచ్చుమహిళా రిజర్వేషన్లలో ఓబీసీ తెలంగాణలో కేసీఆర్ సమగ్ర సర్వే చేసినప్పుడు ఓబీసీ డేటా లేకుండా చేశారుకంద్ర ప్రభుత్వం వెంటనే ఓబీసీ కులగణన చేపట్టాలనీ ఓబీసీలకు దేశంలో అందాల్సిన ఫలాలు 10 సంవత్సరాలు వెనక్కి వెళ్లే అవకాశం ఉందిదీనిపై మల్లిఖార్జున ఖర్గే,రాహుల్ గాంధీ ఇద్దరూ ప్రధాన మంత్రి మోదీకి లేఖలు రాశారనీ పేర్కొన్నారు ఓబీసీ హక్కుల కోసం 100 రోజులు కార్యక్రమాన్ని ఏఐసీసీ తీసుకుందనీ తెలంగాణ మోడల్ ను ఫాలో కావాలని ఏఐసీసీ దేశ వ్యాప్తంగా ప్రచారం చేస్తోందన్నారు కులాల అడ్డుగోడలతోనే దేశంలో సమానత్వం రాలేదుకులాల లెక్కలతోనే ఏ కులం ఎంత వెనకబడి ఉంది అనేది తెలుస్తుందని50 శాతం జనాభా వద్ద కేవలం 3 శాతం సంపద ఉందిఎద్ద,పెద్ద కాంట్రాక్టులు ఎవరి చేతుల్లోకి వెళ్తున్నాయో గమనించాలన్నారు అగ్రవర్ణాల వారి చేతుల్లోనే పెద్ద కాంట్రాక్టులు ఉన్నాయిసరైన గణన,గణాంకాలు సాధించాలని అనుకుంటున్నాములిఅన్నారు

# ఓర్గ్ ద్వీప తీరంలో.. ఇరాన్ చమురు నౌకపై దాడి



పశ్చిమాసియాలో ఉద్రిక్తతల వేళ ఇరాన్‌కు చెందిన ఓ చమురు నౌక (×తీుఖఅఋఖఅ ాఅశ్రీ ఖఅఎవతీ)పై అమెరికా (ఖూ) దాడి చేసింది. టెహ్రాన్ ప్రధాన చమురు కేంద్రమైన ఖర్గ్ ద్వీప (ఖష్ఱుతీస్త్ర ×ంశ్రీఖఅ) జలాల్లో ఈ నౌక ప్రయాణిస్తున్న సమయంలో దానిపై క్షిపణి దాడి జరిగినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ దీవికి సమీపంలో పేలుళ్ల శబ్దాలు కూడా వినిపించినట్లు తెలుస్తోంది. ఆ ప్రాంతంలో పెద్ద ఎత్తున పొగ కమ్ముకున్న దృశ్యాలు కనిపించాయి. కాగా.. దాడికి గురైన నౌక ఎక్కడికి వెళ్తోంది..? అందులో ఎంత మంది సిబ్బంది ఉన్నారు? వారు సురక్షితమేనా కాదా? అనే వివరాలు ఇంకా తెలియరాలేదు. ఇరాన్ చమురుకు ఆయువుపట్టు లాంటి ఖర్గ్ ఐలాండ్ (ఖష్ఱుతీస్త్ర ×ంశ్రీఖఅ)పై భీకర దాడులు చేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల హెచ్చరించారు. ఈ క్రమంలోనే తాజాగా ఇరాన్ నౌకపై క్షిపణి దాడులు చోటుచేసుకోవడం గమనార్హం. దీంతో పశ్చిమాసియాలో పరిణామాలు ఏ మలుపు తిరుగుతాయన్నదానిపై ఉత్కంఠ నెలకొంది.

# మాస్కోకు ట్రంప్ దూతలు!

కీవ్: ఉక్రెయిన్‌పై దాడుల్ని రష్యా మరింత ఉధృతం చేసింది. తాజాగా రష్యా ప్రయోగించిన డ్రోన్ ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లోని భద్రతా విభాగం కేంద్ర కార్యాలయాన్ని ధ్వంసం చేసింది. ఒకవైపు అమెరికా ఆధ్వర్యంలో శాంతి చర్చలకై సన్నాహాలు జరుగుతుండగా రష్యా ఇలాంటి దాడులకు పాల్పడుతోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ శుక్రవారం ఆరోపించారు. మరోవైపు శాంతి చర్చల్లో పాల్గొనేందుకు అమెరికా దౌత్య ప్రతినిధులు స్టీవ్ విట్కాఫ్, జారెడ్ కుష్నర్‌లు వచ్చే వారం మాస్కో, కీవ్ నగరాల్లో పర్యటించనున్నారు. వీరి పర్యటన నేపథ్యంలో రష్యాపై కాల్పుల విరమణ పాటించనున్నట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రకటించారు.

# ఆలయ పునరుద్ధరణకు చర్యలు: పాక్

ఇస్లామాబాద్: వందేళ్ల చరిత్ర ఉన్న ఒక ఆలయాన్ని తమ దేశంలో ఉద్దేశపూర్వకంగా కూల్చివేసినట్లు వచ్చిన ఆరోపణల్ని పాకిస్థాన్ శుక్రవారం తిరస్కరించింది. వర్షం కారణంగా కూలిపోయిన ఆ ఆలయాన్ని పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టామని పాక్ పేర్కొంది. పాకిస్థాన్‌లోని పంజాబ్ రాష్ట్రం సిరాజ్ గ్రామంలో ఈ ఆలయం ఉంది. ఆలయ కూల్చివేతను భారత్ బుధవారం ఖండించిన సంగతి తెలిసిందే. భారత్ ఆరోపణ రాజకీయ దురుద్దేశాలతో కూడుకొని ఉందని పాకిస్థాన్ విదేశాంగ శాఖ పేర్కొంది.

# కోల్ గ్యాసిఫికేషన్ స్కీమ్‌కు దరఖాస్తులు వచ్చాయి: కేంద్రం క్లారిటీ

కోల్ గ్యాసిఫికేషన్ స్కీమ్‌కు ఆదరణ లభించలేదంటూ వచ్చిన వార్తల్ని కేంద్రం ఖండించింది. రూ.37,500 కోట్ల ప్రోత్సాహక పథకం కింద ఈ ప్రాజెక్ట్ ఏర్పాటుకు ఎవరూ ముందుకు రాలేదన్న వాదనను తోసిపుచ్చింది. అవన్నీ అవాస్తవాలని, ఇలాంటి అసత్యాలు ప్రాజెక్ట్‌పై ఎలాంటి ప్రభావం చూపబోవని బొగ్గు గనుల మంత్రిత్వశాఖ ఓ ప్రకటనలో స్పష్టం చేసింది.

ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు తాల్చేర్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ (ఎ్ఖీూ), ఎన్‌టీపీసీ నుంచి ఇప్పటికే దరఖాస్తులు వచ్చాయని బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. కంపెనీల నుంచి ఒక్క దరఖాస్తు కూడా రాలేదన్న వాదనను తోసిపుచ్చిన కేంద్రం.. తొలి రౌండ్ అప్లికేషన్ విండో ప్రక్రియ సెప్టెంబర్ 7న ముగుస్తుందని స్పష్టం చేసింది. ఈ స్కీమ్‌లో భాగంగా దాదాపు 25 ప్రాజెక్టులకు గానూ.. రూ.2.5- 3 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేస్తోంది. తద్వారా 50 వేల ఉద్యోగాలు సృష్టించొచ్చని భావిస్తోంది. 2030 నాటికి 100 మిలియన్ టన్నుల బొగ్గును గ్యాసిఫికేషన్ చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది.



భారత్ ఇంధన అవసరాలకు దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలనే ఉద్దేశంతో దేశీయ బొగ్గు నిల్వలను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు 'బొగ్గు వాయువీకరణ (కోల్ గ్యాసిఫికేషన్)' ప్రక్రియకు కేంద్రం సంకల్పించింది. రూ.37,500 కోట్ల ప్రోత్సాహక పథకానికి మే నెలలో ప్రధాని మోదీ నేతృత్వంలోని క్యాబినెట్ ఆమోద ముద్ర వేసిన విషయం తెలిసిందే.

# కలిసొచ్చిన ఏఐ రంగం..

## 15 ట్రిలియన్ డాలర్లకు చేరిన కుబేరుల సంపద

కృత్రిమ మేధ కారణంగా ఒకవైపు చాలామంది ఉద్యోగాలు కోల్పోతుంటే.. మరోవైపు పెద్ద పెద్ద కంపెనీలు భారీగా సంపద సృష్టిస్తున్నాయి. ఏఐ రంగంలో పెట్టుబడులు కలసిరావడంతో ప్రపంచవ్యాప్తంగా సంపన్నుల జనాభా పెరుగుతోంది. గతేడాది బిలియనీర్ల సంఖ్య దాదాపు 3800కు చేరినట్లు గ్లోబల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్ అల్ట్రాటా తన వెల్త్ రిపోర్ట్‌లో వెల్లడించింది. వీరి మొత్తం సంపద సుమారు 15.1 ట్రిలియన్ డాలర్లకు (భారత కరెన్సీ ప్రకారం.. రూ.1,417.37 లక్షల కోట్లు) చేరుకున్నట్లు తెలిపింది.

గత 5 ఏళ్లలో ఏఐ రంగంలో సగటున 30 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.283.25 కోట్లు) వరకు పెట్టుబడులు చేసిన కంపెనీలు అధిక మార్కెట్ విలువను సాధించాయని అల్ట్రాటా తన నివేదికలో పేర్కొంది. దీంతో బిలియనీర్ల సంపద 12.8 శాతం పెరగ్గా.. కుబేరుల సంఖ్య 8.2 శాతం ఎగబాకింది. ఏఐ రంగానికి సంబంధించిన టెక్నాలజీ స్టాక్స్‌లో పెట్టుబడులు భారీ సంపద సృష్టించాయని నివేదిక వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కుబేరుల మొత్తం సంపదలో.. 27శాతం కేవలం 29 మంది సూపర్ బిలియనీర్ల (50 బిలియన్ డాలర్లను మించి ఆదాయం ఉన్న వారిని ఇలా పరిగణిస్తారు) వద్దే ఉన్నట్లు పేర్కొంది. అత్యధికంగా 1,337 మంది బిలియనీర్లతో ఉత్తర



అమెరికా మొదటి స్థానంలో నిలవగా, 1,081 మందితో ఐరోపా రెండో స్థానంలో ఉంది. ఆసియాలో 881 మంది బిలియనీర్లు ఉన్నారు. మొత్తం సంపన్నుల్లో మహిళలు కేవలం 13 శాతం మాత్రమే ఉండడం గమనార్హం.

# జాగ్వార్ ల్యాండ్ రోవర్ కంపెనీలో 4వేల ఉద్యోగాలు కోత!

టాటా మోటార్స్‌కు చెందిన లగ్జరీ కార్ల తయారీ సంస్థ జాగ్వార్ ల్యాండ్ రోవర్ (జీూ=) భారీ సంఖ్యలో ఉద్యోగులను తొలగించే యోచనలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. రాబోయే రెండేళ్లలో బ్రిటన్‌లో దాదాపు 4 వేల ఉద్యోగాలకు కోత విధించనున్నట్లు 'ది టైమ్స్' కథనం పేర్కొంది. అమెరికా టారిఫ్‌లు, వాహన తయారీ ఖర్చులు పెరగడం, విక్రయాలు తగ్గడమే ఇందుకు కారణమని తెలిపింది.

మరోవైపు, ఉద్యోగాల కోతకు సంబంధించి ఇప్పటికే సిబ్బందికి సమాచారం అందజేశామని, త్వరలోనే ఇందుకు సంబంధించిన ప్రకటన వెలువడనున్నట్లు కంపెనీ పేర్కొన్నట్లు సదరు వార్తా కథనం తెలిపింది. ఆర్థికపరమైన అంశాలకు తగ్గట్టుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వేతన సిబ్బంది, మేనేజ్‌మెంట్ టీమ్‌లపై ఈ ప్రభావం పడే అవకాశం ఉంది. కాగా, బ్రిటన్‌లో అతిపెద్ద కార్ల తయారీ సంస్థల్లో ఒకటైన జేఎల్ఆర్ సంస్థ.. బ్రిటన్‌లో సుమారు 34 వేల మందికి ఉపాధి కల్పిస్తోంది.

ఎలక్ట్రిక్ వాహనాల తయారీకి అయ్యే భారీ వ్యయం, చైనా నుంచి ఎదురవుతున్న తీవ్రమైన పోటీ, అంతర్జాతీయ ఆంక్షల ఒత్తిళ్లను



తట్టుకొనేందుకే కంపెనీ ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తోంది. ఈ ఏడాది జూన్ చివరి నాటికి కంపెనీ ఆదాయం దాదాపు 10 శాతం వరకు తగ్గడం గమనార్హం. మరోవైపు, జర్మనీ కార్ల తయారీ దిగ్గజం ఫోక్స్‌వ్యాగన్ కూడా లక్ష ఉద్యోగాలకు కోత విధిస్తున్నట్లుగా ప్రకటించిన సంగతి తెలిసిందే.

# జీవితకాల గరిష్ఠానికి ఫారెక్స్ నిల్వలు



ముంబయి: మన దేశ విదేశీ మారకపు (ఫారెక్స్) నిల్వలు సరికొత్త జీవితకాల గరిష్ఠ స్థాయికి చేరాయి. ఆగస్టు 28తో ముగిసిన వారానికి 11.475 బిలియన్ డాలర్లు పెరిగి 740.803 బి.డాలర్లకు చేరాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) శుక్రవారం గణాంకాలు వెల్లడించింది. అంత క్రితం వారం కూడా నిల్వలు 12.422 బి.డాలర్ల మేర పెరిగి 729.328 బి.డాలర్లకు పెరిగాయి. గతంలో ఫిబ్రవరి 27తో ముగిసిన వారంలో 728.94 బి.డాలర్ల వద్ద జీవితకాల గరిష్ఠానికి చేరగా, తాజాగా ఆ రికార్డును అధిగమించాయి. ఆర్‌బీఐ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం..

ఫారెక్స్ నిల్వల్లో ప్రధాన భాగమైన విదేశీ కరెన్సీ ఆస్తులు ఆగస్టు 28తో ముగిసిన వారంలో 9.337 బి.డాలర్ల మేర పెరిగి 600.67 బి.డాలర్లకు చేరాయి.

పసిడి నిల్వలు 2.191 బి.డాలర్ల మేర పెరిగి 116.409 బి.డాలర్ల(సుమారు రూ.11 లక్షల కోట్లు)కు చేరాయి.

మన దేశ ప్రత్యేక ఉపసంహరణ హక్కులు (ఎస్‌డీఆర్‌లు) మాత్రం 43 మి.డాలర్ల మేర తగ్గి 18.81 బి.డాలర్లకు పరిమితమయ్యాయి.

అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) వద్ద మన దేశ నిల్వల స్థితి కూడా 11 మి.డాలర్ల మేర తగ్గి 4.914 బి.డాలర్లకు పరిమితమైంది.

# ఎన్‌ఎస్‌ఈ పబ్లిక్ ఇష్యూ సెప్టెంబరు 15 విడుదల!




**పదేళ్ల నిరీక్షణ అనంతరం సెబీ నుంచి అనుమతులు**
**దేశంలోనే అతిపెద్ద ఐపీఓగా నిలిచే అవకాశం**
**వచ్చే వారం ధరల శ్రేణిపై ప్రకటన**

మార్కెట్ వర్గాలు చాన్నాళ్లుగా ఆతృతతో ఎదురుచూస్తున్న నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ (ఎన్‌ఎస్‌ఈ) పబ్లిక్ ఇష్యూకు సెబీ ఆమోదముద్ర వేసింది. ఇష్యూ పరిమాణం రూ.30,000 కోట్లుగా ఉండొచ్చని చెబుతున్నారు. ఇప్పటివరకు చూస్తే దేశ స్టాక్ మార్కెట్ చరిత్రలోనే అతిపెద్ద ఐపీఓల్లో ఒకటిగా ఇది నిలిచే అవకాశం ఉంది. సెప్టెంబరు 15న ఎన్‌ఎస్‌ఈ ఐపీఓ ప్రారంభం కావచ్చని ఈ పరిణామాలను దగ్గర నుంచి గమనిస్తున్న వర్గాలు చెబుతున్నాయి. సెప్టెంబరు 24 లేదా 25న స్టాక్ ఎక్స్ఛేంజీలో షేర్లు నమోదవుతాయని అంటున్నారు. ఐపీఓలో భాగంగా విక్రయించే షేర్లకు ధరల శ్రేణి, ఇతరత్రా కీలక వివరాలను వచ్చే వారంలో (11న) ఎన్‌ఎస్‌ఈ ప్రకటించే అవకాశం ఉంది.

దశాబ్ద కాలంగా ఎదురుచూపులు..

కోలొకేషన్ వివాదంతో నియంత్రణపరమైన అడ్డంకుల వల్ల దాదాపు దశాబ్దకాలంగా ఈ ఐపీఓ జాప్యం అవుతూ వచ్చింది.

తొలుత రూ.10,000 కోట్ల సమీకరణ లక్ష్యంతో 2016లో ఎన్‌ఎస్‌ఈని లిస్టింగ్ చేయాలని భావించారు. అయితే పాలనాపరమైన వైఫల్యాలు, కోలొకేషన్ కేసు దృష్ట్యా ఐపీఓకి తప్పనిసరి అయిన నో-అబ్జెక్షన్ సర్టిఫికేట్ (ఎన్‌ఓసీ)ను ఇవ్వడానికి సెబీ నిరాకరించింది.

అప్పటి నుంచి కేసుల పరిష్కారానికి చర్యలు చేపడుతూనే.. 2019, 2020, 2024లో సెబీ నుంచి ఎన్‌ఓసీ పొందేందుకు ఎన్‌ఎస్‌ఈ ప్రయత్నించింది.

ఎట్టకేలకు ఈ ఏడాది ప్రారంభంలో కో-లొకేషన్, డార్క్ ఫైబర్ కేసుల వ్యవహారాలను సెబీతో ఎన్‌ఎస్‌ఈ పరిష్కరించుకొని ఎన్‌ఓసీ పొందడంతో ఒక కీలక అడుగు పడినట్లయ్యింది.

ఈ ఏడాది జూన్ 17న ఎన్‌ఎస్‌ఈ తన ఐపీఓ ముసాయిదా పత్రాలను సెబీ వద్ద దాఖలు చేయగా.. సెప్టెంబరు 4న తుది అనుమతులు లభించాయి.

పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ రూపంలోనే..

ఎన్‌ఎస్‌ఈ సమర్పించిన ఐపీఓ ముసాయిదా పత్రాల ప్రకారం...ఈ ఇష్యూ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) రూపంలో ఉంటుంది. తాజా షేర్లను జారీ చేయడం లేదు. ప్రతిపాదిత ఐపీఓ ప్రక్రియలో ప్రస్తుత వాటాదార్లు సుమారు 6% వాటాకు సమానమైన 14.89 కోట్ల షేర్లను విక్రయించనున్నారు.

**ఇప్పటివరకు దేశంలో అతిపెద్ద ఐపీఓలు ఇలా..**

| కంపెనీ | సంవత్సరం | సమీకరణ(రూ.కోట్లలో) |
|---|---|---|
| హ్యుందాయ్ మోటార్ ఇండియా | 2024 | 27,858.75 |
| ఎల్ఐసీ | 2022 | 20,557.23 |
| పేటీఎం | 2021 | 18,300 |
| టాటా కేపిటల్ | 2025 | 15,511.87 |
| కోల్ ఇండియా | 2010 | 15,200 |

ప్రధానంగా ఎస్‌బీఐ 2.48 కోట్లు, ఎంఎస్ స్ట్రాటజిక్ (మారిషస్) లిమిటెడ్ 1.60 కోట్ల షేర్ల చొప్పున విక్రయించనున్నాయి. ఎన్‌ఎస్‌ఈలో ఎస్‌బీఐకి 3.23%, అనుబంధ సంస్థ ఎస్‌బీఐ కేపిటల్ మార్కెట్స్‌కు 4.33 శాతం వాటాలు ఉన్నాయి.

ఎన్‌ఎస్‌ఈలో 10.82 శాతం వాటాతో అతిపెద్ద వాటాదారుగా ఉన్న ఎల్ఐసీ ఈ పబ్లిక్ ఇష్యూ ద్వారా ఎటువంటి షేర్లను విక్రయించడం లేదు.

ఎన్‌ఎస్‌ఈ మార్కెట్ విలువ సుమారు రూ.5 లక్షల కోట్లుగా ఉంటుందని అంచనా. ఐపీఓలో 6 శాతం వాటాను ప్రస్తుత వాటాదార్లు విక్రయిస్తుండటంతో ఇష్యూ పరిమాణం రూ.30,000 కోట్లుగా ఉండొచ్చని లెక్కగడుతున్నారు.

ఇష్యూ ధరల శ్రేణి రూ.2000 దరిదాపులో ఉండొచ్చని బ్యాంకర్లు అంచనా వేస్తున్నాయి.

జియో ఐపీఓ వస్తే.. రెండో స్థానానికి

ముకేశ్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన డిజిటల్ సేవల సంస్థ జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీఓకు కూడా సెబీ ఆమోదం తెలిపింది. ఈ ఇష్యూ పరిమాణం రూ.37,700 కోట్లుగా ఉండొచ్చని చెబుతున్నారు. జియో కంటే ముందే ఎన్‌ఎస్‌ఈ ఐపీఓనే వచ్చే అవకాశం ఉండటంతో.. దేశంలో ఇప్పటివరకు అతి పెద్ద ఐపీఓగా ఎన్‌ఎస్‌ఈదే అవుతుంది. ఆ తర్వాత జియో ఐపీఓ వచ్చాక... ఈ సంస్థదే అతిపెద్ద ఐపీఓగాను, ఎన్‌ఎస్‌ఈ ఐపీఓ రెండో స్థానంలో ఉంటుంది.

# 4 రోజుల తర్వాత మళ్లీ లాభాలు

**ఎఫ్ఐఐ విక్రయాలు: రూ.3,112 కోట్లు**
**డీఐఐ కొనుగోళ్లు: రూ.8,930 కోట్లు**




నాలుగు రోజుల వరుస నష్టాల నుంచి దేశీయ సూచీలు శుక్రవారం బలంగా పుంజుకున్నాయి. సానుకూల అంతర్జాతీయ సంకేతాల నేపథ్యంలో లోహ, ప్రైవేట్ బ్యాంకులు, చమురు షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి 8 పైసలు పెరిగి 94.43 వద్ద ముగిసింది. బ్యారెల్ ముడిచమురు 0.40% తగ్గి 95.14 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

బీఎస్ఈలోని నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.1.17 లక్షల కోట్లు పెరిగి రూ.488.25 లక్షల కోట్ల (5.17 లక్షల కోట్ల డాలర్ల)కు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 505 పాయింట్ల లాభం (క్రితం ముగింపు 76,152.86 పాయింట్లు)తో 76,657.02 వద్ద ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కదలాడిన సూచీ, ఇంట్రాడేలో 76,883.14 వద్ద గరిష్ఠాన్ని నమోదుచేసింది. చివరకు 362.57 పాయింట్ల లాభంతో 76,515.43 వద్ద ముగిసింది. నిఫ్టీ 24.25 పాయింట్లు పెరిగి 23,897.70 దగ్గర స్థిరపడింది. ఇంట్రాడేలో ఈ సూచీ 23,895.85- 24,005.75 పాయింట్ల మధ్య చలించింది.

సెన్సెక్స్ 30 షేర్లలో 20 లాభపడ్డాయి. టాటా స్టీల్ 2.91%, రిలయన్స్ 1.61%, బజాజ్ ఫైనాన్స్ 1.47%, ట్రెంట్ 1.34%, అదానీ పోర్ట్స్ 1.33%, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 1.30%, కోటక్ బ్యాంక్ 1.15%, అల్ట్రాటెక్ 1.11%, టైటన్ 1.01% రాణించాయి. భారతీ ఎయిర్‌టెల్ 1.24%, హెచ్‌సీఎల్ టెక్ 1.24%, ఎటర్నల్ 1.09% నష్టపోయాయి. రంగాల వారీ సూచీల్లో.. లోహ 1.42%, హౌసింగ్ ఫైనాన్స్ 1.41%, టెలికాం 1.39%, బీమా 1.37% మెరిశాయి. స్థిరాస్తి, యంత్ర పరికరాలు, వాహన, ఆరోగ్య సంరక్షణ, హాస్పిటల్స్, ఐటీ నిరాశపరిచాయి. బీఎస్ఈలో 2388 షేర్లు లాభపడగా, 1991 స్క్రిప్‌లు నష్టపోయాయి. 251 షేర్లలో ఎటువంటి మార్పులేదు.

ఆస్టర్ డీఎం క్వాలిటీ కేర్ లిమిటెడ్‌లో ప్రమోటర్లయిన ఆజాద్ మూపెన్, ఆయన కుటుంబ సభ్యులు తమ భాగస్వామ్యాన్ని మరింత పెంచుకున్నారు. దాదాపు రూ.350.34 కోట్లతో 0.57 శాతం వాటాలను కొనుగోలు చేశారు. దీంతో సంస్థలో వీరి మొత్తం వాటా 24.58 శాతానికి చేరింది.

ఐపీఓ సమాచారం

ఎల్‌సీసీ ప్రాజెక్ట్స్ ఐపీఓ సెప్టెంబరు 9న ప్రారంభమై 11న ముగియనుంది. ఇందుకు ధరల శ్రేణిగా రూ.139-146 నిర్ణయించారు. గరిష్ఠ ధర వద్ద కంపెనీ రూ427 కోట్లు సమీకరించనుంది.

కరంతారా ఇంజినీరింగ్ రూ.875 కోట్ల ఐపీఓ 9న ప్రారంభమై 11న ముగియనుంది. ధరల శ్రేణిగా రూ.241-254 నిర్ణయించారు. గరిష్ఠ ధర ప్రకారం కంపెనీ మార్కెట్ విలువ రూ.8174 కోట్లుగా నమోదుకావొచ్చు.

రెంటోమోజో రూ.1256 కోట్ల ఐపీఓ 9న ప్రారంభమై 11న ముగియనుంది. ధరల శ్రేణి రూ.384-404.

మణిపాల్ పేమెంట్ అండ్ ఐడెంటిటీ సొల్యూషన్స్ రూ.805 కోట్ల ఐపీఓ 9న ప్రారంభమై 11న ముగియనుంది. ధరల శ్రేణిగా రూ.322-339 నిర్ణయించారు.

# విజయ్‌కు థాంక్స్ చెప్పిన అజిత్




తమిళనాడులో క్రీడా మౌలిక వసతుల కల్పన దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై అగ్రకథానాయకుడు అజిత్ కుమార్ ) హర్షం వ్యక్తం చేశారు. చెన్నైలో అధునాతన 'ఒలింపిక్ సిటీ'తో పాటు మోటార్ స్పోర్ట్స్ సిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించిన ముఖ్యమంత్రి విజయ్‌కి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. యువతలో క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు ఈ చర్యలు ఎంతగానో దోహదపడుతాయన్నారు."నేను మోటార్ స్పోర్ట్స్‌లో చురుగ్గా పాల్గొంటాను. ఈ సందర్భంగా వ్యోమగామి నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ చెప్పిన ఒక కొటేషన్‌ను మార్చి చెప్పాలనుకుంటున్నా. 'తమిళనాడు ప్రభుత్వం వేసిన ఈ ఒక్క చిన్న అడుగు.. భారత మోటార్‌స్పోర్ట్స్ రంగానికి ఒక పెద్ద ముందడుగు'. ముఖ్యమంత్రి విజయ్ చేపట్టే ప్రతి ప్రయత్నం విజయవంతం కావాలని ఆశిస్తున్నాను. ముఖ్యంగా క్రీడా రంగంలో రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలన్నీ గొప్ప విజయం సాధించాలి" అని అజిత్ పేర్కొన్నారు. ఈ ఒలింపిక్ సిటీ గురించి విజయ్ గురువారం అసెంబ్లీలో ప్రకటించిన సంగతి తెలిసిందే. తమిళనాడు స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్మించబోయే ఈ ఒలింపిక్ సిటీలో అంతర్జాతీయ స్థాయి క్రీడా ప్రాంగణాలు, అత్యాధునిక శిక్షణ పరికరాలు, హై-పెర్ఫార్మెన్స్ ట్రైనింగ్ సెంటర్లతో పాటు స్పోర్ట్స్ సైన్స్, స్పోర్ట్స్ మెడిసిన్ సెంటర్లను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇక, రేసింగ్ అంటే అజిత్‌కు మహా ఇష్టం. సినిమా చిత్రీకరణ నుంచి బ్రేక్ దొరికితే చాలు బైక్స్, కార్లతో చక్కర్లు కొడుతుంటారు. మోటార్ సైకిల్ టూరిజాన్ని ప్రోత్సహించేందుకు ఆయన ఓ స్టార్టప్‌ను ఏర్పాటు చేశారు. 'అజిత్‌కుమార్ రేసింగ్' పేరుతో టీమ్‌ను కూడా ప్రకటించిన విషయం తెలిసిందే.

# ఎన్టీఆర్ డ్రాగన్ కోసం అలియాభట్



అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ నటిస్తున్న 'డ్రాగన్' సినిమా తారాగణం ఎంపిక ఇంకా పూర్తి కాలేదు. ఒకవైపు చిత్రీకరణ కొనసాగిస్తూనే.. మరోవైపు నటీనటుల ఎంపికపై దృష్టి పెడుతూ వచ్చారు దర్శకుడు ప్రశాంత్ నీల్. ఇప్పుడు అందుకు సంబంధించిన కసరత్తులు తుదిదశకు చేరుకున్నట్టు సమాచారం. బాలీవుడ్ కథానాయకుడు షాహిద్ కపూర్ ఇందులో నటిస్తున్నట్టు చాలా రోజులుగా ప్రచారం సాగుతోంది. ఆయనతోపాటు ప్రముఖ కథానాయిక అలియాభట్ పేరు కూడా తాజాగా తెరపైకి వచ్చింది. ఓ కీలక పాత్రలో అలియా నటించేందుకు అంగీకారం తెలిపారని బాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమాలో అనిల్ కపూర్ ఓ కీలక పాత్రని పోషిస్తున్న సంగతి తెలిసిందే. బలమైన తారాగణంతో 'డ్రాగన్' మరింత ఆసక్తిని, అంచనాల్ని రేకెత్తిస్తోంది. ఎన్టీఆర్‌ని ఢీ కొట్టే పాత్రలో షాహిద్ కపూర్ నటించనున్నట్టు తెలుస్తోంది. ఎన్టీఆర్ భుజానికి శస్త్రచికిత్స జరగడంతో ఆయన కొన్నాళ్లుగా చిత్రీకరణకు దూరంగా ఉన్నారు. ఆయన రంగంలోకి దిగేలోపు నటీనటుల ఎంపిక ప్రక్రియని పూర్తి చేసి, సినిమాని వేగంగా పూర్తి చేయాలనే ఆలోచనలో చిత్రబృందం ఉన్నట్టు తెలుస్తోంది.





# వెంకటేశ్, త్రివిక్రమ్ 'ఆదర్శ కుటుంబం' విడుదలపై నాగవంశీ క్లారిటీ

వెంకటేశ్ త్రివిక్రమ్ కాంబినేషన్‌లో రూపొందుతున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం – హౌస్ నెం.47'. ఈ మూవీ విడుదల వాయిదా పడుతుందంటూ వస్తున్న వార్తలపై నిర్మాత నాగవంశీ స్పష్టత ఇచ్చారు. ఇంతకు ముందు ప్రకటించిన విధంగానే అక్టోబరు 2న సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసురానున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. రాబోయే నెలరోజులు సర్‌ప్రైజ్‌లు ఉంటాయని అన్నారు. వచ్చేవారం మొదట్లో టీజర్, ఆ తర్వాత ఫస్ట్ సింగిల్, చివరి వారంలో ట్రైలర్ విడుదల చేస్తామని చెప్పారు. కథానాయిక. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్నారు. కుటుంబ అంశాలతో ముడిపడిన యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. ఇందులో వెంకటేశ్ చిట్టిబాబు పాత్రలో కనిపించనున్నారు. 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' సినిమాలకు త్రివిక్రమ్ స్క్రిప్ట్‌ని అందించారు. వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా చూడాలని ఎదురు చూసిన ప్రేక్షకులకు 'ఆదర్శ కుటుంబం'తో ఆ కల నెరవేరనుంది.

# 'గూఢచారి 2' ఫస్ట్ రివ్యూ ఇచ్చిన దర్శకుడు..



అడివి శేష్ ప్రధానపాత్రలో వినయ్ కుమార్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'గూఢచారి 2'. ఈ సినిమా అద్భుతంగా ఉండనుందని భారతీయ సినిమా రంగాన్ని మరోస్థాయికి తీసుకెళు ్తుందని దర్శకుడు రాహుల్ రవీంద్రన్ తెలిపారు. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉన్న ఈ సినిమాను ఇటీవల చూసినట్లు ఆయన చెప్పారు. దీనిపై తన రివ్యూ ఇచ్చారు."శేష్ తన సినిమాలు 90 శాతం షూటింగ్ పూర్తయ్యాక నాకు చూపిస్తాడు. 'గూఢచారి 2' విషయానికొస్తే.. 70 శాతం షూట్ పూర్తయిన ఎడిట్ వెర్షన్ చూసి షాకయ్యా. ఇందులో విజువల్స్ ఆశ్చర్యపోయేలా ఉండనున్నాయి. ఈ ఇండియన్ స్పై థ్రిల్లర్.. తప్పకుండా సరికొత్త బెంచ్ మార్క్ క్రియేట్ చేస్తుంది. విజువల్స్, యాక్షన్ సీక్వెన్సులు, ముఖ్యంగా ట్విస్ట్‌లు మరో స్థాయిలో ఉన్నాయి. థియేటర్‌లు దద్దరిల్లడం ఖాయం. అడివి శేష్ కెరీర్‌లో ఇది మైలురాయి చిత్రంగా నిలిచిపోతుంది" అని రాహుల్ రవీంద్రన్ తెలిపారు. ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్న ఇమ్రాన్ హాష్మీ, వామికా గబ్బి నటనను కూడా ఆయన ప్రశంసించారు. 2018లో వచ్చిన బ్లాక్‌బస్టర్ 'గూఢచారి'కి సీక్వెల్‌గా వస్తున్న చిత్రమిది. రూ.100కోట్ల బడ్జెట్‌తో రూపొందుతోంది. శరవేగంగా షూటింగ్ చేసుకుంటోన్న ఈ సినిమాను.. ఏడాది చివర్లో ప్రేక్షకుల ముందుకు తెచ్చేందుకు చిత్రబృందం ప్రయత్నిస్తోంది.

# రష్యా-ఉక్రెయిన్ వార్ నేపథ్యంలో మోహన్‌లాల్ సినిమా.. టైటిల్ ఇదే!




మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ నటిస్తున్న 367వ చిత్రానికి ఆసక్తికరమైన టైటిల్ ఖరారైంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధ సమయంలో అక్కడ చిక్కుకుపోయిన వేలాది మంది భారతీయ విద్యార్థులు, పౌరులను స్వదేశానికి సురక్షితంగా తీసుకొచ్చేందుకు ప్రభుత్వం చేపట్టిన మిషన్ స్ఫూర్తితో.. ఈ చిత్రానికి 'ఆపరేషన్ గంగా' ) అనే పేరును ఖరారు చేశారు. 'మెప్పడియాన్' చిత్రంతో ఉత్తమ దర్శకుడిగా జాతీయ అవార్డు అందుకున్న విష్ణు మోహన్ ఈ భారీ ప్రాజెక్టును తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో మోహన్‌లాల్‌తో పాటు బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, భాగ్యశ్రీ బోర్సే, పార్థిబన్, ఆదిల్ హుస్సేన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇది కేవలం ఒక రెగ్యులర్ ఆర్మీ నేపథ్య చిత్రం కాదని, పలు వాస్తవ సంఘటనల కలయికగా ఈ సినిమా తెరకెక్కుతోందని దర్శకుడు ఇటీవల స్పష్టం చేశారు. ఈ చిత్రానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయి సాంకేతిక నిపుణుల బృందం పనిచేస్తోంది. 'పుష్ప' ఫేమ్ మిరోస్లావ్ కుబా బ్రోజెక్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు. 'కిల్', 'ధురంధర్' లాంటి యాక్షన్ చిత్రాలకు పనిచేసిన దక్షిణ కొరియా ఫైట్ మాస్టర్ సీ యంగ్ ఓహ్ ఈ సినిమాకు యాక్షన్ కొరియోగ్రఫీ అందిస్తున్నారు. శాశ్వత్ సచ్‌దేవ్ సంగీతం సమకూరుస్తున్నారు. శ్రీ గోకులం మూవీస్ పతాకంపై గోకులం గోపాలన్ ఈ చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జార్జియాలో జరుగుతోంది. త్వరలోనే మోహన్‌లాల్ కూడా తదుపరి షెడ్యూల్ చిత్రీకరణలో పాల్గొననున్నారు. వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# నయనతారతో పీవీ సింధు.. ఫొటోలు వైరల్..



భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పి.వి. సింధు నటి నయనతార దంపతులను కలిశారు. ఈ సందర్భంగా వారితో గడిపిన ఆహ్లాదకరమైన సమయాన్ని పంచుకుంటూ ఆ ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు."అందమైన సాయంత్రం.. అద్భుతమైన విందు.. మనసుకు నచ్చే సంభాషణలు.. లెక్కలేనన్ని నవ్వులు. కొన్ని మాటలు.. మనుషులను మనం చూసే కోణాన్ని ఎంతలా మారుస్తాయో కదా! స్నేహితులుగా మా మాటలు ప్రారంభించాం. జీవితం, ప్రేమ.. ఇలా ఎన్నో విషయాల గురించి పంచుకున్నాం. బయటకు వచ్చేటప్పుడు ఒకరికొకరం ఎన్నో ఏళ్లుగా తెలుసు అనే భావన కలిగింది" అని సింధు రాసుకొచ్చారు. విక్కీ, నయన్‌లది చాలా మంచి మనసంటూ ఆమె ప్రశంసించారు. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ కాగా.. పలువురు ప్రముఖులు స్పందిస్తున్నారు. మహేశ్ బాబు భార్య నమ్రత ఈ చిత్రాలకు లవ్ ఎమోజీలతో కామెంట్ పెట్టి తన ప్రేమను తెలిపారు. ఇక ఈ ఫొటోలను పంచుకుంటూ నయనతార.. 'ఫ్యామిలీ' అనే క్యాప్షన్ జతచేశారు.

# క్యారట్ తో వెరైటీ వంటకాలు:వడలు..

## పోలేలు..మురబ్బా ఇలా చేయండి..బలానికి బలం..టేస్ట్ అదిరిపోవాల్సిందే..!



క్యారెట్ తో వంటకాలంటే..కొన్ని రకాల కూరలు, అప్పుడప్పుడు పచ్చళ్లు తప్ప ఇంకేం చేస్తాం అనుకుంటాం. కానీ యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఫైబర్లు పుష్కలంగా ఉండే క్యారెట్లతో ఇంకా బోలెడు వెరైటీ వంటలు ట్రై చేయొచ్చు. నోట్లో వేసుకోగానే కరిగిపోయే స్వీట్లతో పాటు గరంగరం వడలు, పోలేలు, మురబ్బావండుకోవచ్చు. ఇవి రుచి తోపాటు ఆరోగ్యాన్ని కూడా ఇస్తాయి. ఇప్పుడు వీటిని ఎలా తయారు చేయాలో ఈ స్టోరీలో తెలుసుకుందాం.

మరిన్ని కనుగొనండి
సైంటిస్ట్ ఉద్యోగాలు
హైదరాబాద్ న్యూస్
జిల్లా వార్తలు

క్యారట్ వడలు తయారీకి కావలసినవి
క్యారెట్ తురుము – ఒక కప్పు
ఉల్లిగడ్డ తరుగు – అర కప్పు
పచ్చిమిర్చి తరుగు – అర టీ స్పూన్
కారం– అర టీ స్పూన్
పసుపు – పావు టీస్పూన్
ధనియాల పొడి – ఒక టీ స్పూన్
జీలకర్ర– అరటీ స్పూన్
ఇంగువ – చిటికెడు
కరివేపాకు–రెండు రెమ్మలు
శెనగపిండి– ఒక కప్పు
ఉప్పు– తగినంత
నూనె – డీప్ ఫ్రైకి సరిపడా

క్యారట్ వడలు తయారీ విధానం
క్యారెట్ తురుము, ఉల్లిగడ్డ, పచ్చిమిర్చి తరుగు, కారం, పసుపు, ధనియాల పొడి, జీలకర్ర, ఇంగువ, కరివేపాకు, ఉప్పు, పసుపు గిన్నెలో వేసి బాగా కలపాలి.
తర్వాత అందులో శెనగపిండి కూడా వేసి మరోసారి కలపాలి(క్యారెటీ తురుము, ఉల్లిగడ్డ తరుగులోని తడి వల్ల పిండి ముద్దలా అవుతుంది. అందుకని ప్రత్యేకంగా నీళ్లు కలపాల్సిన అవసరం లేదు).
ఇప్పుడు ఆ మిశ్రమాన్ని కొంచెం కొంచెం తీసుకుని చేత్తో వడల్లా వత్తి మరిగే నూనెలో వేసి డీప్ ఫ్రై చేయాలి. అంతే టేస్టీగా ఉండే క్యారట్ వడలు తయారీ..

క్యారట్ పోలేలు తయారీకి కావాల్సినవి
క్యారెట్ తురుము – ఒక కప్పు
మైదా– ఒకటిన్నర కప్పు
చక్కెర – అర కప్పు
యాలకుల పొడి– అర టీ స్పూన్
నెయ్యి– రెండు టేబుల్ స్పూను
ఉప్పు – చిటికెడు

క్యారెట్ పోలేలు తయారీ విధానం
ముందుగా మైదాలో ఉప్పు వేసి కొద్దిగా నీళ్లు పోసి చపాతీ పిండిలా కలిపి పక్కనపెట్టాలి.
ఇప్పుడు పాన్ లో నెయ్యి కరిగించి క్యారెట్ తురుము వేసి వేగించాలి. అందులో చక్కెర, యాలకుల పొడి కూడా వేసి దగ్గర పడ్డాక స్టవ్ ఆపాలి.
కలిపి పెట్టిన పిండిని కొంచెం కొంచెం తీసుకుని చిన్న సైజు పూరీలా వత్తి మధ్యలో క్యారెట్ మిశ్రమం పెట్టి మళ్లీ పోలేల్లా వత్తాలి.
ఆపై వాటిని పెనంపై రెండు వైపులా నెయ్యితో కాల్చితే నోరూరించే క్యారెట్ పోలేలు రడీ.. పిల్లలే కాదు.. పెద్దలు కూడా లొట్టలేసుకుంటూ ప్లేట్ ఖాళీ చేస్తారుగా..!

క్యారట్ మురబ్బా తయారీకి కావలసినవి
క్యారెట్ – అర కేజీ
నిమ్మరసం– పావు కప్పు

క్యారట్ మురబ్బా తయారీ విధానం
క్యారట్ లను చక్రాల్లా తరిగి మధ్యలో చాకుతో రంధ్రాలు చేయాలి. ముక్కల్ని ఐదునిమిషాలు నీళ్లలో ఉడికించి... గిన్నెలోకి తీయాలి పాన్‌లో సరిపడా నీళ్లు పోసి చక్కెర వేసి తీగపాకం రెడీ చేయాలి. అందులో క్యారెట్ ముక్కలు కూడా వేసి సన్నని మంటపై ఉడికించాలి. పాకం క్యారెట్ ముక్కలకు బాగా పెట్టాక స్టవ్ ఆపాలి.
తర్వాత అందులో నిమ్మరసం వేసి కాసేపు చల్లర్చి తగలని డబ్బాలోకి తీసి నిల్వ చేయాలి. ఇవి తింటే సూపర్ గా ఉంటాయి.

# ఆధ్యాత్మికం: శరీరం వెదురు వేణువులాంటిది..

## మీలో ఎవరు దాగి ఉన్నారో తెలుసుకోండి..!



వెదురు లోపల మొత్తం ఖాళీగా ఉంటుంది. మనం రెస్ట్ తీసుకుంటున్నప్పుడు, కూడా మన శరీరాన్ని వెదురు కట్టెలాగా ఫీలవ్వాలి శరీరాన్ని వెదురులా పీలయినప్పుడు.. శరీరం లోపలంతా ఖాళీగా మారుతుంది. చర్మం, ఎముకలు, రక్తం అన్ని ఈ వెదురులో భాగమే! వాటి లోపల ఉన్న ఖాళీలో ఒక పవిత్రత ఉంటుంది. దీని గురించి ఓషో ప్రత్యేకంగా వివరించారు.

నోరు తెరువకుండా నిశ్శబ్దంగా కూర్చొని ఏ పని చేయకుండా నాలుక పైకప్పుకు తాకుతూ మనసులో ఎలాంటి ఆలోచనల అలజడి లేకుండా ఉన్నప్పుడు ప్రత్యేకంగా దేనికోసం వేచి ఉండకుండా... శరీరం అంతా వెదురులా ఖాళీగా అనిపించినప్పుడు అకస్మాత్తుగా.. అనంతమైన శక్తి మనలోకి ప్రవహిస్తుంది. అది మనకు తెలియని, రహస్యమైన దైవశక్తితో నిండి ఉంటుంది. అప్పుడు ఆ వెదురు లాంటి శరీరం.. వేణువులా మారుతుంది. తర్వాత అది అందంగా మోగుతుంది! ఎప్పుడైతే మనం ఖాళీగా మారుతామో అప్పుడు దైవత్వం మనలోకి ప్రవేశించడానికి ఎలాంటి అడ్డుగోడలూ ఉండవు. వెదురుగా మారే ధ్యానం... అందమైన ధ్యానాల్లో ఒకటి. దీనికోసం ప్రత్యేకంగా ఏం చేయనవసరం లేదు. ఇది వెంటనే జరిగిపోతుంది.

ఈజీగా

ఈజీగా రెస్ట్ తీసుకోండి. ఎలాంటి ఆధ్యాత్మిక కోరికలు కోరుకోవద్దు. స్వర్గాన్ని కోరుకోవద్దు. దైవభక్తిని కూడా కోరుకోవద్దు ఎందుకంటే.. దైవభక్తిని కోరుకోలేం. కోరిక లేకుండా ఉన్నప్పుడే.. అది వస్తుంది...

విముక్తి కోరుకోలేం.. అది కోరికల బందాల్లో చిక్కుకొని ఉంటుంది.

ఎప్పుడైతే మనం కోరికలు లేకుండా ఉంటామో అప్పుడే విముక్తి పొందుతాం. జ్ఞానోదయాన్ని కోరుకోలేం. ఎందుకంటే దానికి కోరికే అవరోధం! అవరోధం లేనప్పుడు, అకస్మాత్తుగా బుద్ధుడు మనలో ప్రవహిస్తాడు. మీ దగ్గర ఇప్పటికేవిత్తనం ఉంది.

శరీరం ఖాళీగా ఉన్నప్పుడు. స్పేస్ ఏర్పడుతుంది. అప్పుడు ఆ విత్తనం మొలకెత్తుతుంది. ఖాళీ వెదురులాగా విశ్రాంతి తీసుకోవాలి. ఇవ్వడానికి ఏమీ లేదు, పొందటానికి ఏమీ లేదు. ఇచ్చే అవసరం లేదు. తీసుకునే అవసరమూ లేదు. ఇప్పుడు ఎలా ఉన్నారో. అలాగే ఫర్ పెక్ట్ గా ఉన్నాం అనుకోండి చాలు ఎంప్టీనెస్ అనేది ధ్యానాల్లోకెల్లా... అందమైన ధ్యానం!

వెస్ట్ లో తప్పుగా

దీని గురించి వెస్టర్న్? కంట్రీస్ లో తప్పుగా అర్థం చేసుకున్నారు. ఇది ఏ రకమైన టీచింగ్" ఖాళీగా ఉంటే ప్రజలు కష్టపడరు.

ఆపై వాళ్లు ఎదగడానికి ప్రయత్నించరు. తమ క్యారక్టర్ మార్చుకోవడానికి ఎలాంటి ఎఫర్ట్ పెట్టరు. మంచి దారుల్లో ప్రయాణించడానికి ముందుకురారు." అని అనుకున్నారు. దాంతో 'మదల్ని మనమే ఇంపహన్ చేసుకోవాలి' అనే స్లోగన్ వెస్ట్ పాపులర్ అయింది. ఎలా ఇంప్రూవ్ కావాలి? ఎలా గొప్పగా మారాలి? ఇలాంటి ఆలోచనలతోనే పరుగులు తీయడం మొదలు పెట్టారు.

లోతుగా అర్థం చేసుకున్నాం
తూర్పున, మేం దీన్ని మరింత లోతుగాఅర్థం చేసుకున్నాం. ఏదైనా ఒకటి కావాలనుకోవడమే అన్నింటికంటే పెద్ద అపరోధం... ఎందుకంటే మీరు ఇప్పటికి మీతో ఉన్నారు. ఇంకా మీరు ఏమీ కానవసరం లేదు. సింపుల్ గా మీరు ఎవరో? రియలైజ్ అయితే చాలు. అంతే, మీలో ఎవరు దాగి ఉన్నారో గ్రహించండి.

ఏదైనా ఇంప్రూవ్ చేసుకోవాలనుకున్నా. .. చేయాలనుకున్నా లక్ష్యం పెట్టుకున్నా... వెంటనే యాంగ్జిటీలో పడిపోతారు. ఎందుకంటే ఇంప్రూవ్? మెంట్? మెంట్ కోసం చేసే ఏ ప్రయత్నమైనా తప్పు దారిలో నడిచేలా చేస్తుంది. ఇది ఫ్యూచర్ ని,ఐడియల్స్?ని, మీనింగ్ ఫుల్ గా మారుస్తుంది. దాంతో మనసు కోరికలు పుట్టగా మారుతుంది. తర్వాత ఏం జరుగుతుందో తెలిసిందే!

కాబట్టి, అలలు లేని కొలనులా మనసు కూడా కోరికలు లేని కొలనుగా మార్చుకోవాలి. వెదురులా ఖాళీగా మార్చుకోవాలి. ఇప్పుడు అకస్మాత్తుగా ఆశ్చర్యపోతారు. ఎందుకంటే ఎంప్టీనెస్? లో దైవత్వం ప్రవహించినప్పుడు వేణువులా మారిపోతారు!! అంతకు మించిన సంతోషం ఏం ఉంటుంది?.

# తాతయ్య చెబితే అంతే!



'భవ్యా ఇందాకే కదా స్కూల్ నుంచి వచ్చావు.. అప్పుడే ఫోన్‌లో ఏం చూస్తున్నావు?' అడిగారు తాతయ్య. 'స్కూల్లో టీచర్ ఒక ప్రాజెక్ట్ వర్క్ ఇచ్చారు తాతయ్యా. అప్పుడు సరిగ్గా వినలేదు. ఇప్పుడు ఏఐని అడిగి తెలుసుకుందామని చూస్తున్నా' అంది భవ్య. 'అప్పుడే అక్కడే టీచర్‌నే అడగొచ్చు కదా!' అన్నారు తాతయ్య. 'అమ్మో! ఏమైనా అంటారని భయమేస్తుంది తాతయ్యా! అందుకే పెద్దగా ఏం మాట్లాడను' చెప్పింది భవ్య. 'అలా అయితే నీ సందేహాలు ఎలా తీరతాయి' అడిగారు తాతయ్య. ఏమీ మాట్లాడకుండా మౌనంగా ఉండిపోయింది. 'అలా భయంతో ఆగిపోకూడదు తల్లీ! ఏ సందేహం వచ్చినా అడిగేయాలి. అడగకపోతే నువ్వేం అనుకుంటున్నావో టీచర్‌కి ఎలా తెలుస్తుంది చెప్పు' అన్నారు తాతయ్య. 'ఇంటికి వచ్చాక ఫోన్‌లో చూసుకోవచ్చు కదా! అందుకే ఏం అడగట్లేదు. ఈమధ్య ఏదైనా ఏఐనే అడిగేస్తున్నా. ఎంత బాగా చెబుతుందో. కావాలంటే మీకూ చూపిస్తాను రండి' అంది భవ్య. 'నీకు వచ్చిన సందేహాన్ని ఏఐని అడిగి తీర్చుకోవాలనుకోవడం బాగానే ఉంది. కానీ టీచర్‌ని అడిగితే, ఆ అంశానికి సంబంధించి వాళ్ల నిజ జీవిత అనుభవాలు, మన చుట్టుపక్కల ఉదాహరణలతో వివరిస్తారు కదా! అప్పుడు మనకు విషయం మరింత స్పష్టంగా అర్థమవుతుంది. అంతే కాదు, ఏ అంశం నీకు ఎలా చెబితే త్వరగా అర్థం చేసుకుంటావో, నీ సామర్థ్యానికి తగ్గట్టుగా ఎలా చెప్పాలో మీ టీచర్‌కే ఎక్కువగా తెలిసి ఉంటుంది కదా ఆలోచించు' అన్నారు తాతయ్య. 'అవును తాతయ్యా.. మీరు చెప్పింది నిజమే. టీచర్ అయితే నాకు అర్థమయ్యే వరకు రకరకాల పద్ధతుల్లో వివరించి చెబుతారు' అంది భవ్య. 'ఎన్ని సాధనాలు వచ్చినా, ఎప్పటికీ అవి టీచర్లకు ప్రత్యామ్నాయాలు కాలేవు. అదనపు సౌకర్యాలు మాత్రమే అవుతాయి. అందుకే వీలైనంత ఎక్కువగా తరగతిలోనే నేర్చుకోవాలి.. అప్పుడప్పుడు మాత్రమే ఏఐ సాయం తీసుకోవాలి సరేనా!' అన్నారు తాతయ్య. 'సరే తాతయ్యా..!' అంటూ బదులిచ్చింది భవ్య.

## బెల్లో ఐటీఐ అప్రెంటిస్ ఖాళీలు..అప్లయ్ చేసుకోండిలా




భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్), బెంగళూరు కాంప్లెక్స్ షార్ట్?టర్మ్ అప్రెంటిస్‌షిప్ ట్రెనింగ్(2026---27) కింద ఐటీఐ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ పోస్టులకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు (సదరన్ రీజియన్ రాష్ట్రాలు) అభ్యర్థులు మాత్రమే అర్హులు. తెలంగాణవార్తలు

పోస్టు పేరు: ఐటీఐ అప్రెంటిస్.

విభాగాలు: ఎలక్ట్రానిక్ మెకానిక్, ఈపీ, డీఎంఎం, ఫిట్టర్, సీఓపీఏ, టర్నర్, వెల్డర్, ఎలక్ట్రిషియన్.

విద్యార్హత: ఎన్?సీవీటీ లేదా ఎస్?సీవీటీ గుర్తింపు పొందిన సంస్థ నుంచి సంబంధిత ట్రేడ్‌లో ఐటీఐ పూర్తిచేసి ఉండాలి. 2022, జనవరి 01 లేదా ఆ తర్వాత ఐటీఐ పాసైన వారు మాత్రమే అర్హులు. ఫైనల్ ఇయర్/ ఫలితాల కోసం ఎదురు చూస్తున్న వారు అర్హులు కాదు.

వయసు: 2025, సెప్టెంబర్ 01 నాటికి గరిష్ఠ వయసు 21 సంవత్సరాలు మించకూడదు. ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్లు, ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు వయసు సడలింపు ఉంటుంది.

స్టైపెండ్ (నెలసరి వేతనం): ఫిట్టర్, డీఎంఎం, ఎలక్ట్రిషియన్, టర్నర్, ఈపీ, ఎలక్ట్రానిక్ మెకానిక్ ట్రేడ్‌లకు నెలకు రూ. 11,040, సీఓపీఏ, వెల్డర్ ట్రేడ్‌లకు నెలకు రూ. 10,040 చెల్లిస్తారు.

అప్లికేషన్: ఆన్?లైన్ ద్వారా.

వాక్-ఇన్ సెలెక్షన్ షెడ్యూల్

సెప్టెంబర్ 25: ఎలక్ట్రానిక్ మెకానిక్, ఈపీ ట్రేడ్‌లకు.

సెప్టెంబర్ 26: డీఎంఎం, ఫిట్టర్, సీఓపీఏ, టర్నర్, వెల్డర్, ఎలక్ట్రిషియన్ ట్రేడ్‌లకు.

వేదిక: సెంటర్ ఫర్ లెర్నింగ్ అండ్ డెవలప్‌మెంట్, జలహళ్లి పోస్ట్, బెంగళూరు – 560013.

# చందమామ మన వెంటే...



హాయ్ ఫ్రెండ్స్.. మనం రాత్రిపూట చందమామను చూస్తూ బోలెడు కబుర్లు చెప్పుకొంటాం కదా! 'అదుగో చూడు చందమామ నా వెంటే వస్తున్నాడు అంటే.. నా వెంటే వస్తున్నాడు' అని తెగ అల్లరి చేసేస్తాం. మరి చందమామ మన వెంట ఎందుకు వస్తున్నాడు? అసలు నిజంగానే మనం వెళ్లిన వైపే ప్రయాణిస్తాడా? తెలుసుకుందామా!

సాధారణంగా మనం ప్రయాణం చేసేటప్పుడు, నడుస్తున్నప్పుడు చెట్లు, స్తంభాలు, ఇళ్లు.. ఏవైనా వెనక్కి వెళ్తున్నట్లుగా అనిపిస్తాయి. ఎందుకంటే అవి మన కంటికి చాలా దగ్గరగా ఉంటాయి. అలాగే వాటి మీద మన దృష్టి కోణం కూడా చాలా వేగంగా మారిపోతుంది. దాన్ని మన మెదడు స్పష్టంగా గుర్తిస్తుంది. ఉదాహరణకు మనం కారులో ప్రయాణిస్తుంటే దగ్గరగా ఉన్న చెట్లు వేగంగా వెనక్కి పరిగెత్తినట్లుగా అనిపిస్తుంది. కాస్త దూరంగా ఉన్న భవనాలు, స్తంభాలు మెల్లగా కదులుతున్నట్లుగా కనిపిస్తాయి. అంటే మనం ప్రయాణం చేస్తున్నప్పుడు మన కంటికి కనిపించే వస్తువుల దూరాన్ని బట్టి, అవి వెనక్కి వెళ్లే వేగం మారుతుంది. దీన్నే 'పారలాక్స్ ఎఫెక్ట్' అంటారు. ఇక చందమామ విషయానికి వస్తే.. భూమికి చందమామ కొన్ని లక్షల కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. అంత ఎక్కువ దూరంలో ఉండటం వల్ల మనం రోడ్డు మీద ఎన్ని వందల కిలోమీటర్లు ప్రయాణించినా, చందమామను చూసే దృష్టి కోణంలో మార్పు.. మనం గుర్తించలేనంత సూక్ష్మంగా ఉంటుంది. దాంతో.. 'చుట్టుపక్కల ఉన్నవన్నీ వెనక్కి వెళ్లిపోతున్నాయి.. చందమామ మనం ఎటు వెళ్తే, అటువైపే వస్తుంది' అనే భ్రమను మనకు మన మెదడు కల్పిస్తుంది. దీన్ని 'ఆప్టికల్ ఇల్యూజన్' అంటారు. అయితే సూర్యుడి విషయంలో కూడా ఇదే జరుగుతుంది. కానీ మనం సూర్యుణ్ని నేరుగా చూడలేం కాబట్టి, పెద్దగా పట్టించుకోము. ఇప్పుడు తెలిసిందా నేస్తాలూ చందమామ రహస్యం!

# మెరుపు ఆ వెంటే ఉరుము..



హాయ్ నేస్తాలూ.. మనకు వానలో తడవడం అంటే భలే ఇష్టం కదూ! కానీ దాని ముందు వచ్చే ఉరుములు, మెరుపులు అంటేనే చాలా భయమేస్తుంది. అసలు అవి ఎందుకు, ఎలా వస్తాయి.. వాటికి కారణాలేంటో తెలుసుకుందామా!

వాన పడటానికి కొంత సమయం ముందు ఆకాశమంతా నల్లని మబ్బులతో నిండిపోతుంది. అప్పుడే మనకు కళ్లను మిరిమిట్లు గొలిపే మెరుపులు, ఉరుముల శబ్దాలు వినిపిస్తాయి. కొన్నిసార్లు బయటికి వెళ్లాలంటేనే భయమేస్తుంది కదా! అసలు ఇలా ఎందుకు జరుగుతుందంటే.. మేఘాలలో ఉండే నీటి బిందువులు, మంచు స్ఫటికాల మధ్య ఘర్షణ జరిగినప్పుడు భారీ స్థాయిలో విద్యుదావేశం ఏర్పడుతుంది. ఆ తర్వాత ధనాత్మక, రుణాత్మక విద్యుదావేశాలు కలిసినప్పుడు క్షణాల్లో పెద్ద స్పార్క్ వస్తుంది. దాంతో ఎక్కువ కాంతి, వేడి విడుదలవుతాయి. ఆ వేడి వల్ల చుట్టూ ఉన్న గాలి ఉష్ణోగ్రత ఒక్కసారిగా కొన్ని వేల డిగ్రీల సెల్సియస్‌కు పెరుగుతుంది. అనుకోని వేడికి గాలి కణాలు వేగంగా వ్యాకోచించి, మళ్లీ అంతే వేగంతో సంకోచిస్తాయి. ఈ ప్రక్రియ గాలిలో తీవ్రమైన ఒత్తిడి అలలను సృష్టిస్తుంది. అప్పుడే ఉరుములు, మెరుపులు సంభవిస్తాయి. అంటే అవి రెండూ ఒకేసారి పుడతాయి. కానీ కాంతి కంటే శబ్దం ప్రయాణించే వేగం తక్కువ కాబట్టి.. మనం ముందుగా మెరుపును చూస్తాం. ఆ తరవాత కొన్ని సెకన్లకు శబ్దాన్ని వింటాం. మరో విషయం ఏంటంటే.. మెరుపు, ఉరుము వేగాల మధ్య తేడాను బట్టి, అవి మనకు ఎంత దూరంలో సంభవిస్తున్నాయో చెప్పొచ్చు. ఎలాగంటే మెరుపు వచ్చిన వెంటనే సెకన్లను లెక్కించడం మొదలుపెట్టాలి. ఉరుము శబ్దం వచ్చాక లెక్కించడం ఆపేయాలి. ఆ సెకన్లను 3తో భాగించాలి అంతే! ఉదాహరణకు మెరుపు వచ్చిన 6 సెకన్లకు ఉరుము వచ్చిందంటే, అది మనకు 2 కిలోమీటర్ల దూరంలో సంభవించిందన్నమాట. ఈసారి వాన వచ్చేటప్పుడు సరదాగా ఈ ఆట ఆడుకోండి నేస్తాలూ!

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
సాంస్కృతికం
మన సంస్కృతి.. మన గర్వం..




# కేఎల్ లేకపోయినా దులీప్ ట్రోఫీ ఫైనల్‌కు మేం సిద్ధం: తిలక్ వర్మ

దులీప్ ట్రోఫీ ఫైనల్‌కు (ఐబ్రీవవజూ ౧తీశీజూష్ట్రం ఖీఱఅఖ్రీ 2026) సర్వం సిద్ధమైంది. ఆదివారం నుంచే ఈస్ట్ జోన్, సౌత్ జోన్ జట్ల మధ్య తుది పోరు జరగనుంది. తిలక్ వర్మ నాయకత్వంలోని సౌత్ జోన్ జట్టులో సిరాజ్, దేవదత్ పడిక్కల్ ఆడటం ఖాయమే. అయితే, కేఎల్ రాహుల్ రాకపై సందిగ్ధత ఉంది. రాహుల్ ఈ మ్యాచ్‌లో ఆడటం లేదని తిలక్ వెల్లడించాడు. ఫైనల్ నేపథ్యంలో ఇరు జట్ల కెప్టెన్లు తిలక్, ఇషాన్ కిషన్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు.

**షమీని సమర్థంగా అడ్డుకొంటాం: తిలక్**

"సీనియర్ పేసర్ షమీని అడ్డుకొనేందుకు సిద్ధంగానే ఉన్నాం. ఈ మ్యాచ్ రసవత్తరంగానే ఉండబోతోంది. గత మ్యాచ్‌లో షమీ ఎలా బౌలింగ్ చేశాడో మేం గమనించాం. బ్యాటర్లను ఇబ్బంది పెడుతూ లైన్ అండ్ లెంగ్త్‌తో కట్టడి చేసేందుకు ప్రయత్నిస్తాడు. అతడి బౌలింగ్‌ను ఎదుర్కొని సత్తా చాటుతాం" అని తిలక్ వర్మ (౧ఱశ్రీఖ౧ ఖుతీఖ్మ) తెలిపాడు.

**అది.. కేవలం నంబర్ మాత్రమే: ఇషాన్**

"మహ్మద్ షమీ అత్యుత్తమ ప్లేయర్. బెంగాల్ తరఫున ఆడేటప్పటి నుంచి అద్భుతమైన ప్రదర్శన చేస్తున్నాడు. వికెట్లు తీయడంతోపాటు మైదానంలో తన శక్తినంతా వినియోగిస్తాడు. భారత క్రికెట్‌కూ ఎన్నో సేవలు అందించాడు. ఇప్పుడందరూ వయసు గురించి మాట్లాడుతున్నారు. కానీ, అది కేవలం ఒక నంబర్ మాత్రమే. అతడి కష్టం గురించి ఎవరూ అనడం లేదు. ఇప్పటికీ షమీ భాయ్‌లో వికెట్ల దాహం తీరలేదు" అని ఇషాన్ (×ంష్ట్రుఅ ఖఱంష్ట్రుఅ) తెలిపాడు. షమీతోపాటు యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ (ఙుఅఎష్ట్రుజ ౧ాశీశీతీఖుఙుఅంష్ట్రఱ) ఎలా ఆడతాడనేది ఆసక్తికరంగా మారింది. సెమీస్‌లో అద్భుతమైన ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు.

**దులీప్ ట్రోఫీ ఫైనల్‌కు అగర్కార్**

చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ (ూాంఱ్ ూాస్త్రుతీఖ్ఖుతీ) దులీప్ ట్రోఫీ ఫైనల్‌ను చూసేందుకు చెన్నై వెళ్లనున్నాడు. అతడి పదవీకాలంపై ఇటీవల పెద్ద చర్చే జరిగింది. అక్టోబర్ 4 వరకు ఉన్నప్పటికీ.. వచ్చే ఏడాది వరల్డ్ కప్ వరకూ పొడిగింపు ఉండే అవకాశం ఉంది. ఆ విషయంపై చెన్నైలో బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా - అగార్కర్ మధ్య సమావేశం జరగనుంది. ఇటీవల రివ్యూ మీటింగ్‌కు వ్యక్తిగత కారణాల వల్ల అగార్కర్ గైర్హాజరైన సంగతి తెలిసిందే. ఇక ఆసియా గేమ్స్ (ూంఱఅ +ుఎవం) కోసం భారత్ మరో రెండు వారాల్లో జపాన్‌కు వెళ్లనుంది. జట్టుతోపాటు అదనంగా మరికొందరిని నెట్ బౌలర్లుగా పంపించాలని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. మయాంక్ యాదవ్, కార్తిక్ త్యాగితోపాటు మోసిన్ ఖాన్ అవకాశం ఇవ్వనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆసియా క్రీడలకు హెడ్ కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్న వీవీఎస్ లక్ష్మణ్ విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.

## వైభవ్ సూర్యవంశీ ఉన్నాడనే.. నా భార్య క్రికెట్ చూస్తోంది: క్రిష్

భారత యువ సంచలనం వైభవ్ సూర్యవంశీపై (దీఙవతీ ఙుఅఎష్ట్రుజ ౧ాశీశీతీఖుఙుఅంష్ట్రఱ) మాజీ క్రికెటర్ క్రిష్ణమాచారి శ్రీకాంత్ ప్రశంసల వర్షం కురిపించాడు. ఈ కుర్రాడు తన అద్భుతమైన నైపుణ్యంతో క్రికెట్ ప్రపంచాన్ని ఆకట్టుకున్నాడని అభినందించాడు. చివరకు తన భార్య కూడా వైభవ్ ఉన్నాడనే దులీప్ ట్రోఫీని చూస్తున్నట్లు పేర్కొన్నాడు. దులీప్ ట్రోఫీ సెమీస్‌లో వైభవ్ మెరుగైన బ్యాటింగ్‌తో తన జట్టును గెలిపించిన సంగతి తెలిసిందే.

19నుంచి డబ్ల్యూపీఎల్

"వైభవ్ ఆట అత్యద్భుతం. అతడిని నిరంతరం ప్రోత్సహిస్తూనే ఉండాలి. ఈ కుర్రాడిని సరిగ్గా తీర్చిదిద్దితే రాబోయే కాలంలో సూపర్‌స్టార్‌గా మారతాడు. టెస్టు క్రికెట్‌కూ వైభవం తీసుకొస్తాడు. ఇప్పుడు ప్రతి ఒక్కరూ దులీప్ ట్రోఫీని చూడటానికి కూడా కారణం అతడే. నా భార్య కూడా వైభవ్ ఉన్నాడనే మ్యాచ్‌లు చూస్తోంది. ప్రపంచ క్రికెట్‌కు అతడు పెద్ద ఆస్తిగా మారతాడు. దేశవాళీలోనూ వైభవ్ ఆటను చూశాం కదా.. ఇలాంటి కుర్రాడికి ఉన్నతస్థాయి క్రికెట్ ఆడగల సామర్థ్యం ఉందా? అని ఎవరైనా సందేహిస్తారా?అతడు ఎక్కడైనా ఆడగలడు. త్వరలోనే అన్ని ఫార్మాట్లలో ప్రపంచ క్రికెట్‌ను శాసిస్తాడు. రెడ్‌బాల్ క్రికెట్‌లోనూ పేస్ బౌలింగ్‌లో ఏమాత్రం భయం లేకుండా స్ట్రెయిట్ సిక్స్‌లు కొట్టడం అద్భుతం" అని క్రిష్ వెల్లడించాడు.

వైభవ్‌కు ముంగిట అరుదైన రికార్డు

తాజాగా దక్షిణాఫ్రికా యువ బ్యాటర్ లాన్ డ్రి ప్రిటోరియస్.. నమీబియాపై సూపర్ సెంచరీ సాధించాడు. అంతర్జాతీయ టీ20ల్లో అత్యంత పిన్న వయస్కుడైన సెంచరీ హీరోగా మారాడు. 20 ఏళ్ల 161 రోజుల వయసులో ప్రిటోరియస్ ఈ ఘనత సాధించాడు. అంతకుముందు వరకూ ఈ రికార్డు అఫ్గాన్ బ్యాటర్ హజ్రతుల్లా జజాయ్ (20ఏళ్ల 337 రోజులు) పేరిట ఉండేది. ఇప్పుడు ఆ ఘనతను సాధించే సదావకాశం వైభవ్ (ఙుఅఎష్ట్రుజ ౧ాశీశీతీఖుఙుఅంష్ట్రఱ)కు ఉంది. ప్రస్తుతం వైభవ్ వయసు 16 ఏళ్ల లోపే. రాబోయే మ్యాచుల్లో ఒక్కసారి క్రీజ్‌లో కుదురుకుని సెంచరీ చేస్తే ప్రపంచ రికార్డు సొంతమవుతుంది. 90ంలోకి వచ్చాక కాస్త సంయమనం పాటిస్తే చాలు.. ఈ ఘనతను తన ఖాతాలో వేసుకొనే అవకాశం వైభవ్‌కు ఉందని క్రికెట్ విశ్లేషకులు చెబుతున్నారు.





## కలలోనూ అనుకోలేదు

**మిథాలి రికార్డును బద్దలుకొట్టడంపై స్మృతి**

దుబాయ్: మహిళల అంతర్జాతీయ క్రికెట్లో అత్యధిక పరుగులు సాధించిన బ్యాటర్‌గా మాజీ కెప్టెన్ మిథాలి రాజ్ నెలకొల్పిన రికార్డును తాను బద్దలు కొడతానని కలలోనూ అనుకోలేదని భారత ఓపెనర్ స్మృతి మంధాన పేర్కొంది. గురువారం హాంకాంగ్‌తో ఆసియా కప్ మ్యాచ్‌లో సెంచరీ (124) కొట్టిన స్మృతి.. అత్యధిక అంతర్జాతీయ పరుగుల (10,880)తో ప్రపంచ రికార్డు నెలకొల్పింది. ఈ క్రమంలో మిథాలి (10,868)ని ఆమె అధిగమించింది. ఈ నేపథ్యంలో స్మృతి మాట్లాడుతూ.."నేను బ్యాటింగ్ చేస్తున్నపుడు ఈ రికార్డు గురించే తెలియదు. ప్రపంచ రికార్డు సరిగ్గా ఎన్ని పరుగులకు అన్నదానిపైనా అవగాహన లేదు. మిథాలి భారత క్రికెట్లో ఒక దిగ్గజం. మాకందరికీ మార్గదర్శకురాలు. ఆమె ఆటను చూస్తూ పెరిగా. పరుగుల్లో ఆమెను దాటడం అన్నది కలలోనూ ఊహించలేదు. టాప్-2లో ఇద్దరూ భారతీయులే ఉండడం నాకెంతో ఆనందాన్నిస్తోంది" అని చెప్పింది. ఈ మ్యాచ్‌లోనే స్మృతి అత్యధిక అంతర్జాతీయ శతకాలు (18) సాధించిన బ్యాటర్‌గానూ రికార్డు నెలకొల్పింది. ఆమె ఆస్ట్రేలియా బ్యాటర్ మెగ్ లానింగ్ (17)ను దాటింది.

## ఆసియా కప్.. భారత్ హ్యాట్రిక్ విజయం.. పాక్ చిత్తు



దుబాయ్: మహిళల ఆసియా కప్‌లో భారత్ హ్యాట్రిక్ విజయం నమోదు చేసింది. ఇప్పటికే సెమీస్ చేరిన టీమ్‌ఇండియా.. శనివారం చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత పాక్ 55 పరుగులకే కుప్పకూలగా.. ఈ స్వల్ప లక్ష్యాన్ని భారత్ 8.4 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. షెఫాలి వర్మ (12), హర్మన్‌ప్రీత్ (18ని), దీప్తి శర్మ (12ని) పరుగులు చేశారు. మంధాన (9), ప్రతీకా రావల్ (4) రన్స్ చేశారు.తొలుత భారత బౌలర్ల ధాటికి పాక్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. మనోళ్ల బౌలింగ్ ధాటికి పాక్ 18.1 ఓవర్లలో 55 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్లు మునీబా అలీ (13), షవాల్ జుల్ఫికర్ (14) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. మిగతా వారంతా ఇలా వచ్చి అలా వెళ్లిపోయారు. భారత బౌలర్లలో శ్రీచరణి (3/7), ప్రేమ రావత్ (3/9) సత్తాచాటారు. దీప్తి శర్మ 2, షెఫాలి వర్మ ఒక వికెట్ పడగొట్టారు. పాకిస్థాన్ జట్టుకు టీ20ల్లో ఇదే అత్యల్ప స్కోరు కావడం గమనార్హం. అంతకుముందు పాక్ 2024లో న్యూజిలాండ్‌పై 56 పరుగులకు ఆలౌటైంది.

## సెమీస్‌లో సాత్విక్ జోడీ

సాత్విక్, చిరాగ్

షెంజెన్: సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టి జోడీ అదరగొట్టింది. చైనా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీలో సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. పురుషుల డబుల్స్ క్వార్టర్‌ఫైనల్లో భారత జంట 21-13, 16-21, 21-18తో డెన్మార్క్‌కు చెందిన కిమ్ ఆస్ట్రప్, అండర్స్ స్కారప్ రాస్ముసెన్ జోడీపై విజయం సాధించింది. ఈ టోర్నీలో సెమీస్‌లోకి ప్రవేశించడం సాత్విక్, చిరాగ్ ద్వయానికి ఇది వరుసగా నాలుగోసారి. క్వార్టర్స్ తొలి గేమ్‌లో ఈ జంట పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. విరామానికి 11-4తో ఆధిక్యంలోకి వెళ్లింది. ద్వితీయార్థంలో డెన్మార్క్ జంట ప్రతిఘటించినా.. సాత్విక్-చిరాగ్ ద్వయం గేమ్‌ను సొంతం చేసుకుంది. కానీ ప్రత్యర్థి పుంజుకోవడంతో రెండో గేమ్ హోరాహోరీగా సాగింది. విరామానికి భారత జోడీ 11-10తో నిలిచింది. కానీ ఆ తర్వాత స్కోరు 15-15 వద్ద సమమైంది. కానీ వరుసగా మూడు పాయింట్లు సాధించిన డెన్మార్క్ జంట.. ఆధిక్యాన్ని నిలబెట్టుకుంటూ గేమ్‌ను గెలుచుకుంది. ఆ జోడీ అదే ఉత్సాహంతో నిర్ణయాత్మక గేమ్‌లో 9-6తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఆ తర్వాత పుంజుకున్న భారత జోడీ 17-17తో స్కోరు సమం చేసింది. జోరు కొనసాగిస్తూ మూడు మ్యాచ్ పాయింట్లపై నిలిచిన సాత్విక్ జోడీ.. రెండో దాన్ని సద్వినియోగం చేసి, విజేతగా నిలిచింది.

శ్రీకాంత్ పరాజయం

పురుషుల సింగిల్స్‌లో కిదాంబి శ్రీకాంత్ కథ ముగిసింది. క్వార్టర్‌ఫైనల్లో అతడు 16-21, 16-21తో లీ చూక్ యు (హాంకాంగ్) చేతిలో పరాజయంపాలయ్యాడు. గత మ్యాచ్‌లో ప్రపంచ నంబర్ 9 విక్టర్ లాయ్‌తో పోరులో అదరగొట్టిన శ్రీకాంత్.. ఈ మ్యాచ్‌లో అదే జోరుతో ఆడలేకపోయాడు. 3-0 ఆధిక్యంతో తొలి గేమ్‌ను ఆరంభించిన అతడు. ఆ తర్వాత తేలిపోయాడు. వరుసగా మూడు పాయింట్లతో స్కోరు సమం చేసిన లీ చూక్, తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ 14-6తో ఆధిక్యంలోకి తీసుకెళ్లాడు. అలవోకగా ఆ గేమ్‌ను గెలుచుకున్నాడు. రెండో గేమ్ ఆరంభంలో కూడా శ్రీకాంత్ బాగానే ఆడాడు. 4-0తో నిలిచాడు. కానీ పుంజుకున్న లీ చ్యూక్ 4-4తో సమం చేశాడు. ఆ తర్వాత గేమ్‌లు సుదీర్ఘ ర్యాలీలు సాగాయి. ఆధిక్యం మారుతూ పోయింది. ఆటగాళ్లు 15-15తో సమంగా నిలిచారు. కానీ క్రమంగా 18-15తో ఆధిక్యంలోకి వెళ్లిన లీ చ్యూక్.. శ్రీకాంత్‌కు పుంజుకునే అవకాశమివ్వకుండా గేమ్, మ్యాచ్‌ను సొంతం చేసుకున్నాడు.



ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
సాంస్కృతికం
12
ఆదివారం సెప్టెంబర్ 06, 2026
www.trinetnews.com

## ఏపీ పెన్షనర్ల ఆరోగ్య సేవల సమన్వయ సమావేశం







**హైదరాబాద్, సెప్టెంబర్ 5 (ట్రైనెట్ న్యూస్):** అసోసియేషన్ ఫర్ ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ సెటిల్డ్ ఎట్ హైదరాబాద్ ఆధ్వర్యంలో "ఏపీ పెన్షనర్స్ హెల్త్ సర్వీసెస్ కోఆర్డినేషన్ మీటింగ్" శనివారం చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన మందిరంలో నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగిన ఈ సమావేశంలో పెన్షనర్లకు అందుతున్న ఆరోగ్య సేవలు, వైద్య సదుపాయాలు, వాటి సమన్వయం తదితర అంశాలపై చర్చించారు.

ఈ కార్యక్రమానికి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ డీజీఎం కె. సుధాకర్ రెడ్డి, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల జిల్లా కోఆర్డినేటర్ డా. టి. రంగస్వామి రెడ్డి, ప్రైమ్9 టీవీ ఛానల్ సీఈఓ పి. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులకు చెందిన మార్కెటింగ్ విభాగాల ప్రతినిధులు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. గౌరవ అతిథిగా ఈజీలైఫ్ మొబిలిటీ ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకురాలు, డైరెక్టర్ డా. హిమ బిందు నల్లూరి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పెన్షనర్లకు మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వ వైద్య పథకాలు, కార్పొరేట్ ఆసుపత్రుల సహకారం, వైద్య సేవల వినియోగంలో ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై సమావేశంలో చర్చించారు. పెన్షనర్ల ఆరోగ్య భద్రతకు సంబంధించి సంబంధిత సంస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని వక్తలు ప్రస్తావించారు.

అసోసియేషన్ అధ్యక్షుడు కె. నళినీ మోహన్ కుమార్, ప్రధాన కార్యదర్శి టి.ఎం.బి. బుచ్చిరాజు, కార్యవర్గ సభ్యులు, పెన్షనర్లు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గీతాలయ ఆర్ట్స్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు







**హైదరాబాద్, చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ 5 :** శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ గీతాలయ ఆర్ట్స్ , డా. పిఎస్ రావు నగర్ ఆధ్వర్యంలో తెలుగు సినీ పద్యాలు, లలిత భక్తి గీతాలు, జానపద అంశాలు, అన్నమాచార్య కీర్తనలు శ్రీ త్యాగరాయ గానసభలోనికళా లలిత కళా వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా చింతలపాటి మూర్తి నిర్వహణలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## సినీ సంగీత విభావరి

**హైదరాబాద్, చిక్కడపల్లి**

**ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ 5 :** సర్గమ్ మెలోడీ మెహఫిల్ సమర్పణలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన 'ఉన్కే ఖయాల్ ఆయే తో ఆతే చలే గయే' సంగీత విభావరి చిక్కడపల్లి, శ్రీత్యాగరాజ గానసభలోని మారుతి కళా వేదికలో నిర్వహించారు. ప్రముఖ గాయకుడు అర్జన్ సింగ్ నిర్వహణలో గాయనీ గాయకులు ఆలపించిన సినీ గీతాలు అలరించాయి.




## అలరించిన సినీ సంగీత విభావరి







**హైదరాబాద్, చిక్కడపల్లి**

**ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ 05:** జయ సంగీత రాగ మాలిక ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని త్యాగరాయ గానసభ, గుండవరపు హనుమంత రావు కళా వేదికలో ' సీజన్ 6' పేరిట సినీ సంగీత విభావరి నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, వ్యాఖ్యాత, గాయకురాలు అయిన త్రివేణి కొమ్మరాజు నిర్వహణలో గాయనీ, గాయకులు ఆనంద్ , మనోహర్, మూర్తి మారుతి, మల్లాది విష్ణు కుమార్ , రవి బాబు, ప్రసాద్, విజయ లక్ష్మి, కార్తికేయ గ లక్ష్మి రాజ్యం ఆలపించిన సినీ గీతాలు అలరించాయి.

## అక్కినేని నాగేశ్వరరావు, భానుమతి జయంతి సందర్భంగా సంగీత విభావరి







**హైదరాబాద్, సెప్టెంబర్ 5 (ట్రైనెట్ న్యూస్):** నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు, బహుముఖ ప్రజ్ఞాశాలి భానుమతి రామకృష్ణ జయంతులను పురస్కరించుకుని స్వరమధురి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "స్వరమధురి 191వ సంగీత విభావరి" కార్యక్రమాన్ని శనివారం చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ కళా సుబ్బారావు కళావేదికలో నిర్వహించారు.

సినీ సంగీత రంగానికి అక్కినేని నాగేశ్వరరావు, భానుమతి అందించిన అపూర్వ సేవలను స్మరించుకుంటూ ఈ ప్రత్యేక సంగీత కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అలనాటి సినీ గీతాలను గాయకులు ఆలపించి సంగీతాభిమానులను అలరించారు. అక్కినేని నాగేశ్వరరావుతో నటించిన పలువురు కథానాయికలను స్మరించుకుంటూ ప్రత్యేక ప్రదర్శనను కూడా ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి సినీ విజ్ఞాన విశారద, కళారత్న ఎస్.వి. రామారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్వరమధురి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు డా. కె.వి. జయకుమార్, కార్యదర్శి సునీల్ ప్రభాకర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి.. ఇస్కాన్ మందిరంలో భక్తుల రద్దీ

తిరుపతి: శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా తిరుపతిలోని ఇస్కాన్ మందిరానికి భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన శ్రీకృష్ణ పరమాత్ముడ్నిదర్శించుకునేందుకు భక్తులు క్యూలైన్లలో వేచి ఉన్నారు. స్వామి దర్శనానికి సుమారు నాలుగు గంటల సమయం పడుతోంది. స్వామిని దర్శించుకున్న భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేస్తున్నారు. మరోవైపు డ్రోన్ కెమెరాలతో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



## చందమామ మన వెంటే...



హాయ్ ఫ్రెండ్స్.. మనం రాత్రిపూట చందమామను చూస్తూ బోలెడు కబుర్లు చెప్పుకొంటాం కదా! 'అదుగో చూడు చందమామ నా వెంటే వస్తున్నాడు అంటే.. నా వెంటే వస్తున్నాడు' అని తెగ అల్లరి చేసేస్తాం. మరి చందమామ మన వెంట ఎందుకు వస్తున్నాడు? అసలు నిజంగానే మనం వెళ్లిన వైపే ప్రయాణిస్తాడా? తెలుసుకుందామా!

సాధారణంగా మనం ప్రయాణం చేసేటప్పుడు, నడుస్తున్నప్పుడు చెట్లు, స్తంభాలు, ఇళ్లు.. ఏవైనా వెనక్కి వెళ్తున్నట్లుగా అనిపిస్తాయి. ఎందుకంటే అవి మన కంటికి చాలా దగ్గరగా ఉంటాయి. అలాగే వాటి మీద మన దృష్టి కోణం కూడా చాలా వేగంగా మారిపోతుంది. దాన్ని మన మెదడు స్పష్టంగా గుర్తిస్తుంది. ఉదాహరణకు మనం కారులో ప్రయాణిస్తుంటే దగ్గరగా ఉన్న చెట్లు వేగంగా వెనక్కి పరిగెత్తినట్లుగా అనిపిస్తుంది. కాస్త దూరంగా ఉన్న భవనాలు, స్తంభాలు మెల్లగా కదులుతున్నట్లుగా కనిపిస్తాయి. అంటే మనం ప్రయాణం చేస్తున్నప్పుడు మన కంటికి కనిపించే వస్తువుల దూరాన్ని బట్టి, అవి వెనక్కి వెళ్లే వేగం మారుతుంది. దీన్నే 'పారలాక్స్ ఎఫెక్ట్' అంటారు. ఇక చందమామ విషయానికి వస్తే.. భూమికి చందమామ కొన్ని లక్షల కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. అంత ఎక్కువ దూరంలో ఉండటం వల్ల మనం రోడ్డు మీద ఎన్ని వందల కిలోమీటర్లు ప్రయాణించినా, చందమామను చూసే దృష్టి కోణంలో మార్పు.. మనం గుర్తించలేనంత సూక్ష్మంగా ఉంటుంది. దాంతో.. 'చుట్టుపక్కల ఉన్నవన్నీ వెనక్కి వెళ్లిపోతున్నాయి.. చందమామ మనం ఎటు వెళ్తే, అటువైపే వస్తుంది' అనే భ్రమను మనకు మన మెదడు కల్పిస్తుంది. దీన్ని 'ఆప్టికల్ ఇల్యూజన్' అంటారు. అయితే సూర్యుడి విషయంలో కూడా ఇదే జరుగుతుంది. కానీ మనం సూర్యుణ్ని నేరుగా చూడలేం కాబట్టి, పెద్దగా పట్టించుకోము. ఇప్పుడు తెలిసిందా నేస్తాలూ చందమామ రహస్యం!

## అవి రోగ్ ప్లానెట్స్!

హాయ్ ఫ్రెండ్స్.. భూమి, అంగారకుడు, బృహస్పతి వంటి గ్రహాలన్నీ సూర్యుడి చుట్టూ క్రమం తప్పకుండా తిరుగుతూనే ఉంటాయని మనందరికీ తెలుసు కదా! సూర్యుడు ఇచ్చే వెలుగు, వేడి వల్ల భూమి మీద రకరకాల మార్పులు చోటుచేసుకుంటాయి. అయితే, సూర్యుడు సహా ఇతర ఏ నక్షత్రాల తోడు లేకుండా చీకట్లో ఒంటరిగా తిరిగే కొన్ని గ్రహాలు కూడా ఉన్నాయి. మరి వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందామా..

ఒంటరిగా శూన్యంలో తిరిగే గ్రహాలను శాస్త్రవేత్తలు 'రోగ్ ప్లానెట్స్'గా పిలుస్తారు. ఈ తరహా గ్రహాలు నిర్దిష్టమైన కక్ష్యలో ఉండవు. ఇంతకీ ఇవి ఎలా ఏర్పడతాయంటే.. ఒక నక్షత్ర వ్యవస్థ రూపుదిద్దుకునే ప్రారంభ దశలో గురుత్వాకర్షణ బలాలు చాలా తీవ్రంగా ఉంటాయి. పెద్ద గ్రహాలు చిన్న వాటిపై ఎక్కువ ఒత్తిడి తీసుకొస్తాయి. అది తట్టుకోలేక, ఆ కక్ష్యలోంచి కొన్ని బయటికి వచ్చేస్తాయి. అలా రోగ్ ప్లానెట్స్ రూపొందుతాయి. మరికొన్ని ఏమో అంతరిక్షంలో కొన్ని వాయువులతో కలిసి, దుమ్మూ ధూళి మేఘాలు కుంచించుకుపోవడం వల్ల కూడా ఏర్పడతాయి. వీటికి వెలుగు, వేడిని ఇచ్చే నక్షత్రం ఉండదు



కాబట్టి.. వాటి దగ్గర మైనస్ 200 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువ ఉష్ణోగ్రత ఉంటుంది. రోగ్ ప్లానెట్స్ చీకట్లో ఉంటాయి కాబట్టి టెలిస్కోప్ ద్వారా చూడటం కష్టం. అందుకే శాస్త్రవేత్తలు 'గ్రావిటేషనల్ మైక్రోలెన్సింగ్' అనే ప్రత్యేక పద్ధతిని ఉపయోగిస్తారు. అంటే ఈ గ్రహం ఏదైనా దూరంగా ఉన్న నక్షత్రం ముందు నుంచి వెళ్లినప్పుడు, దాని గురుత్వాకర్షణ వల్ల వెనక ఉన్న నక్షత్ర కాంతి కొద్దిగా వంగుతుంది. ఆ మార్పును బట్టి అక్కడ రోగ్ ప్లానెట్ ఉందని గుర్తిస్తారు. నేస్తాలూ..

edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136